File Copy
Dept. of Information and Public Relations, Hyd. A. P.

స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ-92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 148 * హైద్రాబాద్ 5—6—1963 బుధవారము * 6 పేజీలు 7 నయాపైసలు

ఇండియా సహాయానికై పాకిస్తాన్ అభ్యర్థన

ఢాకా, జూన్ 4

తూర్పు పాకిస్తాన్‌లో గత వారం తుఫాను వల్ల నష్టపడిన వారికి తిరిగి భవనాల నిర్మాణం కొరకు పరికరాలు అభివృద్ధిచేయడానికి ఇండియాను సహాయం కోరాలని పాకిస్తాన్ నిర్ణయించుకున్నట్లు పాకిస్తాన్ అబ్జర్వర్ పత్రిక నేడు వ్రాసింది. నిన్న రావల్పిండికి వెళ్ళే ముందు ఈ నిర్ణయాన్ని పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ విలేఖరులకు తెలిపాడట. భారత ప్రభుత్వము తూర్పు పాకిస్తాన్ తుఫాను బాధితులకై 50 వేలు విలువగల మందులు, వస్త్రాలు సంపించింది; మరే రకం సహాయం కావాలో తెలుపాల్సిందిగా కూడా పాకిస్తాన్‌కు భారత ప్రభుత్వం వ్రాసింది.

అలాస్కా సముద్రంలో విమానం కూలి 101 మంది మృతి

జునేవా (అలాస్కా), జూన్ 4: గడ్డకట్టిపోయిన అలాస్కా సముద్రంలో నిన్న కూలిపోయిన డి. సి-7 కార్గో విమాన ప్రమాదంలో ఆ విమానంలో ఉన్న మొత్తం 101 మంది మరణించినట్లు నేడు తెలిసింది. (తొలివార్త 5 వ పేజీలో). ఇంకా ఈ విమానం జాడ తీయడానికి ప్రయత్నాలు సాగుతూనే ఉన్నాయి. విమానం కూలిన సముద్రం మంచుగా గడ్డకట్టుకొని ఉన్నందున అందులో మనుష్యులెవరూ 15 నిమిషాలకన్న బ్రతికి ఉండలేరట కూడా. ఈ విమానంలో 65 గురు అమెరికా సైనిక కాంట్రాక్టు వారు, 29 మంది వారి భార్యా పిల్లలు, అర్గురు పైలట్లు ఉన్నారు.

జగతిలో ఆకలి నిర్మూలన ఈతరంవారి తొలి కర్తవ్యం

పాకిస్థాన్‌లో షియా-సున్నీ కొట్లాటలు

ఖైర్పూర్ సమీపాన 120 మంది మృతి: లాహోర్‌లో ఇద్దరిమరణం, కర్ఫ్యూ విధింపు

రావల్పిండి, జూన్ 4

నిన్న ముహర్రం పండుగ సందర్భంగా మాజీ సింధు రాష్ట్రంలోని ఖైర్పూరు కు నాల్గుమైళ్ళ దూరానగల ఛారీలో షియాలకు, సున్నీలకు మధ్య కొట్లాటలు జరిగి 120 మందిచనిపోయారు, మరో 26 గురు గాయపడ్డారు.

నిన్న షియాలు ముహర్రంపండుగ జరుపుకుంటున్న ఒక ఇంటికి నిప్పు టించబడిన సంఘటనతో గొడవ ప్రారంభమైంది. కొట్లాటలు జరిగిన ప్రదేశంలో 144 వ సెక్షన్ విధించబడింది. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉన్నదట.

లాహోర్‌లో సంఘర్షణలు

నిన్న ముహర్రం ఊరేగింపుల సందర్భముగా లాహోర్‌లో పదేపదే షియాలు, సున్నీలు ఘర్షణలకు దిగుతున్నారు. పరిస్థితి తెలుసుకోకుండా చూసేందుకు సైనికులిక్కడా పిలిపించారు. ఈ కొట్లాటల్లో ఇరువురువనిపోయారు 54 మంది గాయపడ్డారు. లాహోరులో రెండుచోట్ల కొట్లాటల్ని నిరోధించేందుకు పోలీసులు కాల్పులు కూడా జరుపవలసి వచ్చింది. మరోచోట లాఠీ ఛార్జి, బాష్పవాయు ప్రయోగము సాగింది. గతరాత్రి అంతా లాహోరు నగరంలో కర్ఫ్యూవిధించారు. యీ కొట్లాటలపై పాక్ ప్రభుత్వము విచారణ జరిపిస్తుందట. లాహోరు కొట్లాటల్లో చనిపోయినవారిలో ఒకపోలీసు కానిస్టేబిల్ గాయపడినవారిలో 7 గురు పోలీసులు ఉన్నారు.

హజారీబాగ్ ఖైదీపై ప్రజల దాడి

లాఠీ ఛార్జి, బాష్పవాయు ప్రయోగం, 40 మంది అరెస్టు

హజారీబాగ్, జూన్ 4

గత రాత్రి నాల్గున్నర గంటల పాటు సదర్ ఖైదీను ముట్టడించిన ఉద్రిక్త ప్రజా సమూహాన్ని చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగం చేశారు; అంతకు పూర్వం లాఠీఛార్జి కూడా జరిగింది.

జనసమూహం రాళ్ళురువ్వగా ఒక పోలీసు సూపరింటెండెంటుకు, మరో 12మంది పోలీసులకు అక్కడే ఉన్న ఒక సబ్‌డివిజనల్ ఆఫీసరుకు గాయాలు తగిలాయి.

లాఠీఛార్జిలో 22 మంది గాయపడ్డారు. పోలీసులు గత రాత్రే 16 గురిని, నేటి ఉదయం మరో24మందిని మొత్తం 40 మందిని అరెస్టుచేశారు. గత రాత్రి సంఘటన అనంతరం హజారీబాగ్‌లో జూన్ 17 వరకు 144వ సెక్షన్ విధించబడింది.

ఒక చోరీ నేరంలో నిర్బంధింపబడిన తన భర్తను విడిపించుకోడానికి ఒక సంచార జాతులకు చెందిన స్త్రీ పిల్లవాడితో పోలీసు స్టేషన్‌కు వెళ్ళగా, ఆ పిల్లవాడిని పోలీసులు కొట్టించారన్న వదంతిపై ప్రజాసమూహం ఉద్రిక్తమై గత రాత్రి సంఘటనకు కారణమైంది.

టి. టి. కె. తో శ్రీ సి. సుబ్రహ్మణ్యం చర్చలు

బోకారో కర్మాగారానికి అమెరికా సహాయంపై వివరణ

న్యూఢిల్లీ, జూన్ 4

కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు కేంద్ర ఆర్థిక రక్షణ వ్యవహారాల సమన్వయ శాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిని కలిశారు.

ప్రభుత్వ రంగంలో నిర్వహించదలిచిన నాల్గవ ఉక్కు కర్మాగారం బోకారోలో స్థాపించే విషయమై వాషింగ్టన్‌లో అమెరికా సహాయాన్ని గురించి తాను జరిపిన చర్చలపై శ్రీ టి. టి. కె. ఈ సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యంకు తెలిపారని భావించబడుతున్నది. ఇంకా కొన్ని ఆటంకాలు ఉన్నప్పటికీ అమెరికాలో టి. టి. కె. చర్చలవల్ల బోకారో కర్మాగారానికి అమెరికా ఇచ్చేసహాయం పరిస్థితి మెరుగయినట్లు తెలుస్తున్నది.

నేడు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ.వి. అలగేశన్ కూడా శ్రీ టి. టి. కె. ను కలిశారు.

ఆగ్రా వద్ద రక్షణ శాఖ విమానానికి ప్రమాదం

ఏగురువైమానికాధికారులమృతి

న్యూఢిల్లీ, జూన్ 4

గత రాత్రి ఆగ్రా వద్ద భారతరక్షణ శాఖ విమానం ఒకటి కూలి పోయింది. ఈ ప్రమాదంలో వింగ్ కమాండర్ పి. ఎస్. ముఖర్జీ, ఫ్లయిట్ లెఫ్టినెంట్ పి. డి. వోరా, పైలట్ ఆఫీసర్ వి. పి. ఎస్. గార్చా, పైలట్ ఆఫీసర్ ఎస్. సేథు, సార్జంట్ సాత్వాల్‌లు చనిపోయినట్లు రక్షణ శాఖ నేడు ప్రకటించింది.

ఈ ప్రమాదం ఆగ్రాకు ఆగ్నేయముగా 60 మైళ్ళ దూరాన జరిగింది. దీనిపై విచారణ జరుపడానికి ఉత్తర్వు చేయబడింది.

ప్రపంచాహారసదస్సు వేదికనుండి డా॥ రాధాకృష్ణన్, కెనడీలహెచ్చరిక

లోటురాజ్యాలకు మిగులురాజ్యాలు ఆహారమిచ్చి ఆదుకోవాలని రాష్ట్రపతి సూచన

వాషింగ్‌టన్, జూన్ 4

అవసరానికి మించిన అధికోత్పత్తి సమస్యను ఎదుర్కొంటున్న అమెరికా అధ్యక్షుడు కెనెడీ, ఆహారపు కొరత సమస్యను ఎదుర్కొంటున్న భారతదేశం రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణలు నేడు ఏకవేదికపై నిలిచి ఈ తరంలో ప్రపంచంనుండి ఆకలి బాధను నిర్మూలించగలిగేందుకు మిగులుగా ఉన్న ఆహార ధాన్యాల రూపంలో సహాయం, సహకారం లోటు రాజ్యాలకు అందాలనీ అధికాహారోత్పత్తి విజ్ఞానం విస్తరించబడాలనీ ఉద్ఘాటించారు. ప్రపంచాహార సంస్థ 20 వ వార్షికోత్సవ సందర్భంగా జరుగుతున్న ప్రపంచాహార సదస్సు ప్రారంభ సమావేశంలో ఉభయ దేశాధిపతులూ పాల్గొని ప్రసంగించారు.

ప్రపంచాహార సదస్సు వేదికనుండి భారత రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ ప్రసంగించిన అనంతరం సదస్సుకు ప్రెసిడెంట్ కెనెడీ ప్రారంభోత్సవం జరిపారు. డా॥ రాధాకృష్ణ ప్రసంగం ప్రారంభించినప్పుడు ముగించినప్పుడు సభ్యులంతా లేచి నిలబడి కరతాళ ధ్వనులు చేశారు. వేదికపై డా॥ రాధాకృష్ణ, కెనెడీలతో పాటు ఖాద్య రాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్, ప్రపంచాహార సంస్థ డైరెక్టర్ జనరల్ డా॥ బి. ఆర్. సేన్, అమెరికా వ్యవసాయశాఖ మంత్రి ఆర్విల్ ఫ్రీమన్‌లు ఆశీసులయ్యారు.

మానవజాతి ప్రాథమికావసరాలను తృప్తిపరచ వలసిన అవశ్యకతను ఇందుకై ప్రపంచ రాజ్యాలను జాగృత పరిచి ఉన్న ఆహార సంపత్తిని విజ్ఞానాన్ని ఉత్తమ పద్ధతిని పంపిణీ జరిపించవలసిన అవశ్యకతను డా॥ రాధాకృష్ణ తన ప్రసంగంలో విపులపరుస్తూ మనకు కావలసిన సాధన సంపత్తి లేకపోలేదనీ అయితే సరైన న్యాయమైన పంపిణీ జరుగనీయకుండా మానవళ ప్రత్యేహృదయం ఏదో పనిచేస్తున్నదనీ అన్నారు.

అధికోత్పత్తి సాధిస్తున్న అమెరికా దేశం, ఆహారపులోటు నెదుర్కొంటున్న భారతదేశాల ప్రతినిధులుగా కెనెడీ తానూ, యీ వేదిక పైనించి బలహీనముగా ఉంటూ ఇంకా పూర్తిగా అభివృద్ధికాని రాజ్యాలకు అధికాహారోత్పత్తిలో సాయపడడం ద్వారా జీవిత ప్రాతిపదిక పరిస్థితులను ఆయా దేశాల ప్రజలు అనుభవించనీయవచ్చునని ఆదర్శాన్ని పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నామని డా॥ రాధాకృష్ణ తెలిపారు. ఆహార సరఫరా కనీస ప్రాతిపదికావసరం. మనం బ్రతికిఉండేనే అభివృద్ధికి కృషి చేయగలం అని డా॥ రాధాకృష్ణ అన్నారు. శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానాలవల్ల మానవుడు ఈబాడు ప్రపంచాన్ని తేలికపెట్టగలడు. అయితే ఈ విజ్ఞానం అన్ని దేశాల రైతాంగానికి అవగతపరిచి అనుభవానికి తేవలసిఉంది. రైతులకుసహాయపడడం మాత్రమే చాలదు, వారు స్వయంగా అభివృద్ధిచెందే విధానాన్ని వారికి అలవరచాలి అని ఆయన కోరారు.

ప్రెసిడెంట్ కెనడీ తన ప్రారంభోపన్యాసంలో అర్థాకలితో బాధపడే ప్రపంచానికి శాంతిలభించడంకల్ల అని హెచ్చరించాడు. ప్రజలంతా రెండు పూటలా కడుపునిండా మంచి ఆహారం తినగల పరిస్థితులు కల్పించడమే నేటి తరం వారి కర్తవ్యమన్నాడు.

(1) ఆకలి నిర్మూలించబడగలదాన్ని వైద్యశాస్త్రం సాంఘికంగా అమోదింపరాదు. (2) లోటుదేశాలు ఇతర దేశాల సహాయంతో తమ కొరతను తీర్చుకోగలవు. (3) వ్యవస్థీకృతంగాను కార్యక్రమరూపంగాను అంతర్జాతీయ సహకారం అవసరం. (4) రాజకీయంగానో ఆర్థికంగానో విద్యారూపంగానో ఏదో ఒక పద్ధతివల్ల మాత్రమే ఆకలి నిర్మూలనకాదు. (5) నేటి తరంవారికి ఆకలినిర్మూలన ప్రథమ కర్తవ్యమని ప్రపంచాభిప్రాయం జాగరితంకావాలి. అని అయిదు సూత్రాలను కెనెడీ సదస్సుకు ప్రతిపాదించాడు.

డా॥ సేన్ వివరణ

ఇండియా- పాకిస్తాన్లలోని దిగువ గంగా బ్రహ్మపుత్రా పరీవాహ ప్రదేశంలో ఆహారోత్పత్తిని నాల్గు రెట్లు సాధించవచ్చునని ప్రపంచాహార సంస్థ పరిశోధనల వల్ల తేలినట్లు డైరెక్టర్ జనరల్ డా॥ బి. ఆర్. సేన్ నిన్న విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

నేటి నుండి 15 రోజులు సాగనున్న ప్రపంచాహార సదస్సు సందర్భముగా డా॥ సేన్ నిన్న విలేఖరుల గోష్ఠి జరిపారు. 2 వేల సంవత్సరాల నాటికి ప్రపంచాహార ఉత్పత్తి నాల్గు రెట్లు కావలసిన అవసరమున్నదని కూడా ఆయన తెల్పారు. ఇటీవల ప్రపంచాహార సంస్థ ప్రపంచంలో 95 శాతము జనాభాకు చెందిన 80 దేశాల్లో ఆహారావసరాల కివ సర్వే జరిపింది. ప్రపంచజనాభాలో సగ భాగంపైగా దూర ప్రాచ్యంలో నివసిస్తూ ప్రపంచాహార ఉత్పత్తిలో నాల్గో భాగం మీద ఆధారపడి బ్రతుకు తున్నట్లు ఈ సర్వే వల్ల తేలినదని డా॥ సేన్ అన్నారు.

గాలి నుండి విద్యుత్తు ఉత్పత్తి

బెంగుళూరు లేబరేటరీలో విజయవంతమైన పరిశోధనలు

న్యూఢిల్లీ, జూన్ 4

భారతదేశం లోని నాణ్యత వరణాన్ని బట్టిచూస్తే గాలి నుండి విద్యుచ్ఛక్తిని చవుకగా అనేకచోట్ల తయారుచేయవచ్చునని 2 నుండి 5 కిలోవాట్ల విద్యుత్తు ని వ్యగల వాయు విద్యుదుత్పాదక యంత్రాలు మన దేశానికి పనికి వస్తాయనీ ఇటీవల బెంగుళూరు లోని నేషనల్ ఏరోనాటికల్ లేబరేటరీ పరిశోధనల ద్వారా తెలుపబడింది. ఎక్కువ స్పీడ్లు ఉండే నీటిపంపింగ్ విండ్ మిల్స్ ద్వారా లేదా గాలి విద్యుదుత్పాదక పరికరాల ద్వారా ఈ విద్యుత్తుతీస్తే బొగ్గు, వంట చెరకు, నూనె మున్నగు వాటి వాడకం తగ్గింపబడవచ్చునని పరిశోధకు లంటున్నారు. గాలి వేగం అధికంగా ఉండే ప్రదేశాలకు, సాధారణ గాలివేగం గల ప్రదేశాలకు సరిపడే రెండు రకాల విండ్‌మిల్లున్ని, ఈ లేబరేటరీలో తయారుచేశారట.

ఫిజీ నాయకత్వ నిరాకరణ

నాగాలాండ్ తాత్కాలిక సంఘం తీర్మానం

కోహిమా, జూన్ 4

నాగా జాతీయ మండలికి తానే అధ్యక్షుడనని ప్రకటించుకొంటున్న జడ్. ఏ. ఫిజో నాయకత్వాన్ని నాగాలాండ్ తాత్కాలిక సంఘము నేడు నిరాకరించింది. ఫిజో ప్రస్తుతము బ్రిటిష్ పౌరసత్వంపొంది ఇంగ్లండులో ఉంటున్నాడు.

నాగాలాండ్ రాష్ట్ర శాసనసభవలె వ్యవహరించే తాత్కాలిక సంఘము ఫిజో నాయకత్వాన్ని నిరాకరిస్తూ మే 28 న ఏకగ్రీవ తీర్మానం కావించింది. నాగాప్రజల తరఫున మాట్లాడే హక్కు విదేశీయునికి ఏమాత్రం లేదని అందులో తెలుపబడింది.

భారత్‌కు 1000 మిలియన్ డాలర్ల సహాయం

ప్యారిస్ సమావేశనిర్ణయం

ప్యారిస్, జూన్ 4

ప్యారిస్‌లో సమావేశమౌతున్న 10 భారత సహాయక రాజ్యాలూ, ప్రపంచ బ్యాంకు కలిసి వెయ్యి మిలియన్ డాలర్లకు కొద్దిగా తక్కువగా భారత దేశానికి ఆర్థిక సహాయం అందజేయడానికి నిర్ణయం తీసుకున్నాయి.

భారత దేశం కూడా వెయ్యిమిలియన్ డాలర్ల వరకూ సహాయాన్ని అర్థించినట్లు ఈ సమావేశ వర్గాలు తెలిపాయి.

భారత తృతీయ ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలకు గాను ఈ సహాయక రాజ్యాలు ప్రపంచ బ్యాంకు కలిసి ఇప్పటికే 2965 మిలియను డాలర్లు ఇచ్చాయి.

శ్రీ నెహ్రూ డెహ్రాడూన్ విశ్రాంతి మకాం పూర్తి

డెహ్రాడూన్, జూన్ 4

యు. పి. పునరావాసశాఖ మంత్రి శ్రీ గోవిందసహాయ్ ఇక్కడ విశ్రాంతి మకాంపై ఉన్న ప్రధాని శ్రీ నెహ్రూను నేటి సాయంత్రము కలిసి గుటకేపు మాట్లాడారు.

యు. పి. ఉపఎన్నికల్లో ఇటీవలి కాంగ్రెసు పరాజయాలపట్ల కాంగ్రెసు వారి అభిప్రాయాలను గురించి ఇరువురూ చర్చించుకున్నట్లు తెలుస్తున్నది.

ముస్సూరీలో విశ్రాంతి మకాంపై ఉన్న కేంద్ర ప్లానింగుమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాకూడా నేడు ప్రధానిని కలిశారు. శ్రీ నందా నేపాయనతో కలిసి ఢిల్లీ వెళ్లుతారు.

డెహ్రాడూన్‌లో శ్రీ నెహ్రూ మూడు దినాల విశ్రాంతి మకాం నేటితో పూర్తయింది.

ఫక్తున్‌స్తాన్ ఉద్యమానికి ఆఫ్గన్‌స్తాన్ మద్దతు

ఆఫ్గన్ ప్రధాని డా॥ యూసుఫ్ స్పష్టీకరణ

కాబూల్, జూన్ 4

నూతన ఆఫ్గన్ ప్రధాని డా॥ మహమ్మద్ యూసుఫ్ నేడు తన ప్రభుత్వం పట్ల సంపూర్ణ విశ్వాస ప్రకటనను సాధించాడు.

నేడాయన కావించిన ప్రకటనలో ఫక్తునిస్తాన్ ఉద్యమానికి ఆఫ్గన్ మద్దతుండగలదని స్పష్టపరిచాడు.

పాకిస్తాన్ సరిహద్దు జిల్లాల్లో నివసిస్తున్న 40 లక్షల పఠానులు వేరే ఫక్తునిస్తాన్ రాజ్య నిర్మాణానికి ఆందోళన చేస్తున్నారు.

డా॥ యూసుఫ్ గురువారంనాడు వైద్యులు పూర్తనీ చికిత్సకై విదేశాన్నా వెళ్తాడు.

పఠాన్‌కోట విమాన ప్రమాదంపై మాజీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి విచారణ

న్యూఢిల్లీ, జూన్ 4

పఠాన్‌కోటవద్ద నిన్న జరిగిన ఏర్ ఇండియా విమాన ప్రమాదానికి గురించి విచారించడానికి ఒక రిటైర్డు హైకోర్టు ప్రధానన్యాయమూర్తిని నియమించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడిక్కడ అధికారికంగా తెలుపబడింది.

నిన్నటి ప్రమాదంలో చనిపోయిన వారి 19 శవాలకు నల్లగురు వైమానికుల శవాలకూ నేడు ప్రమాదస్థలం వద్దనే అంత్యక్రియలు జరిపారు. రెండు శవాలను బంగారులు అమృతసర్ కొంపోయారు. పోలీస్ దౌత్య కార్యాలయం తరఫున పోలీస్ వనిత ఆమె ముగ్గురు సంతానం శవాలు ఢిల్లీకి తెప్పించారు.

ప్రధాని శ్రీ నెహ్రూ నుండి శ్రీమతి సిరిమావోకు సందేశం

మద్రాసు, జూన్ 4

సింహళంలోని భారత హైకమీషనర్ శ్రీ బి. కె. కపూర్ ఢిల్లీలో జరిగిన భారత దౌత్య ప్రతినిధుల సమావేశానికి హాజరయి తిరిగి వెళ్తూ ఇక్కడ ఆగినప్పుడు తాను ప్రధాని శ్రీ నెహ్రూ నుండి సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావోకు ఒక సందేశము కొంపోతున్నట్లు తెలిపారు.

సరిహద్దు వివాదంపై ఇండియా-చైనాలు మంతనాలకు పూనుకొనేట్లు చేయడంలో అనంతర కృషిని గూర్చి శ్రీమతి సిరిమావోతో కావించిన కొన్ని సూచనలకు శ్రీ నెహ్రూ తన సందేశంలో అభిప్రాయాలు అందజేస్తున్నట్లు భావించబడుతున్నది.

ఢిల్లీ నుండి కొలంబోకు వచ్చిన శ్రీ బి. కె. కపూర్ నేటి ఉదయము మద్రాసులో కొంతసేపు ఆగారు. విలేఖరుల ప్రశ్నల కాయన జవాబిస్తూ శ్రీ నెహ్రూ సందేశంలోని అంశాలను పేర్కొన నిరాకరించారు. ఢిల్లీలో ఉన్నప్పుడు తాను సరిహద్దు వివాదంపై విదేశాంగశాఖ ఉన్నతాధికారులతో చర్చించానని, సింహళ ప్రభుత్వం అంగీకరిస్తే సరిహద్దుసమస్యపై భారత ప్రభుత్వ విదేశాంగ అధికారులు సింహళ విదేశాంగశాఖ అధికారులతో చర్చలకు సిద్ధపడగలరని కూడా తెలిపారు.

ప్రజాస్వామ్యదేశాల స్వాతంత్ర్య పరిపోషణ

భారత రాష్ట్రపతికి ఇచ్చిన విందులో ప్రెసిడెంట్ కెన్నడీ ప్రసంగం

వాషింగ్‌టన్, జూన్ 4

నేటి సంక్లిష్టమైన ప్రపంచములో స్వాతంత్ర్య పరిపోషణ ప్రజాస్వామ్య దేశాలకు భారమైన వ్యవహారమని ప్రెసిడెంట్ కెన్నడీ గతరాత్రి భారతరాష్ట్రపతికి ఇచ్చిన విందులో పేర్కొన్నారు. తమ దేశ ప్రజల స్వేచ్ఛను పరిపోషిస్తూనే ఈదేశాలు అభివృద్ధిని పూరించుకోవాలని దేశరక్షణకు కృషిచేయాలని పిలుపు నూచించారు. రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను ఆహ్వానించడం తమకు ఎంతో సంతోషంగా ఉన్నదని ఈ విందులో కెన్నడీ ప్రకటించారు. భారత దేశంతో యునైటెడ్ స్టేట్సుకు సన్నిహిత సంబంధాలున్నాయని ఈ సంబంధాలు ఇంకా దృఢతరమవుతున్నాయని అన్నారు. డాక్టర్ రాధాకృష్ణన్ తమ ప్రసంగంలో ప్రజాస్వామిక దేశాల బాధ్యతల వివరిస్తూ వ్యాధులను దారిద్ర్యాన్ని, అజ్ఞానాన్ని నిర్మూలించి ప్రతి ఒక్కరికీ అభివృద్ధి అవకాశాల కల్పించడమే వీనిలక్ష్యమన్నారు. ప్రజాస్వామిక దేశాలు ఈ ఆశయాల సాధనకు కృషిచేస్తున్నాయని తెప్పారు.

స్వేచ్ఛా ప్రపంచాన్ని సృష్టించి అన్నిజాతులమధ్య సహకారాన్ని పెంపొందించి శాంతిభద్రతలను ఆయా దేశాల స్వాతంత్ర్యానికి, రక్షణను పెంపొందించడమే ప్రజాస్వామిక దేశాల లక్ష్యమని ఇందుకు అవసరమైన పరిస్థితులు కల్పింపబడుతున్నవని పైన్సు, సాంకేతిక విజ్ఞానం, అధునిక రవాణా సౌకర్యాలు ప్రపంచాన్ని సన్నిహితం చేసినేశాయని రాజకీయ ఆర్థిక సంబంధాలు గూడా రాజ్యాల సన్నిహిత పరుస్తున్నాయని రాధాకృష్ణన్ అన్నారు.

మలయా సుల్తాన్ రాక

న్యూఢిల్లీ, జూన్ 4

మలయా ఫెడరేషన్ సుల్తాన్ దంపతులు మూడుదినాల సుకాంపై నేడిక్కడికి వచ్చారు- ఈ సాయంత్రం వారి గౌరవార్థం మలయా హైకమీషనరు విందుచేశారు- సుల్తాన్ దంపతులు నేడు ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్‌ను కలిసి ఆయనతో తేనీరు సేవించారు.

నేటిసాయంత్రం వారుఢిల్లీ వెళ్తారు.

ఇండియాకు అధికంగా అప్పులు గ్రాంటుచేయాలని చెకోస్లావేకియా సంకల్పం

ప్రాగ్, జూన్ 4

తృతీయ ప్రణాళికలో చేర్చిన పారిశ్రామిక ప్రాజెక్టులను అమలుపరచడానికి సహకరించేందుకుగాను గతంలోకన్న "పెద్ద మొత్తం" ఋణాలు భారతదేశానికి గ్రాంటుచేయడానికి చెకోస్లావేకియా ప్రభుత్వం సంకల్పిస్తున్నది.

భారత విదేశ వాణిజ్య మంత్రి శ్రీ సుబాయి షా పై విషయాన్ని ఎ. ఎఫ్. పి. విలేఖరికి వెల్లడించారు.

శ్రీషా చెకోస్లావేకియా విదేశాంగ మంత్రిని, వాణిజ్య మంత్రిని కలుసుకున్నారు.

చెకోస్లావేకియా ఇదివరకు 50 మిలియన్ డాలర్లు ఇండియాకు ఋణం ఇచ్చింది. ఆ మొత్తాన్ని చెకోస్లావేకియా సాంకేతిక సహాయంతో ప్రధానముగా ఫౌండ్రీలు, యంత్ర పరికరాల కర్మాగారం, ఇంకా ఇతర సంస్థలను స్థాపించడానికి వినియోగించబడింది.

వచ్చే ఐదులేదా ఏడు సంవత్సరాలకు వర్తించడానికి ఉభయదేశాల మధ్య ఒక కొత్త వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి చర్చలు జరిగినాయనీ షా అన్నారు.

ఈ క్రొత్త ఒప్పందంవల్ల ఈ ఏడు 1966 మధ్యకాలంలో చెకోస్లావేకియా, భారత వాణిజ్యం రెట్టింపు కాగలదని భావిస్తున్నారు.

రష్యాతోనూనెకమీషన్ ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 4

భారత ప్రభుత్వపు నూనె సహజ వాయువుల కమీషన్‌కు - రష్యాలోని టెక్నో ఎక్స్‌పోర్టు సంస్థకు మధ్య నేడు ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందప్రకారం 37మంది భారతీయ నూనె పరిశ్రమ నిపుణులకు రష్యాలో ఉన్నత శిక్షణ ఇవ్వబడుతుంది. ఇంతేకాక డ్రిల్లింగ్ యంత్రాలు కూడా ఇండియాకు సప్లయి చేయబడుతాయి.

1959 వాస్తవాధీనరేఖ ఇండియా గుర్తించినది కాదు

స్పాంగుర్ సరస్సు ప్రాంతంలో తమ సేనల ఉనికిని చైనా సమర్థిస్తూ పంపిన పత్రానికి భారత విదేశాంగ ప్రతినిధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 4

చైనా వారు పేర్కొనే 1959 వాస్తవాధీన రేఖను భారత ప్రభుత్వం ఎన్నడూ పరిగణించనేలేదనీ, ఆ వాస్తవాధీన రేఖ అయినా నిజానికి క్రింపటేడు చైనా సాగించిన దురాక్రమణ అనంతరం చేరూరిన అధీనప్రాంతాలతో ఏర్పడిన దేననీ నేడు భారత విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు స్పష్టపరిచారు.

చైనా ప్రభుత్వం జూన్ 2న పెకింగ్‌లోని భారత దౌత్య కార్యాలయానికి అందజేసినట్లు తెలుపబడిన ఒక పత్రంలోని అంశాలపై ఆయన వ్యాఖ్యానిస్తూపైఅంశం తెలిపారు. స్పాంగూర్ సరస్సు ప్రాంతంలో చైనా సైనికులు చొచ్చుకొని రావడాన్ని గురించి ఈ చైనా పత్రంలో వివరించ బడిందట. అది ఢిల్లీకి చేరిందనీ పరిశీలించబడగలదనీ విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

చైనా ఆక్రమించబడిన 20 కిలో మీటర్ ప్రదేశంలోకి చైనా సైనికులు తిరిగి రావడానికి కారణం పరటాయించబడుతున్న భారత యుద్ధ ఖైదీల భద్రతా పాలనమేనని చైనా జూన్ 2 నాటి పత్రంలో తెలిపింది. దీనిపై విదేశాంగశాఖ ప్రతినిధివ్యాఖ్యానిస్తూ కవ్వింపు చర్యగా కాల్పులు జరుపడం యుద్ధ ఖైదీల పరటాయింపు ఏర్పాట్లు ఎలా కాగలవని ప్రశ్నించారు. పైగా స్పాంగుర్‌సరస్సుప్రాంతం ఎల్లప్పుడూ చైనాలోనే ఉన్నదనీఇండియాకూడా అది 1959 వాస్తవాధీనరేఖ ప్రకారం చైనా లోనిదేనని అంగీకరించిందని చైనా తన పత్రములో వాదించింది.

మరో వింత ఆరోపణ

కాంగో తొలి ప్రధాని పాట్రిస్ లుముంబా హత్యకు కాంగోలోని భారతసేనలే బాధ్యత వహించాలని కూడా చైనా మరో వింత ఆరోపణ చేసింది. పాకిస్తాన్ జర్నలిస్టులు కొందరు చైనాప్రధానిని కలుపగా ఆయన లుముంబా హత్యకు భారత సేనలు కారణమని చెప్పినట్లు పాకిస్తాన్ టైమ్స్ పత్రిక నేడు ప్రచురించింది. అప్పుడు హాజరుగా ఉన్న కొందరు ఆఫ్రికా జర్నలిస్టులుకూడా చైనా ప్రధాని మాట కొనసాగించారట.

ఈ ఆరోపణను భారత విదేశాంగ ప్రతినిధి ఖండిస్తూ లుముంబా హత్య జరిగినప్పుడు కాంగోలో భారతదళాలే లేవని జ్ఞప్తికి తెచ్చారు.

నేపాల్ పర్యటనకు జనరల్ చౌధరి రాక

కాట్మండు, జూన్ 4

నేపాల్ సర్వసేనాని ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఆరుదినాల నేపాల్ పర్యటనపై భారత సర్వసేనాని జనరల్ జె. న్. చౌధరి నేడు ఐ.ఏ.ఎఫ్. విమానములో కాట్మండు చేరారు.

నేపాల్ సర్వసేనాని జనరల్ నిర్ పంషేర్ తదితర రాయల్ నేపాలీ సేనాధికారులు జనరల్ చౌధరికి స్వాగతమిచ్చారు. విమానాశ్రయంలో ఆయనకు గౌరవ వందనం సమర్పించబడింది. తర్వాత ఆయన ప్రభుత్వ అతిథిగృహం "శీతల నివాస్"లో బస చేశారు.

జనరల్ చౌధరి నేపాల్ సైనికాధికారులతో చర్చలు జరుపడమే కాక రేపు సాయంత్రం సుహేంద్రరాజును కూడా కలిసి మాట్లాడుతారు. శుక్రవారం నాడాయన పోఖ్రాకు వెళ్ళి వస్తారు. శనివారం ఆయన గౌరవార్థము విందు జరుగుతుంది. నేడు జనరల్ చౌధరి నేపాల్ సచివాలయానికి వెళ్ళి ప్రధాని డా॥ తులసీగిరి తదితర మంత్రులను కలిశారు. నేపాలీ సైనికాధికార కేంద్రంలో యీ సాయంత్రము జనరల్ చౌధరి గౌరవార్థము అల్పావహార విందు జరిగింది. నేటి మధ్యాహ్నం ఆయన భారత రాయబారి శ్రీ హరీశ్వరదయాళ్‌తో కలిసి విందారగించారు. ఆయన నేడు భార్యాసమేతంగా పశుపతినాథాలయాన్ని సందర్శించారు కూడా.

మూడు సంవత్సరాల బి. ఇ. కోర్సు

బి. ఎస్సి. డిగ్రీ హోల్డర్లకై

హైదరాబాద్, జూన్ 4

ఈ విద్యా సంవత్సరం నుండి బి. ఎస్సి డిగ్రీ హోల్డర్లకై 3 సంవత్సరాల బి. ఇ. కోర్సును ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రారంభించ దలుస్తున్నది.

యూనివర్సిటీవారు ఈ స్కీము ను తయారుచేసి ఆర్థికసహాయం నిమిత్తం రాష్ట్రమరియు కేంద్ర ప్రభుత్వాలకు పంపారు.

ఫిజిక్స్ కెమిస్ట్రీ మాథమెటిక్స్ ఆప్షనల్ గా ప్రథమశ్రేణిలో బి. ఎస్సి. ప్యాసైనవారికే ఈకోర్సులో ప్రవేశముంటుంది.

నల్లగొండలో రిక్రూటింగ్ యేర్పాట్లు

రక్షణ శాఖలో సాంకేతిక ఉద్యోగాలకు

నల్లగొండ, జూన్ 4

గుంటూరును ఒక రిక్రూటింగ్ పార్టీ యీ నెల 12, 13 తేదీలలో యిక్కడకువచ్చి డిఫెన్సు సర్వీసులకు చెందిన రేడియో ఇంజనీర్లు, మోటారు డ్రైవర్లు, ఫిట్టర్లు, ఎలక్ట్రీషియన్ లుగూడా స్థాల పదవులకు విద్యార్హత లున్న అభ్యర్థులను యెంపిక చేస్తుందని నల్లగొండజిల్లా ఎంప్లాయ్ మెంట్ ఆఫీసర్ శ్రీ పరమేశ్వరన్ యిక్కడ తెలియచేశారు. మాతృదేశ రక్షణకయి జర్గుతున్న కృషికి దోహదము చేయుటకు డిఫెన్సు సర్వీసులలోచేరి పనిచేయవలసిందని ఉద్యోగాలను అభ్యర్థించే అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారాయన. మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులయిఇతర సర్టిఫికెట్లువున్న అభ్యర్థులకు ఈఉద్యోగాలలో నెలకు రూ. 77-50న.పైబడి వేతనం లభించగలదు. ఉద్యోగాలకుసంబంధించినశిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి సౌకర్యాలతోపాటు ఉచితంగా దుస్తులు యివ్వబడతాయి. ఏడాదికి 2 నెలలు సెలవు యివ్వబడుతుంది. సెలవు కాలంలో స్వగృహానికి వెళ్ళి రావడానికి ఉచిత ప్యాస్‌లు యివ్వబడతాయి.

రాష్ట్రంలోని లోక కార్య క్షేత్రములు

లక్ష్మీకాంతమ్మ, వరలక్ష్మీరావు

హైదరాబాద్, జూన్ 4

భారత్ సేవక్ సమాజ్, భారతీయ గ్రామీణ మహిళామండలి, ఆదిమజాతి సేవక్ సంఘ్ తదితర సంస్థల ఆధ్వర్యమున ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహింపబడుతున్న లోక కార్య క్షేత్రముల సందర్శన సందర్భములో అఖిల భారత గ్రామీణ మహిళా మండలి ప్రధాన కార్యదర్శిని శ్రీమతి కె.వరలక్ష్మిరావు లోకసభ సభ్యురాలు శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ జూన్ 4 నుండి 18 వరకు రాష్ట్రములో పర్యటించనున్నారు.

ఆంధ్రప్రదేశ్ సమాజ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ సుల్తాన్ వెంటరాగా వీరు కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి, నెల్లూరు, అనంతపురం, కర్నూలు హైద్రాబాదు, నల్లగొండ జిల్లాలలోని క్షేత్రాల కార్యక్రమమును, అవి పనిచేయు తీరును పరిశీలిస్తారు.

ఈ పర్యటన సందర్భములో శ్రీమతి కె. వరలక్ష్మిరావు, శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ శ్రీ ఆర్. సుల్తాన్ వివిధ సంస్థలకు సంబంధించిన సంఘ సేవకులను, కార్యకర్తలను కలుసుకొని, నవభారత నిర్మాణ కార్యరంగములో వారు సలుపుతున్న కృషిని తెలుసుకుంటారు. ఆయా సంస్థలచే ఏర్పాటు చేయబడిన బహిరంగ సభలో పాల్గొంటారు.

దేశంలో ఆరు సంవత్సరాల క్రితం ప్రారంభించబడిన ఈ లోక కార్య క్షేత్రముల పథకం కేంద్ర భారత్ సేవక్ సమాజ్‌చే రూపొందించబడి, ప్లానింగ్ కమీషన్‌చేత ఆమోదించబడింది. భారతదేశంలోని వివిధఅఖిల భారత స్వచ్ఛంద సేవా సంస్థలకు జాతి నిర్మాణ కార్యరంగములో పాల్గొనే అవకాశములను కల్పించి వాటికృషిని సమీకరించి సమర్థవంతమైన పద్ధతులో జాతికి సమర్పిస్తున్నది. ఈలోకకార్య క్షేత్ర పథకం.

నేడు ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న పదునారు లోక కార్య క్షేత్రములో నూ భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యమునపద మూడు, భారతీయ మహిళాసంఘము ఆధ్వర్యమున ఒకటి, ఆదిమజాతిసేవక్ సంఘ ఆధ్వర్యమునఒకటి. ఎక్స్‌సర్వీస్ మెన్ ఫెడరేషన్ తరఫునఒకటి నడుపబడుతున్నవి. ఇవిగాక 63-64 వ సంవత్సరమునకు భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యమున మరిఐదు మంజూరుచేయబడినవి. నవభారత నిర్మాణముకొరకు పంచవర్ష ప్రణాళికలను పటిష్ఠ వంతముగా అమలు పరచడానికి ప్రజాసహకారమును సమీకరించడం, ఈ క్షేత్రములు నిర్వహిస్తున్న కార్యకలాపాలలో ముఖ్యం.

శోభకృత్ సం॥ జ్యేష్ఠ శు॥ త్రయోదశి ఉ 10-7 విశాఖ రా 11-52 తె వ 4-17 నుంచి (శాలివాహన శకము: 15-3-1885) 5-6-1963 బుధ వారము

"ధర్మంబుఁ బరిజ్ఞానము నిర్మలమతి నభ్యసించి నృప యనిశంబున్ ధార్మికసంగతి గలిగినఁ బేర్మి యుభయ లోకములన భిష్టుత్యమగున్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

5 జూన్ 1963

బుధ వారము

రాష్ట్రపతి అమెరికా పర్యటన

—(o)—

భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పండితుని అమెరికా పర్యటన విజయవంతముగా ప్రారంభమైనది. అమెరికాపర్యటన ముగిసిన తరువాత రాష్ట్రపతి రాధాకృష్ణగారు ఇంగ్లండు దేశములో గూడ పర్యటన జరుపగలరు. అమెరికాలో విజయవంతముగా ప్రారంభమైన రాష్ట్రపతి పర్యటన దిగ్విజయవంతముగా సమాప్తము కాగలదని దృఢముగా ఆశించుటకు అనేక కారణాలు కనిపించుచున్నవి. విశ్వవిఖ్యాత, వేదాంతవేత్త, విజ్ఞానఖని, రాజ్ఞ పండితుడు రాష్ట్రపతి పదవిని అధిష్ఠించినతరువాత పాశ్చాత్య రాజ్యాలలో ప్రశ్నించి అమెరికా, ఇంగ్లండు దేశాలలో నూ పర్యటన జరుపుచున్నారు. ఇది కేవలము ఒక దేశపు అధిపతి మరొక దేశములో లాంఛనప్రాయముగా జరుపుచున్న పర్యటన కాదు. కమ్యూనిస్టుచైనా దురాక్రమణ దృష్ట్యా, గడచిన కొద్ది నెలలయందు అంతర్జాతీయరాజకీయ రంగపు వాతావరణము నందు కలిగిన మార్పుల దృష్ట్యా శ్రీ రాధాకృష్ణ అమెరికా పర్యటనకు అత్యధికమైన ప్రాధాన్యత యేర్పడినది.

ప్రపంచములోని ప్రజాస్వామిక, స్వతంత్ర దేశాలు అన్నియును ఒకే విధానమును, ఒకే కార్యక్రమమును అవలంబించవలసిన అవసరము లేదు; ప్రజాస్వామిక, స్వతంత్రదేశాల మధ్య అభిప్రాయ భేదాలు ఉండడము గూడ అతిసహజము. అయితే ప్రజాస్వామ్యానికి, స్వాతంత్ర్యానికి నియంతృత్వ శక్తుల నుండి ప్రమాదము యేర్పడినపుడు మాత్రము అభిప్రాయ భేదాలను విస్మరించి ప్రజాస్వామిక, స్వతంత్ర దేశాలు ఒకరికొకరు అండగా నిలుపకతప్పదు; ఒకరికొకరు పరస్పర సహాయమును అందించుకొనక తప్పదు. ఈ రోజు భారత దేశమును అమెరికా, బ్రిటన్ తదితర పాశ్చాత్య ప్రజాస్వామిక దేశాలు యిట్టి దృష్టితోనే అవగాహన చేసుకొనవలసి యున్నది. అమెరికా, బ్రిటన్‌వంటి దేశాలలో మన దేశముపట్ల సరియైనఅవగాహన, కొన్ని వర్గాలలోనైనా లేదను విషయము రహస్యము కాదు. మన విధానాలు, కార్యక్రమాలు, ఆశయాలపట్ల సరియైన అవగాహన కొరవడినకారణము చేతనే భూతలింగం మొదలైన ఉన్నతాధికారులుగాని, విజయానంద పట్నాయిక్ మొదలుకొని టి.టి. కృష్ణమాచారి వరకు మంత్రులు గాని పాశ్చాత్య రాజ్యాలలో నూటికి నూరుపాళ్ళు విజయవంతమైన ఫలితాలను సాధించలేక పోయినారు. మన దేశముపట్ల అల్లుకొన్న అనుమానాలను, అపార్థాలను దూరముచేసి సరియైన అవగాహన కలిగించుటకు, భారత "స్వరూపాన్ని" చక్కగా ప్రతిబింబించుటకు శ్రీ రాధాకృష్ణుల పర్యటన తోడ్పడగలదని కొండంత ఆశతో యెదురు చూచుచున్నాము.

రాష్ట్రపతి రాధాకృష్ణగారు అడుగిడినంతనే అమెరికాలో భారతదేశముపట్ల సరియైన అవగాహన, సానుభూతి యేర్పడిన సూచనలు కనుపించినవి; అమెరికా అధ్యక్షుడు కెన్నడీ "అన్నిటికంటె పెద్ద ప్రజాస్వామిక దేశపు" అధ్యక్షుడు రాధాకృష్ణకు స్వాగతము పలుకుచు రెండన ప్రపంచ యుద్ధము తరువాత అనేక క్లిష్ట సమయాలలో భారతదేశము ప్రపంచానికినైతిక నాయకత్వము వహించినదని నివాళులు అర్పించినారు. రాజనీతి కార్యార్థము రష్యాకు వెళ్ళినా, అమెరికాకు వెళ్ళినా అపూర్వమైన సంఘటనలను సృష్టించడము శ్రీ రాధాకృష్ణులకు అలవాటు. అమెరికాలో మన రాష్ట్రపతికి అపూర్వమైన స్వాగతము లభించినది. అపూర్వముగా, అభినందనీయముగా రాష్ట్రపతి రాధాకృష్ణ పర్యటన సమాప్తము కాగలదని ఆశించుచున్నాము.

సాలూర్లో గ్రామసహాయకుల శిక్షణ

హైదరాబాద్, జూన్ 4

ఆలేరు పంచాయతీ సమితిలోని సాలూర్ గ్రామంలో యిటీవల నిర్వహించబడ్డ గ్రామ సహాయకుల శిక్షణ శిబిరంలో వివిధ గ్రామాలనుంచివచ్చిన 45 మంది గ్రామ సేవకులకు నవీన పద్ధతులలో వ్యవసాయం, సాంఘిక విద్య, పశు అభివృద్ధి, గ్రామీణ పరిశ్రమలకు సంబంధించిన అంశాలను గురించి శిక్షణ యివ్వబడినది. ఆలేరు సమితి అధ్యక్షులు శ్రీ ఎ. పున్నారెడ్డి శిబిరాన్ని ప్రారంభిస్తూ శిబిరములో శిక్షణ పూర్తి అయిన మీదట గ్రామీణ వాలంటీర్ దళాలలోచేరి వ్యవసాయోత్పత్తిని పెంపుచేయుటకై జరిగేకృషికి దోహదం చేయవలసిందని గ్రామ సహాయకులకు విజ్ఞప్తి చేశారు.

బ్లాక్ అభివృద్ధి శాఖాధికారి శ్రీ ఆస్థానా శిబిరం యొక్క లక్ష్యాలను ఆశయాలను వివరించారు.

పఠాన్‌కోట్‌కు విమాన ప్రమాద మృతుల బంధువుల ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 4

నిన్న జరిగిన విమాన ప్రమాదంలో మరణించినవారి బంధువుల తీసుకొని ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ ప్రత్యేక విమానం ఒకటి నేటి ఉదయం పఠాన్‌కోట్‌కువెళ్ళింది. పఠాన్‌కోట్ నుండి ఈ విమానంలో వెళ్ళినవారు ప్రమాదస్థలానికి తీసుకొని వెళ్ళబడుతారు.

మెరిట్ స్కాలర్ షిప్పులు ముట్టినట్లు రసీదులు

తీసుకోవాలని తెలంగాణా ప్రాంతపు హెడ్మాస్టర్లకు తాకీదు

హైదరాబాదు, జూన్ 4

20 రూపాయలు అంతకుమించిన మొత్తాలుగల మెరిట్ స్కాలర్ షిప్పులు తీసుకొనే విద్యార్థులనుంచి వారి సంతకాలుగల రసీదులను తీసుకోవలసిందని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా ప్రాంతములోని వివిధవిద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులందరిని కోరనిశ్చయించింది. ఈ రసీదులు దాఖలు చేయనిచో తీవ్రమైన చర్య తీసుకొనే అవకాశమున్నట్లు ఒక అధికార ప్రతినిధి ద్వారా తెలియవచ్చినది.

(ఎ. ఎన్. ఎస్.)

భారతదేశంఎట్టి నిరంకుశత్వాన్ని సహించదు

చైనాదాడిని ఎదుర్కొనడంలో ఇండియా ప్రజాస్వామికశక్తి ప్రదర్శించినదని రాధాకృష్ణప్రకటన

వాషింగ్టన్, జూన్ 4

భారతదేశంపై చైనాజరిపిన ఈ దాడిని ప్రతిఘటించుటలో ప్రజాస్వామిక భారతం ప్రదర్శించిన శక్తిశ్రామిక నియంతృత్వాన్నిగాని లేక మరెట్టి నియంతృత్వాన్నిగాని భారతప్రజలు సహించరని రుజువు చేసిందని భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఇక్కడ ఉద్ఘాటించారు.

అమెరికన్ స్టేట్ సెక్రటరీ డీన్‌రస్క్ తమ గౌరవార్థం ఇచ్చినవిందులో రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రసంగిస్తూ యునైటెడ్ స్టేట్స్‌ప్రజలు ఈప్రాథమిక సత్యాన్ని గ్రహించారని తాము భావిస్తున్నామన్నారు. భారతప్రజలు ఎట్టిదురాక్రమణనైనా ఎదుర్కొనగలరన్నారు.

ఇండియా ప్రజల సంకేమాన్ని శ్రేయస్సును తాము కాంక్షిస్తున్నామని యు. ఎస్. స్టేట్ సెక్రెటరీ డీన్‌రస్క్ తమ ప్రసంగంలో తెలిపారు. ప్రజాస్వామికదేశాలు సాంఘిక ఆర్థిక రంగాలలో తీవ్రగతిన అభివృద్ధి చెందడాన్ని యునైటెడ్ స్టేట్స్ కోరుతున్నదని భారతదేశం తీవ్రగతిన అభివృద్ధిని పూరించుకొనిన ప్రజల ఇబ్బందులు తగ్గగలవని చెప్పారు. రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ రాక అమెరికా-ఇండియాలమధ్య అవగాహనను పెంచి ఉభయదేశాల సంబంధాల సన్నిహితం చేయగలదని ఆశించారు.

ప్రపంచంలోప్రజాస్వామికఆదర్శాల అభివృద్ధికి యునైటెడ్ స్టేట్సు భారతదేశాలు చేస్తున్న సమష్టికృషిని ప్రస్తావిస్తూ డా॥ రాధాకృష్ణన్ అమెరికా ఆదర్శాలయిన ప్రజాస్వామ్యం స్వేచ్ఛ సమానత్వం భారత స్వాతంత్ర్య పోరాట కాలంలో మహాత్మాగాంధి నిర్వచించిన ఆర్థిక భద్రత రాజకీయ స్వేచ్ఛ సాంఘిక సమానత్వం భారత రాజ్యాంగరచనకు ప్రోత్సాహకాలయినవో రాధాకృష్ణన్ వివరించారు. గతపదిహేను సంవత్సరాలనుండి ఈఆదర్శాల సాధనకు అమలుకు భారతదేశం కృషిచేస్తున్నది. కొంతవరకు కృతకృత్యత్వమైందిగూడా. సాంఘిక సమానత్వం [illegible] ఆర్థికసమానత్వం [illegible] డములోగూడా ముందంజ వేస్తున్నది. డా॥ రాధాకృష్ణన్ ఇంకా ఇలా తెలిపారు.

యునైటెడ్ స్టేట్సుకాంగ్రెస్‌లో పదమూడుమంది మహిళలే వున్నారు, భారతపార్లమెంటులో 52మందిమహిళలు ఉన్నారు. ఇద్దరు మంత్రులు కూడ కలరు, భారతదేశంలో ప్రజాస్వామ్యం వేళ్ళుపాతుకొన్నది. ఈఅంశాన్ని గతంలో మూడు తడవలు జరిగిన జనరల్ ఎన్నికలే రుజువుచేశాయి.

ఖుపనగిరిలో ఇద్దరు చక్కెర వర్తకులకు జరిమానా

ఒక శ్రీ పట్టుబడి

[గోలకొండ పత్రిక విలేఖరి]

భువనగిరి, జూన్ 4

భువనగిరిలో కొందరు చిల్లెర వర్తకులు అక్రమంగా చక్కెర విక్రయిస్తున్నారు. నెల్రూరోడ్డులో సాదినేని యాదగిరి అను చిల్లెర వర్తకుడు అక్రమంగా చక్కెర విక్రయిస్తుండగా పట్టుబడ్డాడు. మేజిస్ట్రేట్ యాదగిరికి 30 రూపాయలు జరిమానా విధించారు.

శ్రీమతి గార్లపాటి లక్ష్మమ్మఅను వర్తకురాలుకూడా అక్రమంగా చక్కెర అమ్మినందుకు మేజిస్ట్రేట్ శ్రీ ఆగారెడ్డి 30 రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో ఖయిదుశిక్ష అనుభవించవలసి ఉంటుంది.

కుమ్మెరవాడలోని మణమ్మ అను చిల్లెరవర్తకురాలు 15 కిలోల చక్కెర బ్లాకులోవిక్రయిస్తుండగా తహసిల్దార్ శ్రీ మురళీధర్ రావు పట్టుకున్నారు.

చక్కెర అక్రమవిక్రయాల్ని అరికట్టితే ప్రజలకు ప్రభుత్వం విధించిన ధరకు పుష్కళముగా చక్కెర లభ్యం కాగలదనీ, యిందుకు ప్రభుత్వం తగు కట్టుదిట్టాలు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మనూభాయిషా రష్యాకు రాక

మాస్కో, జూన్ 4

భారత అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయిషా ప్రేగ్ నుండి విమానంలో నిన్న ఇక్కడికి వచ్చారు. భారత, రష్యా ప్రభుత్వాల మధ్య వాణిజ్యానికి సంబంధించిన విషయాలపై చర్చలు జరుగనున్నాయి. మాస్కోలో వారంరోజుల పాటు ఉంటారు.

డా॥ రాధాకృష్ణన్-కెన్నడీ సమావేశం

వాషింగ్టన్, జూన్ 4

నిన్న భారత రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ప్రసిడెంట్ కెన్నడీ 70 నిమిషాలసేపు సంప్రదించినప్పుడు భారతదేశం మరియు ఆగ్నేయ ఆసియాలోని సాధారణ పరిస్థితి నిచైనా భారతదేశంపై జరిపిన దాడి దృష్ట్యా చర్చించారని భావింపబడుతున్నది.

ఈ ఇద్దరు అధ్యక్షులు తొలినలుబది నిముషాలసేపు ఒంటరిగానే సమావేశమైనారు. ఆ తర్వాత వీరి సంప్రదింపులలో సెక్రెటరీ ఆఫ్ స్టేట్ డీన్‌రస్క్ భారతదేశములోని యు. ఎస్. రాయబారి గాల్‌బ్రైత్ కొత్తగా ఈ పదవిని స్వీకరింపనున్న చెస్టర్ బౌల్స్ అసిస్టెంట్ సెక్రెటరీ ఆఫ్ స్టేట్ ఫిలిప్స్ టాల్బాట్, భారతదేశము పజాన శ్రీమతి లక్ష్మీమేనన్ వాషింగ్టన్‌లోని భారత రాయబారి బి. కె. నెహ్రూ విదేశీ వ్యవహారాల మంత్రాంగ చారిత్రక విభాగ డైరెక్టరు డా॥ ఎస్. గోపాల్ ప్రసిడెంట్ కార్యదర్శి ఎస్. దత్ పాల్గొన్నారు.

మున్సిపల్ టీచర్లకు జరుగుతున్న అన్యాయాలు

విద్యా మంత్రికి రాష్ట్ర సంఘ కార్యదర్శి మెమోరాండం సమర్పణ

విజయవాడ, జూన్ 4

మున్సిపల్ టీచర్ల యిబ్బందులను వివరిస్తూ రాష్ట్ర మున్సిపల్ టీచర్ల యూనియన్ కార్యదర్శి శ్రీ శంకర కృష్ణమూర్తి రాష్ట్ర విద్యా మంత్రికి ఒక మెమోరాండాన్ని యిటీవల అందచేశారు. మున్సిపల్ స్కూళ్ళ పాలకవర్గాలు అవలంబిస్తున్న యీ క్రింది అక్రమ విధానాలు చేస్తున్న అన్యాయాలు మెమోరాండంలో ప్రస్తావించబడినవి. అవి యివి:- కొంతముడుపు చెల్లించినదే అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఎవరికి మున్సిపల్ స్కూళ్ళలో ఉద్యోగం లభించుటలేదు. ప్రసూతి కాలపు సెలవులో వున్నపుడు కూడా స్కూలులోని యే ఉపాధ్యాయినీ జీతమును కోరరాదు. ప్రతి ఉపాధ్యాయుడు స్కూలు జీతాల పట్టికలలో వుండే వేతనం మొత్తమును తీసుకొనకున్నప్పటికి ఆ మొత్తము ముట్టినట్లు సంతకము చేయవలసివుంటుంది. స్కూలు మేనేజర్లకు మతపాటపాడని టీచర్ల ఉద్యోగాలకు యెసరు పెట్టడం జరుగుచున్నది. ఉద్యోగ సుస్థిరతను గురించి గానీ లేక ఉద్యోగ సర్వీసు యథాతథంగాసాగే విషయము గురించిగాని టీచరు స్కూలు యజమానులనుఅడిగే అవకాశములేదు-

5 గురు సజీవసమాధి

జనవాణి మాంగనీసు గనులలో భూమి క్రుంగిన ఫలితం

నాగపూర్, జూన్ 4

ఇక్కడికి 35 మైళ్ళ దూరంలో వున్న జనవాణి మాంగనీస్ గనులలో గత వారాంతంలో సంభవించిన ప్రమాదంలో 5 మంది కార్మికులు సజీవ సమాధి అయినట్లు నేడిక్కడి పోలీసు కార్యాలయానికి అందిన వార్తలో తెలుపబడింది. సజీవసమాధి అయిన 5 మంది కార్మికులలో ఒక స్త్రీకూడా వున్నదని గని ప్రాంతంలోని భూమి క్రుంగుట వల్ల యీ ప్రమాదం జరిగినట్లు యిక్కడికి చేరిన వార్తలో తెల్కొనబడినది. మరో కార్మికుడు స్వల్పగాయాలతో ప్రమాదంనుంచి బ్రతికిబయటపడ్డట్లు వివరించబడినది.

పోలీసు అధికారులు. గనుల యిన్స్పెక్టర్ ప్రమాదం జరిగినతావున విచారణ దర్యాప్తు మొదలైనవి పూర్తిచేశారని కొద్దిరోజులలో వారు తమ నివేదికలను తమపై అధికార్లకు సమర్పించగలరని చెప్పబడుచున్నది. వారం వారం జరిగే గనుల తనిఖీ గత నెల 31న నిర్వహించబడిందని ఆ సమయంలో గనుల వద్ద యెట్టి లోపము కనపడలేదని ఆ మర్నాడే యీ ప్రమాదం సంభవించిందని గనుల పాలక వర్గంద్వారా తెలియవచ్చింది.

అఖిల హైదరాబాదు రంపపు మిల్లుల కార్మిక సంఘం

హైదరాబాదు, జూన్ 4

శ్రీ ఎస్. బి. సత్యనారాయణ అధ్యక్షతన యిటీవల జరిగిన అఖిల హైదరాబాదు రంపపు మిల్లుల (సామిల్స్) కార్మికసంఘం సర్వసభ్య సమావేశంలో సంఘ నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు యెన్నికైనారు.

అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు జి. సంజీవరెడ్డి ఎం. ఎల్. ఎ. డి. బాలరాజు, ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు జి. శ్రీనివాసరావు, బలేసాహెబ్ కోశాధికారి శ్రీ యం. బల్లయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శులు శ్రీయుతులు వెంకటయ్య, యాదగిరి. సభ్యులు శ్రీయుతులు శ్రీరాములు, బాబు, డి. వెంకటయ్య, కె. మల్లయ్య, జి. సత్తయ్య మొగలయ్య.

జీవిత భీమాను నిర్బంధం చేయుక తప్పదు: మొరార్జీ

న్యూఢిల్లీ, జూన్ 4

"ఏదో ఒకరోజు" జీవిత భీమాను నిర్బంధం చేయక తప్పదని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నేడిక్కడ అన్నారు.

జాతీయ పొదుపు కేంద్ర సలహా బోర్డు సమావేశాన్ని ప్రారంభోత్సవం చేస్తూ మొరార్జీ పైవిధంగా అన్నారు.

పొదుపుచేసే అలవాటును ప్రజలు అలవర్చుకొంటే నిర్బంధ జీవిత భీమా అమలుపరచబడదని ఆయన చెప్పారు. ఆ అలవాటును కలిగించడమే నిర్బంధ పొదుపు పథకం లక్ష్యమని అన్నారు.

రక్షణ, అభివృద్ధి కార్యక్రమాల కారణంగా గత కొద్ది నెలలుగా దేశం యొక్క అప్పులు పెరిగిపోతున్నాయనీ, స్వచ్ఛందంగాగానీ, లేదా నిర్బంధంగా కానీ ఈ జాతీయ పొదుపు ఉద్యమంలో ప్రతిఒక్కరూ పాల్గొనకపోతే దేశం తన అప్పులను తీర్చజాలదని మొరార్జీ చెప్పారు.

ఈపథకాన్ని విమర్శిస్తున్న వారు ఇదిఎట్లా హానికరమో చెప్పడానికిగాను తగువాదనలు చేయడం లేదని ఆయన అన్నారు.

ఉత్తమమైన రాజకీయ ప్రజాస్వామిక సమాజాన్ని స్థాపించడానికి నిర్బంధ పొదుపు పథకం సహకరిస్తుందని శ్రీ దేశాయి అన్నారు.

దేశంలోని 95 శాతం ప్రజలు ఏటా మూడునెల రూపాయలకు తక్కువ సంపాదిస్తున్నారు. ప్రజానీకంలోని 5 శాతం ప్రజలు ఇచ్చే సహకారంవల్ల అభ్యున్నతి సాధించబడదు. బయటి నుంచి దాన్ని తెచ్చుకున్నాగానీ, అది చిరకాలం కొనసాగజాలదు. అందుకే ఒక వ్యయకర్తన సమాజాన్ని నెలకొల్పవలసి ఉందని మొరార్జీ అన్నారు.

నిర్బంధ పొదుపు స్వచ్ఛంద పొదుపు

నిర్బంధ పొదుపు స్వచ్ఛంద పొదుపు మధ్య ఎట్టి సంఘర్షణ ఉండరాదని శ్రీ దేశాయి అన్నారు.

పొదుపు చేయనివారు చేయడానికి నిర్బంధ పొదుపు ఉద్దేశించబడింది. కొంత కష్టం కలగడం నిస్సందేహమే అయితే దాన్ని అంగీకరించక తప్పదు. దేశంయొక్క ఆర్థిక అభ్యున్నతికి కొత్త మార్గాలు అవలంబించవలసి ఉందన్నారు మొరార్జీ.

నిర్బంధ పొదుపు పథకాన్ని మరింత తీవ్రంగా ప్రచారం చేయాలని ఆయన అన్నారు.

1980 లోగా విశ్వవ్యాప్తంగా క్షామం సంభవం

వాషింగ్టన్, జూన్ 4

ప్రపంచ ఆహార సమస్యలను పరిష్కరించడానికి సత్వరమే చర్యలు గైకొనకపోతే 1980 లోగా తీవ్రమైన ఆహార కొరతే కాకుండా, క్షామము సంభవిస్తుందని ఆహారవ్యవసాయసంస్థ డైరెక్టర్ జనరల్ డా॥ బి.ఆర్. సేన్ నిన్న ఇక్కడ అన్నారు.

లాహోర్‌లో కర్ఫ్యూ

లాహోర్, జూన్ 4

ముస్లిం మతానికిచెందిన ఉభయ పక్షాలమధ్య జరిగిన సంఘర్షణలో 40 మంది గాయపడ్డారు. పోలీసు కాల్పులు జరిపినతర్వాత పరిస్థితి అదుపులోనికివచ్చింది. లాహోర్‌లో 24 గంటలపాటు కర్ఫ్యూ అమలుపరచబడింది.

ఈ సందర్భములో ఒక పోలీసు, 50 మంది గాయపడినట్లు తర్వాత అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది. ఐదుగురి కన్న ఎక్కువమందికలసి తిరగరాదన్న ఉత్తర్వు జారీచేయబడింది.

పాకిస్తాన్‌లో మైనారిటీగ్రూపులో ఉన్న షియాలు, మెజారిటీగ్రూపులో ఉన్న సున్నీలమధ్య గతంలో అనేక సార్లు సంఘర్షణలు జరిగినవి. ఆ సందర్భాలలో అనేకమంది చనిపోయారు కూడాను.

కాశ్మీర్-సమస్యను ఇండియా పాకిస్తాన్‌లే పరిష్కరించుకోవాలి

రావల్పిండి, జూన్ 4

కాశ్మీర్ సమస్యపై ఎట్టి అభిప్రాయాన్ని వెల్లడించడానికి ఆస్ట్రేలియా సహాయశాఖ మంత్రి అలాన్ ఫెయిర్ హాల్ నిరాకరించారు. ఇతరుల వ్యవహారంలో జోక్యం కల్గించుకొనడం మంచిది కాదన్నారు.

భారత దేశాన్ని పర్యటించిఫెయిర్ హాల్ నిన్న సాయంత్రం ఇక్కడికి వచ్చారు. కామన్ వెల్తులో రాజ్యమయిన ఆస్ట్రేలియా కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి కృషిచేయవలసిన తీసుకొనగలదా? అని ఒక విలేఖరి ప్రశ్నించగా ఒకళ్ళ సమస్యను మరొకరు పరిష్కరించడం ఎలా సాధ్యమన్నారు.

బియ్యం సేకరణ ధరల హెచ్చింపు కృషి ఫలించలేదు

రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి వివరణ

ఏలూరు, జూన్ 4

కేంద్రప్రభుత్వం ఈ సంవత్సరపు బియ్యం సేకరణ ధరలను 1959 ధరల బట్టి నిర్ణయించినదే కాని రాష్ట్రప్రభుత్వము కోరిన విధముగా సరసమైన ధరల ఏర్పరచలేదని ఆంధ్రప్రభుత్వ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ.బలరామిరెడ్డి ఇక్కడ తెలిపారు.

అత్యవసర పరిస్థితిదృష్ట్యా ఈ ధరల పెంచడం సాధ్యంకాదని కేంద్రప్రభుత్వం భావించిందని వీరన్నారు. రైతులు కొనుక్కునే అవసర వస్తువుల ధరలు పెరగాయని వ్యవసాయపు పెరగాయని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం విన్నవించినది; ఐనా ప్రయోజనం కలుగలేదని అన్నారు వీరు. వ్యవసాయ దారులకు తమఉత్పత్తులకు సరసమైనధరలు లభించడం లేదనేది నిజం. రాష్ట్రప్రభుత్వం ఈ విషయమై కృషిచేసిన ప్రయోజనం కాన్పించడంలేదు. ఆహార ధాన్యాల ధరలు పరోక్షంగా పెరిగినా పట్టణాల ప్రజలు ఆందోళనచేస్తారు. ఇట్టి ఆందోళనలకు ప్రభుత్వం లొంగిపోతున్నది అని వీరు అన్నారు. పరిస్థితులు ఈ విధముగానే కొనసాగిన వ్యవసాయ దారులు ఉత్పత్తిని హెచ్చించడానికి ఇచ్ఛగించక పోవచ్చును, ధరలుబాగా ఉంటేనే రైతులకు ప్రోత్సాహం లభిస్తుంది అని వ్యవసాయ మంత్రి తెలిపారు.

క్యూబా ప్రధాని కాస్ట్రో స్వదేశ పయనం

మాస్కో, జూన్ 4

క్యూబా ప్రధానమంత్రి కాస్ట్రో సోవియట్ యూనియన్‌లో వెలరోజుల పర్యటనను పూర్తి చేసుకొని నిన్న స్వదేశానికి బయలు దేరి వెళ్లారని టాస్ పేర్కొన్నది.

విమానాశ్రయంలో కాస్ట్రోకు కృశ్చేవ్, రష్యా రక్షణమంత్రి మాలినోవస్కీ వీడ్కోలు చెప్పారు.

నేడే "అంజుస్" మండలి సమావేశం

వెల్లింగ్టన్, జూన్ 4

రేపు ఇక్కడ ప్రారంభంకానున్న అంజస్ (ఆస్ట్రేలియా న్యూజిలాండ్ అమెరికా) మండలి సమావేశంలో చైనా దురాక్రమణ ఇండియాకు ముప్పు అన్నవిషయాన్ని చర్చించనున్నట్టు అమెరికా మంత్రి హారిమన్ నేడిక్కడ తెలిపారు.

ఈ అమెరికా ప్రతినిధి వర్గానికి హారిమెన్ నాయకత్వం వహిస్తున్నారు.

ఐక్యరాజ్య సమితిలో చైనా ప్రవేశాన్ని అమెరికా ఎందుకు గుర్తించడం లేదన్న ఒక విలేఖరి ప్రశ్నకుఇండియా టెలెట్ ప్రైతన దురాక్రమణ వల్ల కోరియాపై తాను చేసిన దాడి వల్లా సభ్యత్వపు షరతులను అమోదించడానికి చైనా సిద్ధంగా లేదని హారిమన్ అన్నారు.

చైనాను పరిగణిస్తే తన పొరుగు ప్రాంతాలపై మరికొంతదురాక్రమణ చేయడానికి దోహదం చేసినట్లు అవుతుందని ఆయన అన్నారు.

ప్రధాని నెహ్రూతో శ్రీ ప్రకాశ సమావేశం

డెహరాడూన్, జూన్ 4

మహారాష్ట్ర మాజీగవర్నర్ శ్రీ ప్రకాశ నిన్న ప్రధాని నెహ

ఆసియాదేశాలకు భారతదేశ సాంకేతిక సహాయం

దక్షిణ ఆసియా, ఆగ్నేయ ఆసియాలో సహకార ఆర్థికాభివృద్ధికిగాను నుద్దేశించబడిన కొలంబో పథకంకింద భారతదేశం ఆసియా దేశాలకు రూ 1.2 కోట్లకు మించి సాంకేతిక సహాయాన్ని అందజేసింది.

1950లో కొలంబో పథకం ప్రారంభించబడినప్పటినుంచీ భారతదేశం వేర్వేరు రంగాలలో శిక్షణ సంస్థలలో రెండువేలకు మించిసీట్లను సమకూర్చింది. బర్మా, సింహళం, ఇండోనీషియా, లావోస్, మలయా, మాల్దీవ్ దీవులు, నేపాల్, న్యూజీలాండ్, ఉత్తరబోర్నియో, పాకిస్తాన్, ఫిలిప్పైన్స్, సింగపూర్, సారవాక్, థాయ్‌లాండ్, వియట్‌నామ్, ఆస్ట్రేలియా, జపాన్, మొత్తం 17దేశాలు ఈసహాయాన్ని వినియోగించుకున్నాయి.

ఒక్క 1961-62 సంవత్సరంలోనే భారతదేశం, కొలంబో పథక సభ్యదేశాలకు 369శిక్షణ స్థానాలను సమకూర్చింది.

ఈదేశాలకు భారతదేశం యింతవరకు సామాన్యవిద్య, సివిల్, మెకానికల్, ఎలెక్ట్రికల్ ఇంజినీరింగ్, స్టాటిస్టిక్స్, ఫారెస్ట్రీ, ఫిషరీస్, సమాజాభివృద్ధి-సహకారం, సంఘసేవ, నీటి వనరుల అభివృద్ధి, వ్యవసాయం, వైద్యం, తత్సంబంధమైన యితర విషయాలు, శానిటేషన్, విద్యుచ్ఛక్తి-ఇంధనం అభివృద్ధి. రవాణా, వార్తా సౌకర్యాలు, ఇన్‌స్యూరెన్సు, బ్యాంకింగ్, ఛార్టర్డ్ ఎకౌంటెన్సీ, చేనేత వస్త్రాల ఉత్పత్తి మొదలైన అనేక అంశాలలో శిక్షణ సౌకర్యాలను కలిగించింది, ఆసియా దేశాలు ఈదేశములో శిక్షణాసౌకర్యాలను వినియోగించుకున్నాయి.

ఈదేశంలో వేర్వేరు అభివృద్ధి కార్యకలాపాలను అమలు పరచటానికి నిపుణుల సహాయం ఎక్కువగా అవసరమైవున్నప్పటికీ గూడా భారతదేశం, చాలా సందర్భాలలో, ఆసియా దేశాలకు సహాయం చేయటానికి భారతీయ నిపుణులను పంపింది. బర్మా, సింహళం, ఇండోనీషియా, మాల్దీవ్ దీవులు, మలయా, సింగపూర్, వియట్‌నామ్‌కు. మెకాంగ్ ప్రాజెక్టుకు యింతవరకు 52మంది నిపుణులను పంపింది. భారతీయ సహాయ కార్యక్రమంక్రింద నేపాల్‌కు పంపబడిన నిపుణులు దీనిలో చేర్చబడలేదు.

ఈసహాయాన్ని పొందే దేశాలలో ఇనుము, ఉక్కు, రైల్వేలు, ఎలెక్ట్రికల్ ఇంజినీరింగ్, సుగర్ టెక్నాలజీ, ట్రాక్టర్ ఇంజినీరింగ్ ఫారెస్ట్రీ, రోడ్ల పరిశోధన, లెదర్ టెక్నాలజీ, పెంచ్. టి. 2 విమాన వినియోగం, నిర్వహణ, సెరికల్చర్, పట్టణాలలో పాల సరఫరా యేర్పాటు, సన్నులు, బ్రాడ్‌కాస్టింగ్, బ్యాంకింగ్, ఇన్‌స్యూరెన్స్, కలప పరిశోధన, కొద్ది మొత్తాల ఆదాయం, లఘుపరిశ్రమల వంటి ప్రధాన రంగాలలో అభివృద్ధి కార్యకలాపాలలో సహాయం చేయటానికి నిపుణులను పంపటం జరిగింది.

మెకాంగ్ నది ప్రాజెక్టు

ఆసియా, దూరప్రాచ్యదేశాల ఆర్థికసహకార వ్యవస్థచే (ఎకాఫే) ఆరంభించబడిన మెకాంగ్‌నది అభివృద్ధి ప్రాజెక్టును అమలు పరచటంలో భారతదేశం గూడా పాల్గొంటున్నది. నీటి వనరులను పెంపొందించటం, వరదలను అరికట్టటం, జలవిద్యుచ్ఛక్తి, మెకాంగ్ నది, దాని ఉపనదులలో నౌకాయానం అభివృద్ధి పరచటానికి ఈ ప్రాజెక్టు నుద్దేశింపబడింది. దీని నిర్మాణం పూర్తయితే కంబోడియా, లావోస్, థాయ్‌లాండ్, వియట్‌నామ్ దేశాలలోని 170 లక్షల మంది ప్రజలు దీనివలన లాభం పొందగలరు.

ఈప్రాజెక్టుకు భారతదేశం సాంకేతిక, ఆర్థిక సహాయాలు రెంటినీ అందించింది. భారతదేశపు కేంద్రజల, విద్యుత్ సంఘానికి అధ్యక్షుడుగా యిదివరకు పనిచేసిన శ్రీ కన్వార్ సెయిన్, ఏడునుంచి సభ్యులుగల "ఎకాఫే" జట్టుకు అధ్యక్షత వహించారు. ఈ మెకాంగ్ ప్రాజెక్టు సాంకేతికంగా ఎంతవరకు పీలయ్యేదీ ఈ జట్టు పరిశీలించింది. 1961 మార్చిలో న్యూఢిల్లీలో జరిగిన "ఎకాఫే" సమావేశంలో భారతదేశ అధ్యక్షుడు ఈప్రాజెక్టుకు రూ 12.5 లక్షల వరకు ఈదేశం సహాయం చేస్తుందని ప్రకటించారు. ఈ ప్రాజెక్టుకుగాను డ్రాయింగ్ పరికరాలు, గణితశాస్త్ర సంబంధ పరికరాలను సమకూర్చటానికి తోడుత్రీనికి 5మంది నిపుణులను గూడా భారతదేశం పంపింది.

నేపాల్‌కు సహాయం

తన పొరుగు దేశమైన నేపాల్‌కు భారతదేశం ఆర్థికంగాను, సాంకేతికంగాను గరిష్ట ప్రమాణానికి సహాయం చేయటానికి ప్రయత్నించింది. నేపాల్‌కు భారతదేశం యింతవరకు రూ 25కోట్ల దాకా సహాయం చేసింది. త్రిభువన్ రాజ్‌పథ్, త్రిశూలి హైడ్రో-ఎలెక్ట్రికల్ ప్రాజెక్టు, పటాన్ వద్ద పారిశ్రామిక ఎస్టేటు నిర్మాణం, మొదలైనట్టి ముఖ్యమైన ప్రాజెక్టుల కొరకు ఈ డబ్బు వినియోగించబడింది.

1961-62 అంతానికి నేపాల్ ప్రభుత్వం నీటిపారుదల, గృహనిర్మాణం, విద్య, గ్రామాభివృద్ధి వంటి వేర్వేరు రంగాలలో 240 మందికి మించి నిపుణులు యితర సాంకేతిక సిబ్బందియొక్క సహాయాన్ని పొందుతున్నది.

నౌకాదళంలో వైమానిక విభాగం

నౌకాదళంలో వైమానిక విభాగం ఏర్పడి సరిగా పదేళ్ళయింది. ఈ పదేళ్ళలోనూ యీ విభాగాన్ని క్రమానుగతంగా అభివృద్ధి చేయడానికి అనేక చర్యలు తీసుకున్నారు.

వాటిలో మొదటిది న్యూఢిల్లీలోని నౌకాదళ ప్రధాన కార్యాలయంలో నౌకాదళ విమాన బలైక్టరేటును ఏర్పరచడం, ప్రత్యేకంగా ఎంచుకున్న నౌకాదళోద్యోగులకు విమాన చోదకులుగానూ, పరిశీలకులుగానూ, తర్ఫీదు యివ్వడమూను.

ఆ రోజుల్లో మనదేశంలో యీ శిక్షణ సౌకర్యాలు లేనందున, శిక్షణకై, యీ నౌకాదళోద్యోగులను బ్రిటను పంపవలసివచ్చింది.

ఆ తరువాత 1953 మే నెలలో కొచ్చిన్ తీరంలో ఐ.ఎన్.ఎస్ గరుడ: నౌకలో యీ శిక్షణ సౌకర్యాలను కల్పించారు.

హాంపైర్ విమానాల రాకతో నౌకాదళ వైమానిక బలంలో జెట్‌యుగం ఆరంభమయింది. ఈ జెట్ విమానాలను నడపడంలో సిబ్బందికి తర్ఫీదు యిచ్చేందుకుగాను కోయంబత్తూరుకు సమీపాన సూలూరు వద్దగల వైమానిక దళ విమానాశ్రయాన్ని స్వాధీనపరుచుకున్నారు. 1961 సెప్టెంబరులో ఐ.ఎన్.ఎస్. "హంస" పని ప్రారంభించింది.

1957 లో భారత నౌకాదళములో విమానవాహక నౌక ఐ.ఎన్.ఎస్. "విక్రాంత్" జేరడం భారత నౌకాదళాభివృద్ధి కృషిలో మరో మైలురాయి. అప్పటి నుంచి వైమానిక శిక్షణ ముమ్మరంగా సాగుతోంది.

దాబోలిం విమానాశ్రయం పూర్తిగావడంతో, నౌకాదళ వైమానిక విభాగానికి త్వరలోనే గోవాలో అన్ని హంగులూ గల మరో వైమానిక కేంద్రం ఏర్పడుతుంది.

ద్వితీయ రక్షణ శ్రేణి

ప్రపంచంలో ఏదేశమూ కూడా సర్వదా పెద్దసైన్యాన్ని భరింపజాలదు. అందువల్ల అవసర సమయాల్లో ఆదుకునేందుకుగాను ద్వితీయ రక్షణ శ్రేణిని ఏర్పాటు చేసుకోవడం అవసరం.

అట్టి రిజర్వు సైన్యాన్ని ప్రాంతీయ సైనికదళమని వ్యవహరిస్తున్నారు. అది చాలకు, ప్రాతిపదిక సైనిక శిక్షణ పొంది క్రమశిక్షణగల సభ్యులతో కూడిన తృతీయ రక్షణ శ్రేణి కూడా అవసరమే. దేశంలో ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాలలో పీలైనంత హెచ్చుమంది పౌరులకు యీ విధమైన ప్రాతిపదిక సైనిక శిక్షణ గరపడం చాలా అవసరం. ఈ దళాన్ని లోక్ సహాయక సేనలని వ్యవహరిస్తున్నాదు.

1955 మేనెలలో యీ పథకం ప్రారంభించబడింది. డ్రిల్లు, వ్యాయామ శిక్షణ, రైఫిల్ శిక్షణ, ప్రథమ చికిత్స, పారిశుద్ధ్యరక్షణ, విద్యాబోధన యీ శిక్షణలో భాగాలు. దేశవ్యాప్తంగా, ముఖ్యముగా సరిహద్దు రాష్ట్రాలలో పౌరులకు సైనికశిక్షణ గరిపేందుకు అనేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు.

క్షతగాత్ర సైనికులకు ప్రాణ భిక్ష

భారత దేశంపై చైనా దాడి జరుపుతున్నప్పుడేగాక, చైనా ఏకపక్ష యుద్ధ విరమణ ప్రతిపాదనలు ప్రకటించడానికి ముందూ, తరువాతకూడా హెలికాప్టర్లు ఎన్నో సహాయ కార్యక్రమాలను నిర్వహించాయి.

చైనా దురాక్రమణ ప్రారంభము కాకపూర్వం దుర్గమ ప్రాంతాలలో మారుమూల గస్తీ కేంద్రాలలో చిక్కుకున్న వ్యాధిగ్రస్తులైన సాయుధదళ సిబ్బందినీ, దుర్గమ ప్రాంతాలలో చికిత్సా సౌకర్యాలు లేకుండా వున్న పౌరులనూ, ముఖ్యంగా బాలలనూ, స్త్రీలనూ హెలికాప్టర్లు ఆసుపత్రులకు చేరవేసేవి. హెలికాప్టర్లే లేకుండావుంటే, ఆఆర్తులకు వైద్య సహాయం అందేది కాదు. వారికి చావు తప్పేదికాదు.

హెలికాప్టర్లు నిర్వహిస్తున్న యిట్టి యీ సహాయ కార్యక్రమాలు సర్వజన విదితమే. కాని యీమధ్య చైనీయులు విడుదల చేసిన వ్యాధిగ్రస్తులైన క్షతగాత్రులైన యుద్ధఖైదీలను పర్వత ప్రాంతాలలోంచి దేశంలో ఆసుపత్రులకు చేరవేయడంలో హెలికాప్టర్లు నిర్వహించిన పాత్రను గురించి చాలామందికి తెలియదు.

ప్రతికూల వాతావరణంలో ఎంతోసాహసోపేతంగా హెలికాప్టర్ల చోదకులు హెలికాప్టర్లను నడిపి సహాయార్థులను అనుపమ సేవచేశారు.

ఈశాన్య సరిహద్దు ఏజెన్సీ ప్రాంతంలో తవాంగ్‌కు సమీపాన సర్వతప్రాంతంలో వాతావరణం అనుకూలముగాలేనప్పుడుకూడ హెలికాప్టరు యిలాగే ప్రయాణం చేయవలసివచ్చింది. 15 వేల అడుగుల ఎత్తైన బుమ్లాపర్వత హెలికాప్టరు దిగడానికిచోటు చాలీచాలకుండావున్న ప్రదేశంలో అది వాలింది.

మే 5వ తేదీన చైనీయులు విడుదలచేసిన వ్యాధిగ్రస్తులూ, క్షతగాత్రులూ అయిన యుద్ధఖైదీలను ఎక్కించుకుని ఆ హెలికాప్టరు క్షణాల్లో వారిని దగ్గరలో వున్న ఆసుపత్రికి చేరవేసింది.

హెలికాప్టరే లేకపోతే, నడుం వరకూ మంచుకురిసే ఆపర్వత ప్రాంతంలో 15మైళ్ళ దూరంలో ఆసుపత్రివరకూ వెళ్ళగలిగి వుండేవారు కాదు. చాలామంది ప్రాణాలు కోల్పోయేవారు.



బ్రిటన్‌లో తయారయిన హోవరు ట్రక్కు క్రిమిసంహారకాలు చల్లడంలో ప్రదర్శనల ఇచ్చినది.

భారతచైనాసరిహద్దు: తూర్పురంగం

ఇతర రంగాలలోవలెనే తూర్పు రంగంలో కూడా భారత-చైనా సరిహద్దు సంప్రదాయ సిద్ధమైనది. పందులలో నిర్దేశించబడింది. సరిహద్దువరకూ భారత ప్రభుత్వ పాలన చెలాయించబడుతూ వుండడంతో అది ధ్రువీకృతమయింది.

తూర్పు రంగంలో యీ సరిహద్దు రేఖ నిడివి 650 మైళ్ళు. భారత ఈశాన్య సరిహద్దు ఏజెన్సీ ప్రాంతానికీ, టిబెటుకూ మధ్యగావుంది యీ రేఖ.

సరిహద్దు రేఖపై వివాదంలో భారతీయ వాదమే సరియైనదనీ, అది యిదివరకే గుర్తించబడిందనీ డాక్టర్ గోపాలాచారి యీ వ్యాసంలో సాక్ష్యాధారాలతో నిరూపించారు.

తూర్పురంగంలో భారత-చైనా సరిహద్దురేఖ అస్సాంలో తళాశాన్య సరిహద్దు ఏజెన్సీ ప్రాంతానికీ, చైనాలో టిబెట్ ప్రాంతానికీ మధ్యగావుంది.

ఇది సంప్రదాయసిద్ధమైన సరిహద్దు. ఉన్నత పర్వతసానువుల మీదుగా పెడుతున్న యీ సరిహద్దు రేఖ నిడివి 650 మైళ్ళు.

సర్ హెన్రీ మెక్ మోహన్ పేరిట యీ సరిహద్దు రేఖను మెక్ మోహన్ రేఖగా వ్యవహరిస్తున్నారు. 1913-14లో ఇండియా, టిబెట్, చైనాల ప్రతినిధులు ఏర్పాటుచేసుకున్న త్రైపాక్షిక సిమ్లా సమావేశంలో ఆయన అప్పటి భారత ప్రభుత్వం తరఫున బ్రిటిషు ప్రతినిధిగా పాల్గొన్నారు. ఆ సమావేశంలోనే యీ సరిహద్దును లాంఛనముగా ఆమోదించడం జరిగింది.

ఇప్పుడు నేఫాగా వ్యవహరించబడుతున్న ప్రాంతం విస్తీర్ణం సుమారు 31 వేల చదరపుమైళ్లు. ఆ ప్రాంతంలో మోంపాలూ, అకాస్‌లూ, దఫ్లాలూ, మీరీలూ, అబోర్లూ, మిష్మీలూ అనే వివిధ వర్గాల ఆదిమవాసులు నివసిస్తున్నారు. వీరికి టిబెటన్లకి సంబంధ మేమీలేదు, టిబెటన్లు వీరిని లాపాలని పిలుస్తారు.

ఇండియా, చైనాల మధ్య హిమాలయ పర్వతశ్రేణి (దానినే ఇప్పుడు మెక్ మోహన్ రేఖ అని వ్యవహరిస్తున్నారు.) సంప్రదాయ సిద్ధమైన సరిహద్దు అని నిరూపించడానికి విస్తృతమైన సాక్ష్యముంది.

ప్రాచీన హిందూ రాజ్యం కామరూపకు హిమాలయ పర్వతాలే సరిహద్దు. 13వ శతాబ్దంలో అహోం రాజులు కామరూపను జయించిన తర్వాత దానికి అస్సామని పేరు వచ్చింది. కామరూప రాజ్యానికి హిమాలయాలు సరిహద్దు అని ఆనాటి గ్రంథాలలో పేర్కొనబడింది. మూడవ శతాబ్దంలో విరచితమైన విష్ణు పురాణంలో కామరూప రాజ్యం వర్ణనవుంది. 7వ శతాబ్దంలో హ్యూయాన్‌సాంగ్ ఆ ప్రాంతంలో పర్యటించి తన రచనలలో యీ సరిహద్దును గురించి పేర్కొన్నారు. కామరూప ఉత్తర సరిహద్దులు హిమాలయాలని 8వ శతాబ్దపు యోగిని పురాణంలో వుంది.

17వ శతాబ్దంలో వెలువడిన "అస్సాంలోయ రాజకీయ భూగోళం" అన్న పుస్తకంలో ఆకాలు, దఫ్లాలు, బూటిగాలు అహోం రాజులకు కప్పం చెల్లించే సామంతులని పేర్కొనబడింది.

ఒప్పందంలో యీ విషయం పేర్కొనబడింది. ఆ ఒప్పందానికి జతపర్చిన పటంలోకూడా యీ సరిహద్దు రేఖ స్పష్టంగా చూపబడింది.

ఆ రేఖను టిబెట్ ప్రభుత్వం కూడా ఆమోదించిందని టిబెట్ ప్రతినిధి బ్రిటిష్ ప్రతినిధికి ఒక లేఖ వ్రాస్తూ పేర్కొన్నారు.

మెక్ మోహన్ రేఖను చైనీయులకు తెలియకుండా బ్రిటిష్, టిబెట్ ప్రతినిధులు మాత్రమే నిర్దేశించినది కాదు. ఈ రేఖను ఆమోదించేందుకు జరిగిన సమావేశంలో చైనా ప్రతినిధి కూడా వున్నారు. ఒప్పందానికి జతపర్చిన పటంపై ముసాయిదాపై ఇండియా, టిబెట్, చైనాల ప్రతినిధులు సంతకాలు చేశారు.

టిబెట్ అధికారం

1912 మార్చిలో ఇండియా, టిబెట్ల మధ్య కుదిరిన ఒప్పందానికి చైనీయుల ఆమోదం అవసరం లేదు. సంధులు చేసుకొనే అధికారం టిబెట్‌కుంది. గతంలో టిబెట్ అనేక సంధులు చేసుకుంది. అవి అనేక దశాబ్దాలపాటు అమలులో వున్నాయి.

లడఖ్, కాశ్మీరులతో 1842లో టిబెట్ కుదుర్చుకున్న సంధి పట్టిమాన టిబెట్ సరిహద్దులను ధ్రువపరిచింది. వ్యాపార సంబంధాలను క్రమబద్ధం చేసింది. ఇటీవలివరకూ ఆసంధి అమలులో వుంది. అలాగే 1856నాటి నేపాలు-టిబెట్ సంధి కూడా నూరేళ్ళపాటు అమలులో వుంది.

వీటినిబట్టి మెక్ మోహన్ రేఖకు సంధి ద్వారా బలం చేకూరిందనీ, అందువల్ల అది చట్ట బద్ధమైందనీ స్పష్టమవుతోంది.

భారత పాలన

మెక్ మోహన్ రేఖ పరకూ అది వాస ప్రాంతమంతా మొదట్లో అహోం రాజుల పాలనక్రింద, ఆ తరువాత బ్రిటిష్ పాలనక్రింద వుంది. అహోం రాజులకు ఆదివాసులతో విస్తృతమైన సంబంధాలుండేవి! ఆదివాసులపై వారు సార్వభౌమాధికారం చెలాయించేవారు.

బ్రిటిష్ కాలంలో యీ ఆదివాస ప్రాంతాలను పరిసర జిల్లాల డెప్యూటీ కమీషనర్ల లేదా రాజకీయ ప్రతినిధుల పాలనకింద వుంచారు. ఈ అధికారులు ఆ ప్రాంతాలలో శాంతిభద్రతలను కాపాడేవారు. సరిహద్దు ప్రాంతాల వార్షిక నివేదికలలో అధికారుల కార్యకలాపాలూ, వారు ఏవిధంగాపాలన సాగించింది వివరంగా పేర్కొనబడింది.

దేశంలో యితర ప్రాంతాలలో జనాభా లెక్కలు సేకరించేటప్పుడు అదివాస ప్రాంతాలలో కూడా జనసంఖ్యను గణించడానికి కృషి జరిగేది.

1912లోఆదివాస ప్రాంతాలను 3 విభాగాలుగా విభజించారు. 1919లో వాటిని 2 విభాగాలుగా పునర్విభజించారు. 1935లో వాటిని మినహాయింపు ప్రాంతాలుగా పేర్కొని వాటి పాలన బాధ్యతను గవర్నరుకు అప్పగించారు. రాజ్యాంగము ప్రకారము ఇప్పుడు అవి అస్సాంలో భాగమైనా భారత,విదేశాంగ మంత్రిత్వశాఖ ఆధ్వర్యముక్రింద వాటిపాలన సాగుతోంది. రాష్ట్రపతి ప్రతినిధిగా అస్సాం గవర్నరు వాటిపాలన బాధ్యతను నిర్వహిస్తున్నారు. ప్రధాన కార్యనిర్వాహక ఉద్యోగిగా అక్కడ ఒక కమీషనరును నియమించారు. ఆయన కార్యాలయము షిల్లాంగ్‌లో వుంది. ఆ ప్రాంతాన్ని యిప్పుడు 5 సరిహద్దు డివిజన్లుగా విభజించారు. ప్రతిడివిజనును సబ్‌డివిజన్లుగాను, ప్రతీ సబ్‌డివిజనును మండలాలుగా నూ విభజించారు.

ఆదివాసులు నివసించే యీ ప్రాంతమంతా భారతదేశంలో భాగమేనని అనేక అధికారిక భారత పటాలలో చూపబడింది.

నేఫా అంతా టిబెట్లో భాగమని చైనా అంటోంది. కాని వారు అందుకు సాక్ష్యాలు చూపలేకపోతున్నారు. అందులో 10వ వంతు ప్రాంతానికి మాత్రమే వలసవచ్చింది. 1711-17 సంవత్సరాలమధ్య వెలువడ్డాయి. 1825 నవంబరులో పెకింగు విశ్వవిద్యాలయం చింగ్ రాజుల కాలంనాటి అంటే 1911కి పూర్వంనాటి చైనా సామ్రాజ్యాన్ని చూపే పటాన్ని ప్రచురించింది. అందులో భారత, చైనాదేశాల సరిహద్దు హిమాలయ పర్వతశ్రేణిగుండా వెడుతోందని చూపబడింది.

మెక్ మోహన్ రేఖకు టిబెట్ ఆమోదం

1914మార్చి 24,25 తేదీలలో భారత టిబెట్ దేశాల ప్రతినిధులు సింలాలో సమావేశమై కుదుర్చుకున్న ఒప్పందముక్రింద ఇండియా, టిబెట్లమధ్య సంప్రదాయ సిద్ధమైన సరిహద్దు స్థిరపరచబడింది. 1914 జులైనాటి భారత, టిబెట్ల ఒప్పందంలో యీ విషయం పేర్కొనబడింది. ఆ ఒప్పందానికి జతపర్చిన పటంలోకూడా యీ సరిహద్దు రేఖ స్పష్టంగా చూపబడింది.

ఆ రేఖను టిబెట్ ప్రభుత్వం కూడా ఆమోదించిందని టిబెట్ ప్రతినిధి బ్రిటిష్ ప్రతినిధికి ఒక లేఖ వ్రాస్తూ పేర్కొన్నారు.

మెక్ మోహన్ రేఖను చైనీయులకు తెలియకుండా బ్రిటిష్, టిబెట్ ప్రతినిధులు మాత్రమే నిర్దేశించినది కాదు. ఈ రేఖను ఆమోదించేందుకు జరిగిన సమావేశంలో చైనా ప్రతినిధి కూడా వున్నారు. ఒప్పందానికి జతపర్చిన పటంపై ముసాయిదాపై ఇండియా, టిబెట్, చైనాల ప్రతినిధులు సంతకాలు చేశారు.

టిబెట్ అధికారం

1912 మార్చిలో ఇండియా, టిబెట్ల మధ్య కుదిరిన ఒప్పందానికి చైనీయుల ఆమోదం అవసరం లేదు. సంధులు చేసుకొనే అధికారం టిబెట్‌కుంది. గతంలో టిబెట్ అనేక సంధులు చేసుకుంది. అవి అనేక దశాబ్దాలపాటు అమలులో వున్నాయి.

లడఖ్, కాశ్మీరులతో 1842లో టిబెట్ కుదుర్చుకున్న సంధి పట్టిమాన టిబెట్ సరిహద్దులను ధ్రువపరిచింది. వ్యాపార సంబంధాలను క్రమబద్ధం చేసింది. ఇటీవలివరకూ ఆసంధి అమలులో వుంది. అలాగే 1856నాటి నేపాలు-టిబెట్ సంధి కూడా నూరేళ్ళపాటు అమలులో వుంది.

వీటినిబట్టి మెక్ మోహన్ రేఖకు సంధి ద్వారా బలం చేకూరిందనీ, అందువల్ల అది చట్ట బద్ధమైందనీ స్పష్టమవుతోంది.

భారత పాలన

మెక్ మోహన్ రేఖ పరకూ అది వాస ప్రాంతమంతా మొదట్లో అహోం రాజుల పాలనక్రింద, ఆ తరువాత బ్రిటిష్ పాలనక్రింద వుంది. అహోం రాజులకు ఆదివాసులతో విస్తృతమైన సంబంధాలుండేవి! ఆదివాసులపై వారు సార్వభౌమాధికారం చెలాయించేవారు.

బ్రిటిష్ కాలంలో యీ ఆదివాస ప్రాంతాలను పరిసర జిల్లాల డెప్యూటీ కమీషనర్ల లేదా రాజకీయ ప్రతినిధుల పాలనకింద వుంచారు. ఈ అధికారులు ఆ ప్రాంతాలలో శాంతిభద్రతలను కాపాడేవారు. సరిహద్దు ప్రాంతాల వార్షిక నివేదికలలో అధికారుల కార్యకలాపాలూ, వారు ఏవిధంగాపాలన సాగించింది వివరంగా పేర్కొనబడింది.

దేశంలో యితర ప్రాంతాలలో జనాభా లెక్కలు సేకరించేటప్పుడు అదివాస ప్రాంతాలలో కూడా జనసంఖ్యను గణించడానికి కృషి జరిగేది.

1912లోఆదివాస ప్రాంతాలను 3 విభాగాలుగా విభజించారు. 1919లో వాటిని 2 విభాగాలుగా పునర్విభజించారు. 1935లో వాటిని మినహాయింపు ప్రాంతాలుగా పేర్కొని వాటి పాలన బాధ్యతను గవర్నరుకు అప్పగించారు. రాజ్యాంగము ప్రకారము ఇప్పుడు అవి అస్సాంలో భాగమైనా భారత,విదేశాంగ మంత్రిత్వశాఖ ఆధ్వర్యముక్రింద వాటిపాలన సాగుతోంది. రాష్ట్రపతి ప్రతినిధిగా అస్సాం గవర్నరు వాటిపాలన బాధ్యతను నిర్వహిస్తున్నారు. ప్రధాన కార్యనిర్వాహక ఉద్యోగిగా అక్కడ ఒక కమీషనరును నియమించారు. ఆయన కార్యాలయము షిల్లాంగ్‌లో వుంది. ఆ ప్రాంతాన్ని యిప్పుడు 5 సరిహద్దు డివిజన్లుగా విభజించారు. ప్రతిడివిజనును సబ్‌డివిజన్లుగాను, ప్రతీ సబ్‌డివిజనును మండలాలుగా నూ విభజించారు.

ఆదివాసులు నివసించే యీ ప్రాంతమంతా భారతదేశంలో భాగమేనని అనేక అధికారిక భారత పటాలలో చూపబడింది.

నేఫా అంతా టిబెట్లో భాగమని చైనా అంటోంది. కాని వారు అందుకు సాక్ష్యాలు చూపలేకపోతున్నారు. అందులో 10వ వంతు ప్రాంతానికి మాత్రమే వారికి గుడ్డి సాక్ష్యాలు దొరికాయి. దలైలామా మతాధికారం చెలాయించేవాడని వారి వాదం కాని మతాధికారం రాజకీయాధికారం కాదుగదా!

మెక్ మోహన్ రేఖ బర్మావరకు విస్తరించింది. 1914 లో సిమ్లా సమావేశం ఈశాన్య సరిహద్దును గురించి ఇండియా, టిబెట్లు ఒప్పందం కుదుర్చుకున్నప్పుడు బర్మా ఇండియాలో భాగం. బర్మాతో సరిహద్దు వివాదం సందర్భంలో చైనీయులు ఎట్టి సంకోచమూ లేకుండా మెక్ మోహన్ రేఖను గుర్తించారు. అది సంప్రదాయ సిద్ధమైన రేఖ అని అంగీకరించారు. కాని భారతదేశం విషయంలో మాత్రం అదే రేఖను చట్టవిరుద్ధమైనదనీ, సామ్రాజ్యవాదులు రుద్దిన రేఖ అని వాదంటున్నారు.

మెక్ మోహన్ రేఖను రెండు ప్రాంతాలలో మరింత ఉత్తరానికి చూపి టిబెట్ ప్రాంతాన్ని ఇండియా కాజేసిందని చైనీయుల అభియోగం. ఈ అభియోగానికి ఎంత మాత్రమూ ఆధారంలేదు. ఈ రెండు చోట్లా యీ రేఖ ఉన్నత పర్వతానువులపై పోతోంది.

తూర్పురంగంలో ఇండియా, చైనా సరిహద్దు సంప్రదాయసిద్ధమైన ఇండియా, టిబెట్ సరిహద్దేనని దీనినిబట్టి స్పష్టమవుతోంది. అంతేకాదు సంధిద్వారా అది ప్రామాణికమైంది. ఆ రేఖవరకూ భారత పాలన విస్తృతమవడంతో అది మరింత ధ్రువపడింది. కాని చైనీయులు తమ వాదానికి సాక్ష్యాలే చూపలేకపోయారు. వారు సాక్ష్యం చూపగలిగిన కొన్ని ప్రాంతాలూ కూడా తమకే చెందినవని నిర్ధారణగా చూపలేకపోయారు. వారి వాదనలో పసలేదు వారి వాదనలో అన్నీ పైరు ధ్యాలే.

(ఆకాశవాణి సౌజన్యంతో)

వింతలు: విశేషాలు

వ్యక్తిగత సహాయం

ఇరవయి నాలుగేళ్ళ జర్మన్ కర్షకయువకుడు వెస్టుఫేలియా రాష్ట్రంలోని బడోటా నగరంనుంచి, మనదేశం వచ్చి ఒక సంవత్సరం పాటు మన కర్షకులకి ఆధునిక వ్యవసాయ యాంత్రిక పరికరాలు ఉపయోగించడంలో శిక్షణ యిచ్చాడు.

అతనిపేరు హోహాన్సిన్ గ్రిట్టర్. ఇతనివంటి ఆదర్శ పూరితులైన 73 గురు కర్షకులు మనకి సహాయం చేయడం కోసం మనదేశం వచ్చారు. వీరంతా అభివృద్ధి పొందుతున్న దేశాలకి సహాయం చేయడంకోసం ఏర్పడ్డ సంస్థ మిజరార్ ఆధ్వర్యం క్రింద మనదేశం వచ్చారు.

స్వయం సహాయం చేసుకుంటున్న వారికి ప్రోత్సాహం యివ్వడం వీరి లక్ష్యం. వీరిలో గ్రిట్టర్ చరిత్ర చెప్పుకుంటే మనకి వారికిగల ఆశయాలు అర్థమవుతాయి. గ్రిట్టర్ తల్లిదండ్రులకి 150 ఎకరాల పొలం ఉంది.

వారిపొలం వారు సాగుచేసుకోడానికి కుటుంబం అంతా పాటుపడతారు. అయినా అతడు అభివృద్ధి పొందుతున్న దేశాలగురించి ముఖ్యంగా భారతదేశం గురించి విన్నప్పుడు మన దేశం వచ్చి మనకి సహాయం చేయాలని నిశ్చయించుకున్నాడు.

తానుకూడా చేయగల సహాయం చేయాలని సంకల్పించుకున్నాడు. తన అభిప్రాయం తల్లిదండ్రులకి తెలియచేశాడు. వారికి యితడు లేకపోవడం వల్ల అదనపు శ్రమ.

అయినా వారు కూడా సంతోషించారు. మిజరార్ అన్న సహాయ సంస్థ ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా దేశాలకి ఉత్సాహవంతులైన కర్షక యువకులని వాలంటీర్లుగా పంపుతోందని తెలియగానే అతడు వాలంటీరుగా పేరు యిచ్చాడు.

ఈవాలంటీర్లందరికీ నాలుగు నెలల పాటు కలోన్ నగరంలో శిక్షణ యిచ్చారు.

వీనిలో ఇంగ్లీషు, ఫ్రెంచి భాషలు బోధించడమే కాక చరిత్ర, భూగోళం మతం, మొదలయిన విషయాలుకూడా బోధించారు. కొంతకాలం పాటు లండన్‌లో ఒక ఇంగ్లీషు కుటుంబంతో పాటు ఉండి ఇంగ్లీషు నేర్చుకొని బొంబాయి చేరుకున్నాడు.

అక్కడినుంచి అతనిని ఇండోరులో ఉన్న ఒక వ్యవసాయ క్షేత్రానికి పంపారు,

ఈ సిర్‌పూర్ క్షేత్రాన్ని మిషనరీలు కొందరు ఏర్పాటుచేశారు. అందుచేత అక్కడ యితను వెళ్ళేసరికే 50 టాక్స్‌పవరు ట్రాక్టరు యాంత్రిక నాగళ్లు నీటిపంపులు, ఒక లేక్ యంత్రం మొదలయినవన్నీ ఉన్నాయి.

గ్రిట్టరుకి హిందీ రాకపోవడంచేత మొదట కొంత ఇబ్బంది కల్గింది కాని త్వరలోనే అతడు హిందీ నేర్చుకున్నాడు. అతడక్కడ రోజూ ఉదయం ఆరుమొదలు సాయంత్రం ఆరువరకూ ఎండఅనక, వాన అనక పని చేయవల్సి వచ్చేది.

రోజూ సాయంత్రం మర్నాడు జేయవల్సినపనినినిర్ణయించుకునేవారు. వారావిధంగా కష్టపడి ఎడారి భూములతో వరి, పత్తి, వేరుసెనగ, జొన్నలు, గోధుమ పండించి, భారతీయ కర్షకులకి ఆధునిక యంత్రాల వినియోగంలో శిక్షణ యిచ్చారు.

హైద్రాబాద్ పాలిటెక్నిక్

రామంతపూర్ - హైద్రాబాద్-13.

దిగువ నుదాహరించిన పనులలో నియామకమునకు యోగ్యులైన అభ్యర్థులనుండి దరఖాస్తులు 15-6-1963 వరకు ప్రిన్సిపాల్‌కు అందునట్లుగా పంపవలెను.

1. సైన్సు అసిస్టెంట్ లెక్చరర్ : గ్రేడు రు. 260-500 మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారము అలవెన్సులు.
2. మెకానికల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లెక్చరర్ : గ్రేడు రు. 260-500 మరియు " "
3. వర్క్‌షాప్ సూపరింటెండెంట్ : గ్రేడు రు. 350-850 మరియు " "
4. స్మిత్ ఇన్‌స్ట్రక్టర్ : గ్రేడు రు. 80-135 మరియు " "

దిగువ నుదాహరించిన యోగ్యతలుగల అభ్యర్థులే దరఖాస్తు పెట్టవలెను.

1. సైన్సు అసిస్టెంట్ లెక్చరర్ : ఫిజిక్స్ లేక కెమిస్ట్రీ పనయిన సబ్జెక్టుతో

గోలకొండ గ్రంథాలయమలు

నుడి-నానుడి

రచన: తిరుమల రామచంద్ర. విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-4 వారి ప్రచురణ. 168 పేజీలు, వెల 3 రూపాయలు.

అర్థాలకూ పదాలకూ సంబంధం లేకుండా వాడుకలో నిల్చిపోయిన అనేక-అచ్చ తెనుగు పదాలు సాధారణంగా చూస్తూంటాం. ఏమిటి? ఈపదానికి ఈ అర్థం ఎలా వచ్చిందా అని క్షణంసేపు ఆలోచించుకోడం కూడా కద్దు. అసలు ఫలానా పదానికి ఫలానా అర్థం స్థిరపడడం ఎలా జరిగింది, ఒక భావ ప్రకటనకు ఒక పదాన్ని ప్రప్రథమంలో ఎలా సృష్టించారు అన్న జిజ్ఞాస కూడా అప్పుడప్పుడు జాగరుగుతూ ఉండవచ్చు. ఈ జిజ్ఞాసను పొడిగించి, భాషా సంప్రదాయాలను జాతి మర్యాదలు అలవాట్లను భిన్నసన్నిహిత భాషాస్వరూప స్వభావాలనూ పరిశీలిస్తూ అనేక పదాల పుట్టుపూర్వాలను ఈ గ్రంథంలో శ్రీ తిరుమల రామచంద్ర లఘువ్యాసాలుగా అందజేశారు. పదాల పుట్టుపూర్వాల నిర్ధారణలో ఔచిత్య పూర్వకమైన ఊహాధార ఎక్కువ పని చేసింది. ఈ పదార్థ స్వరూప నిర్వచన మార్గంలో శ్రీ రామచంద్ర అనేక నూత్న విషయాలను పఠితలకు పరిచయం చేస్తారు. ఇది పండితస్థాయిలో సాగిన పరిశోధన గ్రంథమనిపించకపోయినా జర్నలిజం స్థాయిలో సాగిన పరిశోధనల కూడికే. పాండిత్యం ఆధారంగా పరిశోధనా దృష్టితో పాఠక జన రంజకంగా లఘువ్యాస సంపుటి అయిన యీ గ్రంథం భాషాజిజ్ఞాసువులకు చదివింపతగినదీ అయి కూడా.

పిల్లల మనస్తత్వశాస్త్రం

రచన: ధూర్జటి సుబ్బారావు ఎం. ఏ: బి. ఇడి. ఇది విశాలాంధ్ర ప్రచురణాలయం వారి ప్రచురణమే. 172 పేజీలు, వెల 2-50.

పిల్లల మనస్తత్వశాస్త్రావశ్యకత ఎన్నడూ లేనంతగ యీనాడు సమాజానికుంది. పిల్లలలోవిచిత్రాభిరుచులూ క్రమవ్యతిరేక ప్రవర్తనాధోరణులు, అసహజ విద్యావైఖరులు పెచ్చుమీరిపోతున్న నేటి సమాజంలో పిల్లల పెంపకం ఒక గురుతర బాధ్యతావహకార్యక్రమంగా పరిణమిస్తున్నది. బహుకార్యవ్యాపృతివల్ల తల్లిదండ్రులు కూడా పిల్లలపట్ల అనేకలోపాలకు కారణభూతు న్నారు కూడా. సంక్లిష్ట సమాజంలో భావితరం వారి సౌభాగ్యం ఆశిస్తూ ప్రతి వారూ నేటి బాలల మనస్తత్వం గ్రహించి వ్యవహరించవలసి ఉంటున్నది. పిల్లల పెంపకాన్ని మునుపటివలె ఏక కుటుంబాంశంగా కాక ఒక శాస్త్రీయాంశంగా పరిగణించవలసివస్తున్నది. ఈ ఆవశ్యకతకు మంచి జవాబు ఈ గ్రంథం. గర్భస్థ దశనుండిబాల్యయౌవన దశవరకూ పిల్లలపై పడే శారీరక మానసిక ప్రభావాల ఒత్తిడుల పర్యవసాన పరిస్థితులను శ్రీ ధూర్జటి సుబ్బారావు శాస్త్రీయ దృష్టితో చర్చించారు, సులభశైలిలో ఆకర్షకంగా రచన సాగించబడింది. స్వస్వరూప జ్ఞానదృష్టిఉన్న పిల్లలకూ, ముఖ్యంగా పిల్లల్ని పెంచే తలిదండ్రులకూ ఇదొక జీవనపాఠ్య గ్రంథం.

మనకువినబడనిధ్వనులు

బి. కుద్ర్యావ్‌త్సెవ్ రష్యన్ మూలానికి శ్రీ ఉప్పల లక్ష్మణరావు అనువాదం. సచిత్రకంగా రష్యాలోని విదేశ భాషా ప్రచురణాలయం (మాస్కో) ముద్రించిన గ్రంథం. 160 పేజీలు, వెల తెలియదు.

తెలుగు భాషలో శాస్త్రీయ గ్రంథాలు అరుదుగా నున్న మాట వాస్తవమే. తెలుగులో శాస్త్ర పరిభాషకు అనువైన పదాలు లేకపోలేదు. వాటిని సంస్కృత పదాలతోను విలుపడనప్పుడు విదేశీ పదాలతోనూ అవగాహన పరుచుకోడానికి కొంత కృషి సాగుతూనే ఉంది. ప్రయత్నపూర్వకంగా తెనుగులో తయారు చేయబడుతున్న శాస్త్రీయపద జాలానికి తగిన ప్రచారం లేకపోవడంవల్ల కావచ్చు క్లిష్టాన్వయంలాగా కనిపిస్తాయి. ఒక్కొక్క శాస్త్రీయ పదానికి వాడే తెలుగు భాషాపదం ముందు ఆ శాస్త్రీయ కార్యం యొక్క భావాన్ని సాధారణ వాక్యాల్లో వివరించి ఆతర్వాత పదప్రయోగం చేయటం యీ తొలి దశలో అవసరమే మోననిపిస్తుంది. ఈ గ్రంథంలో కొంతవరకూ యీ కృషి సాగినప్పటికీ చాలాభాగం ఆయా పదాల క్లిష్టాన్వయంతోనే ఉంది. ధ్వనుల ప్రసారంలోగల విచిత్ర వైఖరులను సాధారణంగా శ్రవణ గోచరంకాని ధ్వనులను వివిధ పటలు, జీవుల ధ్వనుల విశేషాలను సశాస్త్రీయ చిత్రాలతో యీ గ్రంథంలో పొందుపరిచారు.

త్రిపదలు

రచన: శ్రీ బోయి భీమన్న. సుశీలానికేతనం, హైద్రాబాద్ వారి ప్రచురణ. 30 పేజీలు రూపాయి.

ఇందులో త్రికాల సత్యాలవంటి అనుభవాల ప్రబోధాలు వచన ప్రవచనాల రూపంలో త్రిపదలు (మూడు పాదాలు కలవి) గా వ్రాయబడ్డాయి. ఇటువంటి త్రిపద వచన ప్రవచనాలు ఇందులో 149 ఉన్నాయి. ఇవి కొన్ని భావాల కూర్పు. తెలుగులో త్రిపదల సంప్రదాయంలేదు. అనుష్టుప్పు మొదట త్రిపదాత్మకంగానేసాగింది. ఇప్పటి తెలుగు త్రిపదలకు నాల్గో పదంగా ఒక మకుటమేవైనాచేరిస్తే వేమనశతకంలాగా ఉంటుంది. వీటిలో కవిత్వంకన్న సూక్తిమ భావం హెచ్చుగాఉంది.

అయోమయం

నాటిక. రచన: శ్రీ మహాకాళి వెంకటరావు. వెల ఒక రూపాయి. ప్రతులకు: శ్రీ ఎం. ఎస్. ఆర్. కె శాస్త్రి, కాశీమజిలీకవన్, రాజమండ్రి-1.

తెలుగు నాటక ప్రక్రియ అభివృద్ధి కాలేదన్న విమర్శ పదే పదే వినవస్తుంది. ఉత్తమనాటక రచయితలుగా పేరుపొందిన వారు సినిమా రంగంలో ఇరుక్కుపోవడమూ నాటకాలు వ్రాయగల స్తోమతవుండికూడా ఆర్థికంగా లాభపడేదేమీ లేనందువల్ల ఇతర రచనలకు కట్టుబడి పోవడం హేతువులుకావచ్చు. అయినప్పటికీ ప్రతి ఏడూ నాటక కళా పరిషత్తు పోటీలకు కొన్ని కొత్త నాటకాలు వస్తూనేఉన్నాయి.

నాటకం వ్రాయడం ఒక ఎత్తు, అది ప్రదర్శించబడటం మరొఎత్తు. నాటక సమాజాలవారికి దగ్గరలోవున్న రచయిత అయితే ఉభయులూకూడబలుక్కొని ప్రదర్శనయోగ్యంగా చేసుకుంటున్నారు. కాని నాడు రచయిత వ్రాసినదానికి సమాజాలవారు తమచిత్తం వచ్చిన మార్పులుచేసి ప్రదర్శిస్తున్నారు. - అందువల్ల ప్రదర్శనం రక్తి కట్టినా సాహిత్యపు విలువల్ని పరిపోషించుకోలేక పోవడం జరుగుతూఉంటుంది.

నాటక రచయిత నటుడుగా కూడా అయినట్లయితే సమాజాల ఈతిబాధలు, సాంకేతిక విషయాలు తెలుసుకొని తదనుగుణమైన రచన చేయగలుగుతాడు. శ్రీ వెంకటరావుకు ఆ అనుభవం ఉన్నట్టు ఈ నాటిక రుజువుపరుస్తుంది. స్త్రీ పాత్రలేని కొరతను సాధారణతతో చురుకైన సంభాషణలతో సమన్వితతతో తీర్చారు.

ముందు జరగబోయేదాన్ని సంభాషణలలో సూచ్యార్థ సూచనగా వెల్లడించారు. ఇది నాటికా రచనలో అతి మంచి లక్షణమంటారు. ఈ నాటికలో అటువంటి నాటకీయత సంభాషణలలో అక్కడక్కడ పాటించి ప్రేక్షకులకు ఇతివృత్తంతో పరిచయం కొరవడకుండా వేశారు.

శ్రీ వెంకటరావు ప్రథమ ప్రయత్నమే అయినా ఈ నాటికను చక్కగా రచించారు. ముందు ముందు వీరు ఇంకా ఉత్తమ నాటకాలు రచింగలరని ఆశించవచ్చు. ఈ నాటిక వీరు మాత్రం నాటిక రచనలో బాగాలేదు.

డచ్ అచ్చు పరిశ్రమ

నెదర్లాండ్స్‌లోని "అచ్చు" పరిశ్రమను ఇతర దేశాల్లో పోలిస్తే పైకెంతో వ్యత్యాసమున్నట్లు కన్పిస్తుంది. లేక్కలేనన్ని చిన్నచిన్న వర్తక సంస్థలే గాక భాషీయత్తున వడపబడే పెద్దపెద్ద వాణిజ్యసంస్థలు కూడా వున్నాయి. పారిశ్రామికంగా అధికోత్పత్తి; పైపు మెరుగే సూచనలు కన్పిస్తున్నా, హాలెండ్ దేశం నేర్పరితనంలోని విశిష్టతను శిల్పాన్ని ఎక్కువగా అభిమానిస్తుంది.

ఏమైనా ఈ పరిశ్రమను దాపున నుండి పరిశీలిస్తే ఎన్నో ప్రత్యేకతలు మనకు గోచరిస్తాయి. ఉదాహరణకు ఈ పరిశ్రమలోని ప్రతిసంస్థ యజమాని ఆమ్‌స్టర్‌డామ్ లేదా ఉట్రెచ్‌లోని విద్యాలయాల్లో శిక్షణ పొందివుంటాడు. అంతేగాకుండా యజమానుల సంఘాలునిర్వహించే పోస్టల్ కోర్సులు కూడా వున్నాయి. అవలా వుంచి వ్యాపారరంగంలోకి దిగబోయే ముందు ఎన్నో కఠిన పరీక్షల్లో కృతార్థులు కావాలి. ఎందుకంటే వారు ఆర్థికంగా యోగ్యులై వుండాలి ఈ పరిశ్రమకుచెందిన యజమానులందరూ, యజమానుల సంఘంలో విధిగా సభ్యత్వాన్ని పొందివుంటారు. ఈ సభ్యత్వానికి కొన్ని కఠిన నిబంధనలున్నాయి. కారణం ప్రతిసభ్యుడూ తగు అర్హతలు కలిగివుండాలని వారి ఆదర్శం. ఈసంఘ సభ్యులకు, పరిశ్రమకు సంబంధించివున్న విషయాలలో తగిన సలహాలిచ్చి వ్యాపారాభివృద్ధికి తోడ్పడుతుంది.

ఉద్యోగులు సాంకేతిక విద్యాలయాలలోనూ, కళాశాలలలోనూ సుశిక్షితులైనవారై వుంటారు. లేదా అనుభవం గడించినవారై వుంటారు. సాయంకాలపు తరగతులు ప్రత్యేకమైన కోర్సులు ఏర్పాటుచేసి వీరికి అభివృద్ధి శిక్షణ పొందే అవకాశాన్ని కల్పించారు.

హాలెండులో నేడు అచ్చు పరిశ్రమ ఉత్తమస్థానాన్ని అధిష్ఠించటానికి కారణం అది ఎప్పటికప్పుడు ఏదో ఒక ప్రత్యేకతను ప్రవేశ పెట్టటమే. ఒక చిన్న దేశంలో పెద్ద పరిశ్రమ, పోటీని తట్టుకుని ముందడుగు వేయాలంటే అచంచలమైన దీక్ష, కృషి, తోడు నేర్పరితనం చాలా అవసరమని ఈ అచ్చు పరిశ్రమ నిరూపించింది.

స్వదేశ ఉపయోగానికే గాకుండా విదేశాలకు ఎగుమతిచేసేందుకు తక్కువ వ్యయంతో నాణ్యతను పెంచే వ్యాపార కుశలతను తయారుచేయటమే ఈపరిశ్రమ ఆశయం. ఈ కృషిని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్రాఫిక్ టెక్నిక్, ఎఫిషియన్సీబురోఆఫ్ గ్రాఫిక్ ట్రేడ్సు వారు సమర్థిస్తున్నారు. ఈ రెండూ గూడా పరిశ్రమఇచ్చిన ప్రోత్సాహంతోనే రూపాన్ని దాల్చాయి. ఇన్‌స్టిట్యూట్ఆఫ్ గ్రాఫిక్ ట్రేడ్సు ప్రపంచంలోని సాటిసంస్థలలో అతి ప్రాచీనమైనది, కాగితం పరిశ్రమ నిర్వాహకవరిశ్రమ, ముద్రణా యంత్రాల కర్మాగారాలు, బైండింగ్ బ్లాకులు చేసేవారు, అచ్చుపరిశ్రమకు సంబంధించిన వివిధ సాంకేతిక వర్గాల కీలకమే ఈ ఐ.జి.టి.

అచ్చు పరిశ్రమలోని వివిధ వర్గాల మధ్య ఏర్పడే సాంకేతిక సమస్యల్ని ఐ.జి.టి,వారి సలహాలతో తేలిగ్గా పరిష్కరించుకోవచ్చు. విజ్ఞానశాస్త్రంలో పరిశోధనలు జరిపే వివిధ విద్యాసంస్థలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ ఉంటారు. తన పరిశోధనాశాలను మూసివేసి చేసుకుంటుంది. అదువలన అచ్చుపరిశ్రమకు నేస్తాలైన ఇతర రంగాలలో కాగితం, లోహం, ప్లాస్టిక్ వగైరాలు దురయ్యే సమస్యల్ని జరుగుతున్న అభివృద్ధిని ఎప్పటికప్పుడు అర్థం చేసుకోటానికి అవకాశం కల్గుతుంది.

ఈపరిశ్రమకు తనదైన ఎగుమతి కేంద్రం వుంది. విదేశాలలోని వ్యాపారస్తులకు కావలసిన భోగట్టాను అందజేయటం వారి అవసరాలకు కావలసిన వస్తువులను ఎగుమతి చేయటం మొదలగువాటికి తోడ్పడటం చేస్తుంది.

డచ్ అచ్చు పరిశ్రమ తన ఉత్పత్తులను అందగానూ,ఆకర్షణీయంగానూ నాణ్యతలో మేలురకంగానూ తయారు చేస్తున్నది. తగిన శిక్షణ ప్రత్యేకమైన పద్ధతి, పరిశోధన, నాణ్యత నియమ నిబంధనలతో కూడిన వ్యాపారరంగం, ఈపరిశ్రమ ఎగుమతి వ్యాపారాన్ని జయప్రదంగా కొనసాగించడానికి అండగా నిలిచాయి.



రోవె (మెసాచుసెట్సు) లోని యాంకి అణువిద్యుచ్ఛక్తి కంపెనీ కర్మాగారంలో ఒక టెక్నీషియన్ అణు ఇంధన సంచయాల పరిశీలిస్తున్న దృశ్యం.

శిశుపోషణ

అప్పుడే నవశిశూదయమైంది. కెవ్వుమని బిడ్డ ఏడుపు వినిపిస్తోంది, బిడ్డవంక చూసుకొన్న అమాంత పెదవుల మీద చిరునవ్వు తొణికిసలాడుతుంది. ఆతల్లికళ్ళలో నీళ్లు తిరుగుతాయి.

ఆ మాత వగుస్సు సంభవియి ఒక్క సంవత్సరాలు. ఆతల్లి, ఆవిడ భర్త ఇటువంటి సంఘటనకోసం ఇరవై ఏళ్ళబట్టి నిరీక్షిస్తూ వచ్చారు. కాని ఈశిశు జనన ఆనందం వాళ్లకు అందకుండా లేసింది అదుమాతకు సంప్రాప్తమైన జబ్బు. సిజేరియన్ ఆపరేషన్ జరిగాక జన్మించిన ఆశిశువు ఒక గంట కన్నా తక్కువసేపు బతకలేదు.

గడచిన పటి మాట అది.

1963 ఫిబ్రవరి 1 న ఈ మహిళ కాన్పుకు మాస్కో 20 వ నెంబరు ప్రసూతి శాలకు వచ్చారు. తల్లికీ, బిడ్డకూ ఆక్సిజన్ ఎక్కించవలసి వచ్చింది. నెత్తురునకూడా ఎక్కించారు ఈమాటూ సిజేరియన్ ఆపరేషన్ చెయ్యవలసి వచ్చింది.

ఆ ప్రసూతిశాల డాక్టర్ క్లావ్డియా స్నుసీనా ఈమాటు ఆ మాతకూ పుట్టిన మగపిల్లవాన్ని చూసి ఎంతో సంబరపడ్డారు. ఆ పిల్లవాడు దృఢంగా నాలుగు కిలోగ్రాముల బరువున్నాడు.

ముప్పైఐదు సంవత్సరాలబట్టి క్లావ్డియా వైద్య వృత్తిలోనే ఉన్నారు. ఒక పేద రైతు కుటుంబములో జన్మించిన ఆ డాక్టర్ ఆ ఇంట పుట్టిన పదమూడవ బిడ్డ. బహుశాలా ఆవిడ నర్సింగ్-మేనియా ముఖ్య నగరం ఆస్క్-బాద్‌లో డాక్టర్‌గా పనిచేసి ప్రజాదరణను మహత్తరంగా చూరగొన్నారు. తుర్కి-మేనియాలో స్త్రీలకు వైద్య సలహాలను యిచ్చే మొట్టమొదటి కేంద్రాన్ని ఆస్క్-బాదులో ఆవిడ 1927 లో నెలకొల్పారు.

ఆ రోజులలో మాతా శిశు సంరక్షణలో ఆ ఆస్క్-బాదు కూతటికీ ఇద్దరే ఇద్దరు డాక్టర్లు ఉండేవారు. వారిలో క్లావ్డియా ప్రథమురాలు.

1930 లో డాక్టర్ స్నుసీనా మాస్కోకు బదిలీ చెయ్యబడ్డారు. అప్పటి లో మాస్కో లో పది ప్రసూతి కేంద్రాలు మాత్రమే ఉండేవి. క్లావ్డియా స్నుసీనా అక్కడ నియమించబడిన తరువాత ఆమె అనేక ప్రసూతిశాలలను కొత్తవాటిని నెలకొల్పారు; ఇప్పుడు మాస్కోలో దాదాపు నలభై ప్రసూతి శాలలున్నాయి. ఈ ఇరవయ్యో నెంబర్ ప్రసూతిశాల అంటే క్లావ్డియా స్నుసీనాకు పరమ అభిమానం.

ఇప్పుడు ఆవిడ వయస్సు 62 సంవత్సరాలు. పెన్షన్ పుచ్చుకుని సుఖంగా ఉండవచ్చు. కాని ఆ డాక్టర్ వైద్య వృత్తికి దూరం కావటానికి సమ్మతించరు. ఇలతెలవారకమునుపే ఆవిడ ప్రసూతిశాలకు వస్తారు. రాత్రి పొద్దుపోయేటంతవరకూ అక్కడే పని చేస్తారు. ఏతల్లి రక్షణకైనా తన సేవ అవసరమని ఆవిడభావిస్తే అర్ధరాత్రి అయినాసరే ఆవిడ ప్రసూతిశాలలోనే ఆనందంగా గడుపుతారు.

నవశిశువును జాగ్రత్తగా పరిశీలించి ఆవిడ స్పర్శచేతికిస్తుంది. నర్సుబిడ్డపట్ల తీసుకొనవలసిన జాగ్రత్తలను తీసుకొని నవశిశువుల విభాగంలో బిడ్డను ఉంచుతుంది. బలహీనంగా పుట్టిన బిడ్డలకు, తరుణ రాకుండా పుట్టిన బిడ్డలకు ఈప్రసూతి శాలలో ఒక ప్రత్యేకపు విభాగమున్నది.

తల్లికి ఆరవనెల,ఏడవనెలలో జన్మించిన బిడ్డలు, బలహీనంగా వున్న బిడ్డలు ఆ ప్రత్యేక విభాగంలో ఉంచబడుతారు. ఈప్రసూతిశాలలో మొత్తం 21 వార్డులున్నాయి. ప్రతివార్డు ఎంతో పరిశుభ్రంగా ఉంచబడుతుంది. నవశిశువుల చికిత్సలకు ఇప్పుడే ప్రత్యేకపు ఉపకరణములు అనేకం ఉన్నాయి శ్వాసకోశాలు వెలుపొందడం కూడా పుట్టిన బిడ్డలు నైతం యిప్పుడు దీర్ఘకాల చికిత్సల ద్వారా రక్షించబడుతున్నారు.

నవశిశువులను ఎత్తయిన మంచాల మీద పడుకోబెడతారు. ప్రతి మంచానికీ ఒక నెంబరు ఉంటుంది. ఆపిల్లల్లో కొత్తమంది నిద్రిస్తూంటారు. కొందరు పడుస్తుంటారు. ఆపిల్లలకు గ్లూకోస్ నీళ్లు, కారజలం మొదలైన వాటిని పడుతుంటారు. రోజూ ప్రసూతిశాలలో డాక్టరూ, నర్సులూ సమావేశమై ప్రతి బిడ్డ పరిస్థితి ఎట్లా ఉన్నదీ చర్చించుకుంటారు. ఎవరికీ ఏచికిత్సలు ఇవ్వాలో డాక్టరు నిర్ణయించి చెబుతుంటారు.

ఆ పిల్లలకు తమ పుట్టువల్ల తమ కుటుంబీకులు ఎంత సంతోషపడుతున్నారో తెలియదు. బిడ్డ కడుపున జన్మపుట్టినంచి గర్భవతులకు సోవియట్ దేశంలో డాక్టర్లు ఎప్పటికప్పుడు వైద్య సలహాలు నిస్తూ తోడ్పడుతూంటారు.

స్తన్య, జనన శాస్త్రవేత్తలు, చర్మవ్యాధులకు సంబంధించిన నిపుణులు, ఎలక్ట్రో కార్డియోగ్రాఫర్లు, తల్లి విషయం, పుట్టబోయే బిడ్డవిషయము శ్రద్ధగా పరిశీలించి ఎప్పటికప్పుడు ఆ తల్లి తీసుకొనవలసిన జాగ్రత్తలగురించి చెబుతుంటారు.

రికెట్సు మొదలైన జబ్బులు రాకుండా శీతకాలంలో గర్భవతులకు క్వార్డజ్ చికిత్సలుంటాయి. గర్భవతి బిడ్డను సుఖంగా కనగలగటానికి అన్ని విధాలా శ్రద్ధవహించటం జరుగుతుంది, గర్భవతులకు కాన్పుకు ముందు 112 రోజులు జీతంతో సెలవు దొరుకుతుంది.

బాలవైద్యులు ఇండ్లకువచ్చి గర్భవతులకు వైద్యసలహాలను యిస్తూంటారు. తల్లికి బిడ్డకు నీళ్లుపొయ్యటం, పక్కవెయ్యటం దగ్గరనుంచీ నర్సులు నేర్పుతారు. సెలబిడ్డలదగ్గరనుంచీ పడాది బిడ్డలవరకూ పోలీక్లినిక్కులు పరీక్షలుచేస్తూ వాళ్ళ ఆరోగ్య విషయములో శ్రద్ధవహిస్తూంటాయి.

తల్లి బిడ్డలకు ఎప్పుడు, ఎట్లాపాలు కుడుపాలో అన్నీ తెప్పబడతాయి. తల్లిపాలులేని బిడ్డలకు చౌకగా ఆరోగ్యకరమైన పాలను విక్రయించే శిశుక్షీరశాలలు దేశమంతటా ఉన్నాయి. బిడ్డ పుట్టబోయ్యే ముందునుంచీ పెరిగిపెద్దవాడయ్యేటవరకూ బిడ్డకు వైద్యసేవలభిస్తున్నది. బిడ్డతేడేశానికిసంపద-అన్న దృష్టితో తగు జాగ్రత్తలు తీసుకొనే దేశం, సోవియట్ దేశం.

బాల నేరస్థులను ఏవిధంగా సరిదిద్దాలి!

ఆ పిల్లవాడు చాలా తెలివిగలవాడు; మంచివాడు; బళ్ళోకూడా చాలాతెలివిగా ఉంటాడు. పన్నెండేండ్ల కొడుకు ఎట్లావుండాలని తల్లిదండ్రులు అపేక్షిస్తారో అట్లాగే ఉన్నాడు. కానీ ఒకేఒక లోపం; దొంగబుద్ధి. తల్లిదగ్గర నుంచి ఎత్తుకుపోయినాడు, బళ్ళోపిల్లల సామాన్లు కాజేశాడు.

కనుకనే బాలాపరాధుల విచారణ న్యాయస్థానానికి పంపించారు. బాల నేరస్థులను సరిదిద్దే ఉద్యోగికి ఆపిల్లవాణ్ణి ఒప్పజెప్పారు. మేజిస్ట్రేట్ లు. లండన్ ప్రాంతంలో పనిచేసే బాలాపరాధులను సరిచేసేశాఖ ఉద్యోగులలో ఒకరు ఈకథ నాకు చెప్పారు. ఈఉద్యోగులు చేసేపని అంతా రహస్యం. ఈ ఉద్యోగి పేరు "మిస్‌స్మిత్" అనుకుందాం. యీవ్యాసములో ఆమె ఇట్లా చెప్పింది. సొంత ఖర్చులకు డబ్బులేక పోయిన కారణాన ఈపిల్లవాడు దొంగతనానికి దిగిలేదు; వాడి తల్లిదండ్రులు విడిపోయినారు- అసలు కారణం అది. తనకు భద్రతలేదని, బతుకంతా కష్టాలమయమని ఈపిల్లవాడి చింత కనుకనే పెద్దల వలనే పొంతజీవితం ప్రారంభించాడు."

మరి మిస్ స్మిత్ ఏమి చేసింది? పిల్లవాడికి బాగా నమ్మకం కలిగించింది. ఖలితంగా యీనాడు తన చిక్కులను చెప్పుకుని సహాయం పొందడానికి ఆమ్మాయి లోకరున్నారన్న నమ్మకము కలిగింది పిల్లవాడికి.

శిక్షణ మిస్ స్మిత్ వయస్సు 30 దాటినది. ఇతరుల కష్టాలను అర్థం చేసుకొనగల శక్తి ఉన్నది. పుమన్స్ రాయల్ నేవల్ సర్వీస్‌లో నాలుగు సంవత్సరాలు రెండవ ప్రపంచ యుద్ధకాలంలో పని చేసి ఈ శాఖలో చేరింది. చాలామంది మహిళలు చిన్న వయస్సులోనే యీశాఖ ఉద్యోగంలో చేరుతారు. వేరే ఉద్యోగాలలో కొన్ని సంవత్సరాలు పనిచేసిన తరువాత కొంతమంది మహిళలు ఈ శాఖలో చేరుతారు. ఈ రెండు రకాల వారికి శిక్షణ ఒకటే. మానవ ప్రవర్తనా ధోరణులు తెలియాలి ఈ శాఖ ఉద్యోగులకు. న్యాయస్థానాలు పనిచేసే పద్ధతి శిక్షాస్మృతి బాగా తెలిసి ఉండాలి.

వయస్సు అనుభవములో వ్యత్యాసము ఉన్నా యీ ఉద్యోగులందరిలో ఉండే ఒకేఒక గుణం పట్టింపులకు ఆస్కారం లేకుండా సహానుభూతి పరోపకార బుద్ధి ఉండడం అవసరమే. అయితే అబద్ధ ఉన్నత మాత్రాన చాలదు అన్నారు మిస్‌స్మిత్.

ఇతర విధులు

చిక్కులలో పడే యువకులకు సహాయపడడం ఈ శాఖ ఉద్యోగులు చేసే పనులలో ఒకటి-వారుచేసేపనిలో ఎక్కువభాగానికి అసలు సేరంతో సంబంధమే ఉండదు. ఈ శాఖ ఉద్యోగుల సలహాలు తమకు ఉపయోగపడుతవని గ్రహించారు ప్రజలు. వివాహ సమస్యలూ చెడదోవన పోనున్న బాలజాలికలను సరిదిద్దే విషయంలో సలహాలు-పొరుగింటి రేడియో రొదనుంచి విముక్తి విషయమై సలహాలవంటి వాటికోసం ఈ శాఖ కార్యాలయానికి వస్తూంటారు ప్రజలు.

దస్తు జేసుకోదలచిన పిల్లలను గురించి నిష్పక్షిక పరిశీలన జరపడం, విడాకులు ఇచ్చుకోదలిచె భార్యాభర్తల తాలూకు పిల్లల భద్రత, ఈ శాఖ ఉద్యోగులు చేసే పనులలో కొన్ని.

ముఖ్యమైన విధి చట్ట విరుద్ధంగా ప్రవర్తించే వారిని సరిదిద్దడం, ఇది చాలా కష్టమైనదే. కానీ చాలా సంతోషంకూడా కలిగించుతుంది. సలహాలుచెప్పి, సహాయపడి, స్నేహితులెరపడం ఈశాఖ ఉద్యోగుల లక్ష్యం.

(జాన్ హామండ్)

ప్రపంచ ఆహార సమావేశం ఆరంభం

వాషింగ్టన్, జూన్ 4

ప్రపంచంలోని లక్షలాది క్షుద్బాధితులకు అన్న పోషకాలు సమకూర్చే మార్గాలను రూపొందించేందుకు నూరు దేశాలనుండి వెయ్యి మందికి పైగా ప్రతినిధులు నేడిక్కడ సమావేశమయినారు

ప్రపంచ ఆహార సమావేశానికి రన్నడీ, రాధాకృష్ణ, ఉత్తాంటీ హాజరయినారు.

పదిహేను రోజులపాటు ఈ సమావేశం జరుగుతుంది. దీని లక్ష్యాలు ఇవి: క్షుద్బాధా ప్రజలను పోషించే సమస్యలను పై పరస్పర అభిప్రాయాలు తెలుసుకోవడం, ప్రపంచ వ్యాప్తంగా ఈ సమస్యను పరిష్కరించే దుకు భవిష్యత్తులో చేసే ప్రయత్నాలపై చర్చిస్తారు.

రాష్ట్రంలో బస్సు ఛార్జీల హెచ్చింపు: ప్రభుత్వ వర్తకం

హైదరాబాద్, జూన్ 4

ఆంధ్రప్రదేశ్ మోటారు యూనియన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శ్రీ రామబ్రహ్మం ఈ విధంగా వ్రాస్తున్నారు:

మూలుగుతూన్న వానిమీద రాయిపడ్డట్టున్నది యీ బస్సుల ఛార్జీల పెంపుదల. మే రెండవ తేదీన గెజెట్టులో ప్రచురించిన బస్సు ఛార్జీల హెచ్చింపు సూచనలు, ప్రభుత్వమువారు రోడు ట్రాన్సుపోర్టు కార్పొరేషను అదాయము దృష్టిలో పెట్టుకొని చేసినటుల కనబడుతుంది.

ఆంధ్రప్రదేశ్ స్టేటు రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్‌వారు 1700కు పైగా బస్సులను నడుపుతున్నారు. మన స్టేటులోను పదమూడు జిల్లాలలో మెనాపలిగా బస్సు సర్వీసులను నిర్వహించుచున్నారు. ఒక్కొక్క బస్సు రు. 60,000/-లు సుమారుగా కొనుగోలు ఖరీదు వుంటుంది. ప్రపంచంలోకల్లా అందమైన సౌష్టవమైన నవీన పద్ధతిలో నిర్మింపబడిన మిక్కిలి ఖరీదు అయిన ప్రథమ 80సీట్లు కలిగిన బస్సులుకూడ యీ కార్పొరేషన్‌వారు నిర్వహించుచున్నారు వీరు నిర్వహించే బస్సు రూట్లమీద యితర ఆపరేటర్లు ఎవ్వరు బస్సులు నడుపగూడదు: అనే మొనాపల వీరికి ఉన్నది.

అన్ని అవకాశములు వసతులు ఉన్నప్పటికీ సగటున బస్సు 1కి నెలసరి పద్దుమని రు. 300/-ల లాభముకూడ రావటము లేదు. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల సొమ్ము పెట్టుబడి పెట్టినారు. దీని ఎస్టాబ్లిష్ మెంటుఖర్చులుగూడ ఆతేపించ వలసినంత ఎక్కువకాదు. ఈకిట్టుకు ఎక్కడవుందో ఆలోచించి దానిని శక్తివంతము చేయుటకు రాష్ట్రప్రభుత్వము గత 10 సంవత్సరములలోను ఎన్నో కమిటీలు ఏర్పాటు చేసినది) కొన్ని కమిటీలరిపోర్టులు ప్రచురించనైనా లేదు. ఆకమిటీల వారు ఎన్నో మార్పులు సూచించినారు. వాటిని సాధ్యమైనంతవరకు అమలులో పెట్టేందుకు యీ కార్పొరేషన్ పున్నతోద్యోగులు మిక్కిలి శ్రమపడుతునే పున్నారు. కాని ఆదాయాభివృద్ధి మాత్రము పొందుట లేదు.

ఆంధ్రప్రదేశ్ ఆవతరణ నిమ్మట

తెలంగాణా జిల్లాలలో రోడ్లు అధ్వాన్నముగ వుండుటచేత ఆపరేషన్ ఖర్చులు ఎక్కువై లాభములు రావటము లేదు-కాబట్టి భాగ్యవంతమైన కృష్ణా జిల్లాలో జాతీయంచేస్తే లాభములు వస్తాయని 1958వ సంవత్సరములో అశించారు. కార్పొరేషన్ వారు అప్పటి అధికారులు నుంచి పేరుబడిన కృష్ణా, గుంటూరు పశ్చిమ గోదావరి జిల్లాలలో బస్సు సర్వీసులను జాతీయము చేసినారు, తర్వాతకూడ పరిస్థితి ఎక్కువ అభివృద్ధి పొందక పోవుటవలన ప్రజానీకము చేతనూ పత్రికలలోను శాసన సభలలోను ఎక్కువవిమర్శలకు గురిఅయినది. అందుకుకార్పొరేషన్ వారు సమాధానము, హైదరాబాద్, సికింద్రాబాద్ సిటీ సర్వీసుల వలన నష్టము వస్తుంది అని అన్నారు.

ఏవిధముగా చైనా లాభములు ఒక సంవత్సరమైనా చూపితే దృష్టితో ప్రయాణీకుల బస్సు ఛార్జీలు యీ విధముగా పెంచబడుచున్నవా? అని ప్రజానీకము ఆందోళన పడుచున్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వముల పన్నులు హెచ్చింపుల వలన మోటారు బస్సులు లారీల సర్వీసుల నిర్వహణం ఖర్చులు పెరిగిన మాట నిజము. కాని, ప్రభుత్వము వారు తలపెట్టిన యీ హెచ్చింపు ఛార్జీల దిగువ సుమారించిన విధముగా ఆదరణ యోగ్యములు గావు.

ఆంధ్రకోస్తా జిల్లాలలో రైలు లైనుకు సూటిగా బస్సురూటు అనేకములు పోతూవున్నవి. రైలు ప్రయాణీకులు కిలోమీటరు 1కి 2.5 నయాపైసలు మైలుకు, రెండు నయాపైసలు ప్యాసింజరు బండ్లకు ఛార్జీలు చెల్లించెదరు. అట్టి రైల్వేలైనులకు ప్రక్కన పోవు రోడ్లమీద పోవు బస్సు సర్వీసులకు కిలో మీటరుకి 3.75 నయాపైసలు అనగా మైలుకి 6 నయాపైసలు ఎట్లు చెల్లించగలరు? ప్రయాణీకులు రైళ్ళకి వెళ్ళుదురు, ఈ రేట్లు హెచ్చింపువలన బస్సు సర్వీసులు నష్టముల పాలగును, ఈ సర్వీసులలో మైలు 1కి 4 నయాపైసలు మాత్రమే ఛార్జి నిర్ణయించవలసి వుంటుంది.



హైదాబాద్-ఎ

గురువారం జూన్ 6

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-45 భక్తి రంజని: (విజయవాడ నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 హిందుస్తానీ సంగీత శిక్షణ: 7-30 ఎ.వి. సావిత్రి: గీతావళి, 7-45 లాల్ గుడి జి. జయరామన్ శ్రీమతి: వయొలిన్ యుగళం టి. విశ్వనాథన్: వేణువు, 8-00 అం-వా, 8-15 విజయవాడవలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 (త్రీలకు) ఉర్దూ), 1-30 లలిత్ సంగీత్: మల్లిక్, జి. పై దేవి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదాబాదు వివలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు వివలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 చమాల్ పహల్, 7-00 తె-వా, 7-15 మరాటీ శ్రోతలకు, 7-30 హైదాబాదు వివలె, 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 విరామ సంగీతం, 8-45 యశోదాబాయ్: ఖయాల్, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత రూపక కార్యక్రమము, 10-00 యశోదాబాయ్: ఖయాల్, 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైదాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదాబాద్ ఎ వలె, 1-00 పి. చెల్లప్ప, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 పి. చెల్లప్ప, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ప్రణాళిక అత్యవసర పరిస్థితి ప్రసంగం డా॥ ఎమ్. చెన్నారెడ్డి (ప్రణాళికా శాఖామంత్రి) ఆంధ్రప్రదేశ్), 7-40 విరామ సంగీతం, 7-45 హైదరాబాదు ఎ వలె, 9-15 ఆంగ్లంలో 9-30 హైదాబాద్ ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు 6-40 అం-వా, 6-45 భక్తి రంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటివిశేషం, 7-20 చతురంగం 7-30 పాఠాల సావిత్రీదేవి, 8-00 అం-వా, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 పెన్. సి. రాజగోపాల్: వేణువు, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 1-00 పాఠాల సావిత్రీదేవి, 1-30 భారతదేశము: సైనా భూతము రూపకము, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రసంగం (హైదరాబాదు నుండి రిలే), 7-45 రాగం, తానం: పల్లవి (మద్రాసునుండి రిలే), 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 లలిత సంగీతం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 భారతదేశం సైనా భూతం, 9-30 అఖిల భారత రూపక

ప్రకటన

జంటనగరముల లోని సమస్త కన్‌స్యూమరులకు 9-5-63 వ తేదీని వెలువడిన దక్కన్ క్రానికల్ దినపత్రికలో ప్రారంభదశలో సౌకర్యార్థము క్రొత్త రేట్ల ప్రకారము ఇయ్యబడు మొదటిబిల్లులో బకాయిలను చూపుటకు సదుపాయములు చేయబడినవి. మరియు ఎడిషనల్ చార్జి లేక దాని భాగముగాని తప్పించుకొనుటకు బిల్లు తేదినుండి 30 దినములలో బకాయిల మొత్తం చెల్లింపవలసినదిగా కన్‌స్యూమరులను ప్రార్థించుట అయినది.

అనివార్య కారణములవలన మార్చి నెల యొక్క అప్పుపేసి వంటివి బిల్లులలో ఈ బకాయిలు చూపబడలేదు. బకాయిలు గుర్తింపబడిన సప్లిమెంటరీ బిల్లులను తిరిగిఇచ్చుటకు సదుపాయములు చేయబడినవి. ఇది గుర్తించి సప్లయిదారి వేతతో కూడ 1 o/o ఎడిషనల్‌తో చార్జి గాని దాని భాగముగాని తప్పించుకొనుటకు సప్లిమెంటు బిల్లు తేదినుండి 30 దినములలో బకాయిలను చెల్లించుటకు సదుపాయములు చేయవలసినదిగా కన్‌స్యూమరులను ప్రార్థించుటమైనది.

ఎన్. భవనాని

సూపరింటెండింగ్ ఇంజినీర్ అపరేషన్.

రాజాబహద్దుర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల

నారాయణగూడ, హైదరాబాద్

కాలేజి 10-6-63 సోమవారము తెరువబడును. పి. యు. సి. (హ్యూమనిటీస్, సైన్సు) 3 సం. డిగ్రీకోర్సు (ఆర్ట్సు, సైన్సు) పి. యు. సి. హ్యూమనిటీస్ తెలుగు మీడియం తరగతులకు దరఖాస్తు ఫారము 10-6-63 నుండి కాలేజీ కార్యాలయంలో 0-50 న. పై. (పోస్టేజి అదనం) చెల్లించి పొందవచ్చును. తరువాత మార్పులనుబట్టి కాలేజీలో దిగువ నుదాహరించిన కాంబినేషన్లు కలవు:—

పి. యు. సి.

సైన్సు: (1) ఫిజికల్, బయొలాజికల్ సైన్సులు.
(2) గణితములు మరియు ఫిజికల్ సైన్సులు.

హ్యూమనిటీస్ (ఇంగ్లీషు మీడియం)
(1) ఎకనమిక్స్, చరిత్ర.
(2) ఎకనమిక్స్, సివిక్స్.
(3) ఎకనమిక్స్, పోషియాలజి.
(4) సివిక్స్ మరియు చరిత్ర.
(5) చరిత్ర మరియు సోషియాలజి.
(6) మోడరన్ లాంగ్వేజి మరియు చరిత్ర.
(7) మోడరన్ లాంగ్వేజి అండ్ క్లాసికల్ లాంగ్వేజి.
(8) చరిత్ర మరియు క్లాసికల్ లాంగ్వేజి.

హ్యూమనిటీస్ (తెలుగు మీడియం)
(1) చరిత్ర మరియు ఎకనమిక్స్
(2) సోషియాలజి అండ్ ఎకనమిక్స్.
(3) సోషియాలజి మరియు చరిత్ర.
(4) సివిక్స్ అండ్ ఎకనమిక్స్.

3 సం॥రముల డిగ్రీ కోర్సు:

సైన్సు - కెమిస్ట్రీ, బాటనీ, జూఆలజీ.

ఆర్ట్సు - (1) మోడరన్ లాంగ్వేజి, క్లాసికల్ లాంగ్వేజి, ఎకనమిక్స్
(2) ,, ,, సోషియాలజి
(3) ,, చరిత్ర - పొలిటికల్ సైన్సు
(4) ,, సోషియాలజి - ఎకనమిక్స్
(5) ,, పొలిటికల్ సైన్సు-ఎకనమిక్స్
(6) పొలిటికల్ సైన్సు, క్లాసికల్ లాంగ్వేజి-ఎకనమిక్స్

విద్యాయోగ్యతల సర్టిఫికెట్లతో దరఖాస్తులు 20-6-63 లోపున కాలేజీలో అందజేయవలెను.

1962 మార్చి - ఏప్రిల్‌లో జరిగిన యూనివర్సిటీ పరీక్షల ఫలితములు పి. యు. సి. సైన్సు 59.4%, పి. యు. సి. ఆర్ట్సు - 62%, బి. ఏ. 70.6%, బి. ఎస్. సి. 78%.

ప్రిన్సిపాల్

యువకులలో బలీయమైన జాతీయతా భావాన్ని నింపాలి

విద్యా సంస్థల కర్తవ్యంపై కేంద్ర విద్యామంత్రి డాక్టరు శ్రీమాలి ఉద్బోధ

నైనితాల్, జూన్ 4

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో విద్యాసంస్థలు నిర్వహించవలసిన ప్రత్యేక బాధ్యతల కేంద్ర విద్యామంత్రి డాక్టరు శ్రీమాలి వివరించారు.

బిర్లా విద్యామందిర్ 16వ స్థాపనోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ డాక్టరు శ్రీమాలి దేశ స్వాతంత్ర్యానికి ప్రమాదం పర్వడినట్టి మారిన ఈ పరిస్థితులలో సంఘ అవసరాలేమిటో విద్యాసంస్థలు గ్రహించి వానిని పూర్తి చేయుటకు కృషిచేయుటకు కృషిచేయాలని సలహా ఇచ్చారు.

కేవలం సైనికశక్తి, భౌతిక అభివృద్ధి ఒక దేశాన్ని జాతిని బలమైనదిగా చేయలేదని మంచిగుణగణాలు కలవారు సమాజానికి రూపురేఖలు దిద్దగలరని విద్యా సంస్థలు యువకులకు నైతికవిలువల బోధించి బలమైన జాతీయతా భావాన్ని కలిగించాలని డాక్టరు శ్రీ మాలి అన్నారు.

"కళాశాలలు యితర విద్యాసంస్థల నుండి వచ్చే యువకులపైనే జాతి భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. దేశం వారినుండి ఆశిస్తున్న దానిని పూర్తి చేయలేక పోయినచో వారు తమపై మోపబడు బాధ్యతలని ర్వహణకు అర్హమయిన వారు కారన్న మాట." అని కేంద్ర విద్యామంత్రి తెలిపారు.

తొలుత వీరిని ఆహ్వానిస్తూ యు. పి. ముఖ్యమంత్రి సి. బి. గుప్త విద్యా కార్యక్రమాలు అవిచ్ఛిన్నముగా కొనసాగాలని అప్పుడే ప్రజా స్వామ్యానికి బలం చేకూరగలదని అన్నారు.

ఆఫ్రికా ఖండంలో సామ్రాజ్యవాద వలస తత్వాల నిర్మూలన

షాకేటోరే, నైరరే కృతనిశ్చయం

దారుస్సలాం, జూన్ 4

గినీ అధ్యక్షులు షాకేటోరే టాంగనీకా అధిపతి జూలియస్ నైరరే దక్షిణాఫ్రికాతో సహా ఆఫ్రికాలోని వలవల విముక్తికి తమ కృతనిశ్చయాన్ని ప్రకటించారు. ఆఫ్రికా ఖండంలోని విదేశీపాలనను సామ్రాజ్యవాదాన్ని అంతమొందించుటకు వీరు పూనుకొన్నటుల వీరు విడుదల చేసిన సమష్టి ప్రకటనలో పేర్కొనబడినది.

ఈ మధ్య అదిస్‌అబాబాలో జరిగిన ఆఫ్రికారాజ్యాల సమావేశంలో ఈ ఖండ ఐక్యతకయి రూపొందించిన నియమావళిని పూర్తిగా బలపరుస్తున్నటుల ఈ ఇరువురు అధ్యక్షులు తమ ప్రకటనలో తెలిపారు. అన్ని ఆఫ్రికా రాజ్యాల మధ్య టెలిగ్రాఫ్ టెలిఫోన్ సంబంధాలు నేరుగా ఉండాలని అదే విధంగా రోడ్డు విమాన సముద్ర సంబంధాలు ఉండాలని వీరు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గినీ పర్యటనకు నైరరే అంగీకరించారని ఈ ప్రకటనలో తెలుపబడినది.

సల్లగొండజిల్లాలో సాధించిన ప్రగతి

జిల్లాపరిషత్ సమావేశంలో సమీక్ష

నల్లగొండ, జూన్ 4

గతనెల 30, 31 తేదీలలో జరిగిన నల్లగొండ జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశములో జిల్లాలోని ఆర్థిక, ఉద్యోగ పరిస్థితులు, ఆహారోత్పత్తి, కుటీరపరిశ్రమలు మొదలయిన వాటికి సంబంధించిన అంశాలు సమీక్షించబడినవి. పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు. సమావేశములో జరిగిన విషయ పరిశీలనలో మేలురకపు విత్తనాల సరఫరా పథకం క్రింద 5 విత్తనాల త్రాలే ర్పాటు చేసినట్లు వెల్లడయినది. 3150 వ్యవసాయ ప్రయోగ ప్రదర్శనాలు నిర్వహించబడ్డాయని 4,493000 టన్నుల కంపోస్టు ఎరువు తయారు చేయబడినదని సమీక్షలో తెలుపబడినది.

శ్రీయుతులు కె. రామకృష్ణారెడ్డి పంచాయతీసమితి (అధ్యక్షులు) ఎ. రంగారెడ్డి, ఎ. రామచంద్రారెడ్డి, బి. ధర్మభిక్షం (శాసనసభ్యులు) ప్రభృతులు సమావేశంలో ప్రసంగించారు.

వ్యవసాయములో శిక్షణ

చెకోస్లోవాకియాలోచిన్న స్థాయిలో పయిపేటు వ్యవసాయం పున్నంత కాలమూ వ్యవసాయంలో ప్రత్యేక శిక్షణ అనేది ఏమంతగాపుండేదికాదు. మూమూలు శరీరశ్రమపై ఆధారపడిన ఆలాంటి ఉత్పత్తి పద్ధతిలో ప్రత్యేక శిక్షణ అనేది అవసరం లేదు.

యాంత్రీకరణ ద్వారా భారీ స్థాయి సామ్యవాద వ్యవసాయ పద్ధతుల వల్ల యువకులకు శిక్షణ యిచ్చే ఒక కొత్త విధానం రూపొందింది. కాబట్టి వ్యవసాయంలోనూ పశుపోషణలోనూ పని చేసే వారికోసమై చెకోస్లావాకియాలో అప్రెంటిస్ షిప్ అనేది ప్రవేశపెట్టబడింది. అప్రెంటిసుల శిక్షణకుతగిన సదుపాయాలన్నీ ప్రస్తుతం సమకూర్చింది. ప్రత్యేక అప్రెంటిస్ శిక్షణ మొత్తం వ్యవసాయ శిక్షణలో భాగమయింది, లోవర్ సెకండరీ వ్యవసాయ పాఠశాలలు, సాంకేతిక కళాశాలలు మొదలైన వాటితో యీ శిక్షణకు అవినాభావ సంబంధముంది.

ప్రతిపటా నిర్బంధ విద్యాభ్యాసం పూర్తి చేసే 30 నుండి 40 వేలమంది యువకులు వేరువేరు వ్యవసాయ సంస్థలలో అప్రెంటిసులుగా చేరుతారు. తరువాత యీ సంస్థలు వారిని వ్యవసాయ వృత్తి పాఠశాలలకు పంపుతారు. అక్కడవారు రెండుమూడేళ్ళ పాటు చదువుకుంటారు.

ఈ నాడు చెకోస్లోవాకు వ్యవసాయరంగంలో అయిదువంటి అప్రెంటిస్ పాఠశాలలు 300లకు పైగా వున్నాయి. వాటిలో 80శాతం మంది అక్కడేవుండి చదువు కుంటారు. అక్కడ వారు సిద్ధాంత జ్ఞానం పొందడానికి అవసరమైన లేబొరెటరీలు, వర్కుషాపులు మొదలైనవి వున్నాయి. వారానికి యీ పాఠశాలలో గడిపే 36 గంటలలోనూ సగం సిద్ధాంత శిక్షణమూ సగం ప్రాక్టికల్ శిక్షణమూ వినియోగమవుతాయి. విద్యార్థులు విరామకాలంలో లైబ్రరీలోనూ క్లబ్బులోనూ గడుపుతారు.

ఈ అప్రెంటిస్ పాఠశాలలు, ఒక వేపు నవవర్ష నిర్బంధ విద్యకూ, ఇంకొకవేపు వ్యవసాయవృత్తి పాఠశాలలకూ మధ్య లింకువంటివి. విద్యార్థులకుసాధారణవిద్యతోబాటు (భాషలు, గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ) వృత్తి విద్యకూడా నేర్పుతారు. పాఠశాలలకు చుట్టుపట్లగల వ్యవసాయ సంస్థలలో వారికి ప్రాక్టికల్ శిక్షణ యివ్వబడుతుంది.

సామ్యవాద వ్యవసాయంలో శ్రమ విభజనవల్లనూ, ప్రత్యేకీకరణవల్లనూ వివిధ రకాల రెండు మూడేళ్ళ శిక్షణ, ఒక సంవత్సరం అదనపు కోర్సులు అవసరమయాయి.

వ్యవసాయ యంత్ర చోదకులకై రెండేళ్ళ ప్రాతిపదిక శిక్షణ అతి సాధారణమైనది. వ్యవసాయ అప్రెంటిసులలో నాలుగింట మూడువంతులమంది యీ తరగతికి చెందినవారే, యిందుకు 200 పాఠశాలలున్నాయి. ఈనాడు వ్యవసాయరంగంలోవున్న 606రకాల యంత్రాలను నడపడం వారు నేర్చుకుంటారు. ఉదాహరణకు ఆఖరి పరీక్షలలో విద్యార్థి ఒక యంత్రాన్ని అమర్చడం, నడపడం, మరమ్మత్తు చేయడం గురించి జ్ఞానాన్ని ప్రదర్శించడమే కాక దానిని స్వయంగా నడపాలి. అతనికి పశుపోషణ గురించి కూడా తెలియాలి.

ఈ పాఠశాలల్లో యీశిక్షణపొందిన అప్రెంటిస్‌లు ఒక ఏడాది అదనపు శిక్షణ తరగతులలో చేరవచ్చును. అక్కడ వ్యవసాయంలోనూ, పశుపోషణలోనూ ఉపయోగించబడే యంత్రాల గురించి ఉన్నత విద్య, నైపుణ్యం లభిస్తాయి.

వ్యవసాయ యంత్రచోదకులశిక్షణ మాత్రమేకాక కోళ్ళపెంపకం, తేనెటీగల పెంపకం, ఆవులు, గుర్రాలు తదితర జంతువుల పెంపకం, చేపల పెంపకం, అడవులూ తోటల పెంపకం మొదలైన విషయాలలో కూడా అప్రెంటిస్‌లకు శిక్షణయివ్వబడుతుంది. వ్యవసాయ అప్రెంటిస్ పాఠశాలలన్నిటిలోనూ విద్యాశిక్షణలూ, వసతి, భోజనం అన్నీ ఉచితమే.

వ్యవసాయ సంస్థతో అప్రెంటిస్ చేసుకునే ఒడంబడిక ననుసరించి వ్యవసాయ సంస్థ అతని శిక్షణ కయేఖర్చులో కొంత భాగం భరించడమే కాకుండా శిక్షణ పూర్తి అయేక అతనికి ఆ సంస్థలో ఉద్యోగం కూడా యివ్వాలి. పోతే, అతనికి తగిన పని పరిస్థితులు, జీవన పరిస్థితులు కల్పించకపోతే అతను ఆ సంస్థలో పనిచేయనవసరంలేదు. పనిచేసే వారికి, వ్యవసాయ సంస్థ, ఉన్నత విద్యాశిక్షణలు పొందడానికి కావలసిన సౌకర్యాలు కల్పించాలి.

కాబట్టి చెకోస్లోవాకియాలో వ్యవసాయరంగంలో పనిచేసేవారు తమ యోగ్యతలనూ నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు అవకాశమైన అవకాశాలున్నాయి.

జిరీ బెండా

విజయవాడలో పాడి పరిశ్రమ యేర్పాటుకు సన్నాహాలు

రాష్ట్రమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి పరిశీలన

విజయవాడ, జూన్ 4

రాష్ట్ర ఆహార వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి ఈనెల 3 న యిక్కడి పాడిపరిశ్రమకు నిర్దేశించబడ్డ స్థలాన్ని సందర్శించి అక్కడ నిర్మించబడుతున్న భవనాలను, పాలసరఫరాకు వినియోగించే వ్యాన్‌లు వుంచడానికుపయోగించే గారేజ్ నిర్మాణాన్ని పరిశీలించారు. రు. 8.4 లక్షల ఖర్చుతో భవనాలు, గారేజ్ నిర్మించబడుచున్నవి.

రాష్ట్ర మిల్క్ కమిషనర్ శ్రీ పి. ప్రభాకరరావు రాష్ట్రమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డికి పాడిపరిశ్రమకు సంబంధించిన వివరాలకు తెలిపారు. మూడున్నరకోట్ల రూపాయల అంచనా ఖర్చుతో - విజయవాడ-హైదరాబాదులందు యేర్పాటుచేయతలచిన సమీకృత పాలసరఫరా కేంద్రాల నిర్మాణం పూర్తిఅయినతర్వాత ఈ రెండిటిద్వారా రోజుకు 4 న్నర లక్షల లీటర్ల పాలు సరఫరా కాగలవని భావించబడుచున్నది. హైదరాబాదు విజయవాడ నగరాలలో ఈ కేంద్రాలు 2 దశలలో నిర్మాణమవుతాయి.

సమీకృత పాలసరఫరా పథకంక్రింద మొదటిదశ నిర్మాణము ముగిసినపిదప విజయవాడ పాలసరఫరా యూనిట్ నుంచి హైదరాబాదుకు ప్రతిరోజు 25 వేల లీటర్ల పాలు సరఫరా చేయబడతాయి. విజయవాడ గుంటూరు యూనిట్లలో మరో 75 వేల లీటర్ల పాలు పాలపొడి గామనెయ్యిగాను వెన్నగాను తయారు చేయబడతాయి.

సమీకృత పాలసరఫరా కేంద్రాల (పాడిపరిశ్రమ) నిర్మాణానికిలయ్యే ఖర్చులో కొంతభాగమును యు.ఎన్. ఐ. సి. ఇ. ఎఫ్ సంస్థ భరిస్తున్నది. ఈ సంస్థద్వారా పాలసేకరణ, పాలపంపిణీ పాలద్వారా యితర వస్తువులను ఉత్పత్తిచేయుటకు అవసరమయ్యే యంత్రసామగ్రి లభిస్తున్నది. ఈ సామగ్రి విలువ రూ75 లక్షలుంటుంది. ప్రాజెక్టు నిర్మాణానికిచెందిన మిగతా ఖర్చు మొత్తాన్ని 40:60 నిష్పత్తిలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు భరిస్తాయి. ఈ పాడిపరిశ్రమద్వారా లభించేపాలలో 20 శాతము తక్కువ ఆర్థికపరుల వర్గాలకు, ఆస్పత్రులకు సేవాసంస్థలకు ప్రజలకు దామాషా ప్రకారము పంపిణీ చేయబడుతుంది. పాలసేకరణకు పాలను చల్లార్చుట మొదలైన కార్యక్రమాలను నిర్వహించుటకై కృష్ణాజిల్లాలో 4 కేంద్రాలుతెలకొల్పబడుచున్నవి. పాలను చల్లార్చే ఈ కేంద్రాలు వచ్చే సంవత్సరారంభములో పని ప్రారంభం కాగలదని ఆశించబడుచున్నది. (ఎ.ఎన్.ఎస్.)

ప్రతి పంచాయతీకి ఫస్ట్‌ఎయిడ్ బాక్స్ సప్లయి

ఆత్మకూరు సమితి నిర్ణయం

హైదరాబాద్, జూన్ 4

శ్రీ యం. సత్యనారాయణరావు అధ్యక్షతన జరిగిన ఆత్మకూరు పంచాయతీ సమితిలోని ఆర్థిక, పన్నులవిధింపులకు చెందిన స్థాయీసంఘాల సమావేశంలో సమితి ప్రాంతంలోని ప్రతి గ్రామపంచాయతీకి "ప్రథమ చికిత్స పేటిక" (ఫస్టుఎయిడ్‌బాక్సు) సరఫరా చేయుటకు సభ్యులు నిర్ణయించారు. నిరక్షరాస్యతను నిర్మూలించుటకై సమితి గ్రామాలలో 95 వ యోజన విద్యాకేంద్రాలను తెలకొల్పాలన్న నిర్ణయం తీసుకోబడినది.

జాడతెలియని అమెరికా విమానం

వాషింగ్‌టన్, జూన్ 4

95 మంది అమెరికా సైనికులతో సహా 101 మందిని తీసుకెళ్తున్న అమెరికా సౌరవిమానమొకటి అలాస్కా మీదుగా జాడతెలియకుండా పోయినది.

సాహిత్య సమావేశం

హైదరాబాద్, జూన్ 4

రంజని సాహితీ సమితి ఆధ్వర్యాన ఈమధ్య ఎ.జి. ఆఫీసు ఆవరణలో జరిగిన సారస్వత సమావేశానికి శ్రీ నిడదవోలు వెంకటరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ నిడదవోలు వెంకటరావుగారుమాట్లాడుతు ఇట్లాఅన్నారు.

"ఆంధ్ర, తెలుగు అన్నపదాలమధ్య గల భేదాన్ని గమనించాలి. ఆంధ్ర అన్నదిదేశముయొక్క పేరు. "తెలుగు" భాష పేరు. ఆంధ్రదేశంకంటె తెలుగు పూర్వమునుంచి ఉన్నది. మన తెలుగుకు సంస్కృతమునకు సన్నిహితమయిన సంబంధం ఉన్నది. సంస్కృత పదాలు మనదేశభాషలన్నిటిలోకన్నా ఎక్కువగామనతెలుగులోకలిసిపోయినాయ్. అన్యభాషాపదములకు ప్రత్యయాలు చేర్చి తనలో విలీనం చేసుకోగలశక్తి ఒక్క తెలుగుకే ఉన్నది. అందుచేతనే మృతభాష అనుకొన్న సంస్కృతము నుండి విశేషంగా పదాలను తనలో కలుపుకొని సంస్కృత భాషను సజీవంగా ఉంచింది తెలుగుభాష".

శ్రీ అమరేంద్రగారు మాట్లాడుతూ ఇట్లా అన్నారు. "గేయకవిత్వం హృదయంనుంచి ఉప్పొంగివచ్చి ఎదుటివారి హృదయాలను స్పృశిస్తుంది. గుండెకు గాయం తగిలినప్పుడు గేయంవస్తుంది. గేయరూపానికి అందుచేత నేవిశిష్టస్థానం వచ్చింది. వాల్మీకి రామాయణంగూడ మొదటి పాటగానే వెలువడింది. గేయకవిత్వంలో మార్గదర్శకుడైన "గురజాడ" గేయానికి అందమైన రూపము తీర్చిదిద్దారు. గణంకంటె గుణము గొప్పది. గేయంపారవశ్యంతోఉద్భూతలూగించాలి. ఆధునికగేయ కవితయముగా "బసవరాజు" "నండూరి" "బాపిరాజు" అనేవారు ఉన్నది. వారు హృదయాలలో కలిగిన ఉద్రేకాన్ని మాటల్లో రూపొందించారు. అయితే కృష్ణశాస్త్రిగారిలో అద్భుతమయిన ప్రతిభ కనిపిస్తుంది. వారు భక్తిపారవశ్యంతో రచించిన "మహాతిని" ఆంగ్లంలోకి అనువదించినట్లయితే గీతాంజలికి గలప్రశస్తి వస్తుందని నా నమ్మకం.

శ్రీ శ్రీ రాకతో ఈగేయకవిత్వం నవచైతన్యంతో తాండవించింది. కొత్త పదును సంతరించుకుంది. కుందుర్తి వంటి వారి రచనలతో కొత్తదారులు తొక్కుతున్నది. గేయకవిత్వానికి టాగూరు కావ్య గౌరవం కల్పించాడు. దీనికి మంచి భవిష్యత్తు ఉన్నది.

శ్రీ ఇసుకపల్లి దక్షిణామూర్తి గారు రంజని కార్యకలాపాలను సమీక్షించి వక్తలకు, ఆహూతులకు ధన్యవాదాలు తెలియ జేశారు. సమావేశానికి హాజరైన వారిలో శ్రీదేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి, పాలగుమ్మి విశ్వనాథం. అబ్బూరి గోపాలకృష్ణ మొదలైన వారు ఉన్నారు.

లైబ్రరీలకుకార్పొరేషన్ గ్రాంట్లు

అడిషనల్ మున్సిపల్ కమీషనరు ప్రకటన

సికింద్రాబాదు, జూన్ 4

నగర మున్సిపల్ కార్పొరేషన్ మంజూరు చేసే వార్షిక గ్రాంట్లకొరకు నిర్దేశించబడ్డ ఫారాలపై పూరించబడ్డ దరఖాస్తులు పంపవలసిందని సికింద్రాబాదు డివిజన్‌లో గుర్తించబడ్డ ఆయా విద్యా విషయక సాంస్కృతిక, సాంఘిక సేవా సంస్థలు గ్రంథాలయాలకు నగర కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ విజ్ఞప్తిచేస్తూ ఒక ప్రకటన చేశారు.

ఈసందర్భంలో అసంపూర్తిగా రూపొందించబడ్డ దరఖాస్తులనుగడువు ముగిసినమీదట వచ్చేవాటిని పరిశీలించటం జరగదని కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ ప్రకటనలో స్పష్టము చేయబడినది. కార్పొరేషన్ గ్రాంట్లకొరకు గతంలో దరఖాస్తులు దాఖలు చేసిన సంస్థలు నిర్ణీత పత్రాలు సమర్పించుట ద్వారా వాటిని పునరుద్ధరించుకోవలసిదని దానిలో సూచించబడినది. ఈ గ్రాంట్లకొరకు యీ నెల 29 వ తేదీలోపలగాని ఆ తేదీనగాని హైదరాబాదు కార్పొరేషన్, సికింద్రాబాదు డివిజనల్ కార్యాలయానికి పంపాలన్న గడువు నిర్ణయించబడ్డట్లు ప్రకటనలో తెలుపబడినది.

శ్రీ నిడదవోలు వెంకటరావు, ఎం. ఏ. గారు "తెలుగువారి జాతీయ జీవనం" అను విషయంమీద, సీతాఫలమండి గ్రంథాలయ ఆంధ్ర వ్యాన, సీతాఫలమండిలో గ్రంథాలయ కార్యాలయమువద్ద యీ నెల 5 వ తేదీ సాయంకాలము 7 గం॥ కు జరుగు సభలో ఉపన్యసించెదరు.

భారతదేశ సహాయక రాజ్యాల సమావేశం

ప్యారిస్, జూన్ 4

భారత సహాయక దేశాల సమావేశం నేడు ఇక్కడ జరుగుతుంది. ఈ దేశాలు ఎంత మేరకు సహాయం ఇవ్వగలవో ఇంకా చెల్లడికాలేదు. బహుశః 450 మిలియన్ డాలర్ల సహాయం లభించుతుందని ఆశింపబడుతున్నది. ప్రపంచ బ్యాంకు యొక్క కార్యాలయంలో జరిగే ఈ సమావేశంలో యు. ఎస్., కెనడా, జపాన్, బ్రిటన్, ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీ, ఇటలీ, స్వీడన్, బెల్జియం దేశాలు పాల్గొంటాయి.

6 వ సంయుక్త వారం

అనుపమ ఫిలిమ్స్:

ఈడూజోడూ

(తెలుగు)

తా: జగ్గయ్య, జమున, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం, హేమలత, మణిమాల.

కమల్ - హైదరాబాద్

రాజేశ్వర్ - సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

3 వ వారం:

శ్రీరామా వరంగల్ — శ్రీప్రభాత్ నిజామాబాద్

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

10 వ వారం!

లలితా శివజ్యోతి ఫిలిమ్స్ వారి:

లవకుశ

సంపూర్ణ కలర్ చిత్రం.

బసంత్ - హైదరాబాద్

ఆటలు: 2-00, 6-00, 9-45.

నటరాజ్ - సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-45.

—ఫ్రమియా రిలీజ్.

నేడు, రేపు

సా॥ 2-30 గం.

ప్రత్యేక మ్యాట్నీ ఆటలు:

మాబాబు

తా: వి. నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, గుమ్మడి, హనీఇరాని.

నటరాజ్

సికింద్రాబాద్

నేటి రాత్రి

శ్రీ వి. శాంతారామ్‌చే తీయబడిన అత్యంత వినోదవంతమైన చిత్రం

సెహరా

తా: సంధ్య, ప్రశాంత్ (క్రొత్త నటులు) లలితాపవార్, ఉల్హాస్, ముంతాజ్.

జమ్‌ఖిద్ మహల్

(పూర్తి ఏర్‌కండిషన్డు) హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

అంజలి

సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30.

అలంకార్ చిత్రాలు (డిస్ట్రిబ్యూటర్స్) లిమిటెడ్ విడుదల.

8 వ మహత్తర సంయుక్త వారము!

వాల్టా ప్రొడక్షన్స్:

పరువుప్రతిష్ఠ

తా॥ ఎన్. టి. రామారావు, అంజలి, గుమ్మడి, కన్నాంబ.

సాగర్ హైదరాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30.

ప్యారడైజ్ సికింద్రాబాద్ ఆటలు: 6-00, 9-30.

మరియు లక్ష్మీ- వరంగల్ — ప్రభాత్- ఖమ్మంమెట్టు

—వాణీ రిలీజ్.

16 వ ప్రఖ్యాత వారము

అన్నపూర్ణా వారి:

చదువుకున్న అమ్మాయిలు

"ఏమిరా బుచ్చీ! ఏడుస్తున్నావ్?"

"ఏమిలేదు బావా! మరొచ్చి అక్కా వాళ్ళంతా నన్ను తీసుకెళ్లకుండా "చదువుకున్న అమ్మాయిలు" సినిమాకు వెళ్ళిపోయారు."

"ఓస్! అదా సంగతి పదా! మనంకూడా వెళ్దాం అదే సినిమాకి—

దీపక్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

—నవయుగ

భూమిమీదజీవరాసుల పరిణామము

ఇతర గ్రహాలలోని జీవరాసులు

"నక్షత్ర కూటాలలో సంభవమవుతున్న పరిణామాలను అవగాహన చేసుకొనానిదే, భూమిమీద జీవరాసులు ఏ విధంగా ఉత్పత్తి అయినదీ అవగాహన చేసుకొనలేము" అని ప్రముఖ ఖగోళ విజ్ఞాన శాస్త్రజ్ఞుడు. ఎకడమీషియన్ వాసిలీ ఫెసెంకోవ్ గ్రహాల పుట్టుక వీటి పరిణామాలను విపులీకరించారు ఈమధ్య. మానవకోటికి "నక్షత్రగృహంలా" వున్న ఈ భూమి ఎట్లా ఏర్పడ్డది? అన్న అంశంపై వీరు పరిశోధనల సలిపారు. ఫెసెంకోవ్ ద్రవీకరణనుబట్టి మనభూమి, 15 లేక 20 వేల మిలియన్ సంవత్సరాల క్రిందట, గ్రహాంతరాలలోనిడిరజనితో ఆవిర్భూతమైంది. పొరకుటుంబానికి చెందిన గ్రహాలన్నీ వాయురూపంలోవున్న ఈ పదార్థ ప్రాతిపదికమీద ఏర్పడినవే.

ఈనాడు 15,000మిలియన్ల నక్షత్రకుటుంబం - పెద్ద దొంతి ఉన్నది. ఈ నక్షత్ర కూటాలన్నీ వివిధ దశలలో పరిణామం పొందుతున్నాయి. ఉదాహరణకు సూర్యగ్రహాన్ని తీసుకోండి. యిది నక్షత్రాల కుటుంబంలో నాల్గవ తరానికి చెందినది. ఉదజనివల్లనే యిది ప్రకాశించగలుగుతున్నది. ఖచ్చితంగా చెప్పుకోవాలంటే ప్రతి నక్షత్రమూ ఒక పెద్ద ఆటమిక్ రియాక్టర్ వంటిదే. ఈ రియాక్టర్ లోతులలో- వివిధాలయిన కాంతికణాలు - ఒక పెద్ద థర్మోన్యూక్లియర్ సంయోగీకరణము జరుగుతున్నది. రియాక్టర్లను పోలిన ఈ నక్షత్రాలలోని "ఇంధనం" లోకూడామార్పులు వస్తుంటాయి. ఉదజని స్థానాన్ని "హీలియమ్" ఆక్రమించుకుంటుంది. మనకు తెలిసిన రసాయనికపదార్థాలలో-ఇనుముతో సహా-మూడింట ఒకవంతుపదార్థాల న్యూక్లియర్ కేంద్రకం ఎట్లా ఉత్పన్నమవుతున్నదో కనుగొనబడింది. ఇంక "యురేనియం", "థోరియమ్" లతో ఏర్పడిననక్షత్రాల న్యూక్లియర్) కేంద్రకం ఎట్లా ఏర్పడ్డదో తెలుసుకోవాలి భారమైన ఈ రెండు పదార్థాలనూ యురేనియం, థోరియమ్ లను కూడా చేర్చినట్లయితే మెండ్లేవ్ పట్టిక పూర్తిఅవుతుంది.

భూమి, దాని స్వరూప స్వభావాలను గమనించండి! ఇవి ఎట్లా రూపొందాయి?

సమకాలిన విజ్ఞానశాస్త్రం ఈప్రశ్నకు సమాధానమివ్వగలుగుతున్నది. కొన్ని నక్షత్రాలను తీసుకోండి; వాటిలో సదార్థ సంయోగీకరణం కొండ మీదనుంచి ఒక పెద్ద మంచుగడ్డ-అవలాన్చ్ - దొర్లి పడుతున్నట్టుగాథర్మోన్యూక్లియర్ సంయోగీకరణం జరుగుతుంటుంది. దానివల్ల వెలుగు, వేడిమి విశ్వాంతరాళమంతటా ప్రసారితమవుతుంది. ఆవిధంగా సంయోగీకరణాన్ని పొందే నక్షత్రాలకు అస్తిత్వం కూడా లేకుండాపోతుంది. అవి ఒక పెద్ద ఉదజని బాంబులా ప్రేలి, వాటిలోని పదార్థం, లక్షల కోట్లాదికిలోమీటర్ల దూరం పోయిపడుతుంది. ఖగోళశాస్త్రజ్ఞులు- ఈ విధమైన పరిణామము మరికొన్ని నక్షత్రకూటాలలోనూ జరుగుతుండటం కనిపెట్టారు. అవిశ్రాంతిలో, కన్నుమూసి తెరిచేటంతలో జరుగుతుండటంవల్ల వీటిని "సూపర్ నోవాయా" అని కూడా అంటున్నారు.

మన నక్షత్రకూటంలో, పొరకుటుంబానికి చెందిన గ్రహాలలో ఇటువంటి పరిణామం క్రీ.పూ. 1054 లో జరిగినట్టు చైనా లిఖిత గ్రంథాలు తెలుపుతున్నాయి.

ఇటువంటి అతీత పరిణామం సంభవమైనప్పుడు బరువైన, అధిక బరువుగల రసాయనిక పదార్థాలు రూపొందుతాయి. తగరం, అంటిమొనీ, థోరియం, యురేనియం మొదలైనవిఅట్లా ఏర్పడినవే. ఇవి ఆతరువాత ఎల్లలులేని విశ్వగోళాలలో ప్రయాణిస్తాయి. కాగా భూమిపై పొరలో కనుపించినరేడియో యాక్టివ్ పదార్థాల రచనను, దాని ఐసోటోపిక్ స్వభావాన్ని, ఉల్కల రచననూ గమనించినట్లయితే మన భూమి, "నిర్మాణ పదార్థాలు" 5 - 6 మిలియన్ల సంవత్సరాల క్రిందట అస్తిత్వాన్ని పొందినట్లు అవగాహన అవుతుంది. మన శకంలో ఈ అతీత పరిణామాలు సంభవించటం అనేది అరుదైంది. గ్రహకూటాలకు భారమైన పదార్థాలు అంతగా యిప్పుడు లభ్యం కావటం లేదు. ఎకడమీషియన్ ఫెసెంకోవ్, భారమైనమూలపదార్థాలపుట్టుకకు హేతువు నక్షత్రగ్రహాలలోనిఉష్ణత అని చెబుతున్నారు. నక్షత్ర పుంజాలు దళంగా ఏర్పడ్డప్పుడు "గోలుసు కట్టాలా కలిగే ప్రతి చలనాలు పరిసర నక్షత్ర, గ్రహగోళాలలో సంభవమవుతున్నాయి. అప్పుడు రకరకాల మూలపదార్థాలు, రసాయనికాలు సృష్టిఅవుతున్నాయి. అవి ఆనక్షత్రాల గ్రహాల సైవారపు దిక్కుగా దూరాలకు విరజిమ్మబడుతున్నాయి. వాటి వేగంకూడా ఊహాతీతమైనది.

ప్రతి పది లక్షల నక్షత్రాలలో, గ్రహాలలో ఒకటి మన భూమిని పోలి ఉంటున్నదని ఫెసెంకోవ్ ప్రస్పుటం చేశారు. మన పొరకుటుంబానికి చెందిన గ్రహాలలో తమారమి 100 కాంతి సంవత్సరాల దూరంలో మన భూమిని పోలిన గ్రహాలు లేక నక్షత్ర కూటాలు ఒకటి రెండు ఉండవచ్చు.

కానీ ఇవన్నీ జీవనడోలికలా, జీవోత్పత్తికి అవకాశమిచ్చేవి కావు.

ఒక గ్రహం మీద జీవ పరిణామము జరగాలంటే దానికి అనువైన పరిస్థితులు అక్కడ వుండాలి. ఇంకోక మాటలలో చెప్పాలంటే వాయువు, నీరు తాపావరణం- జీవోత్పత్తికి అనుకూలముగా ఉండాలి.

7-6-63 శుక్రవారం మ॥ 12-30కు విడుదల

మద్రాసులో తీయబడిన మహత్తర కుటుంబ గాథా చిత్రం.

వాసు ఫిలిమ్స్ (మద్రాసు)

"భరోసా"

తా: గురుదత్, ఆషాపరేఖ్, మహమూద్, సుభాష్ ఘై, ఓంప్రకాష్, కన్హయ్యలాల్, సుదీప్‌కుమార్, లలితాపావర్.

దర్శకత్వం: కె. శంకర్. సంగీతం: రవి.

రాయల్ హైద్రాబాద్ మరియు మనోహర్ సికిందరాబాద్ మరియు మురళి జాలన్న, చిత్రలేఖ బీదర్, రమేష్ నిజామాబాద్

తదుపరి మార్పు: సాదియా-పోరంగాబాద్.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల

భారత ప్రభుత్వ విదేశాంగశాఖ న్యాయ వ్యవహారాలు ఒప్పందాల విభాగం డైరెక్టరు డా॥ కె. కృష్ణారావు ఇటీవల ఆస్ట్రియా వెళ్ళినప్పుడు కాన్సులర్ డా॥ ఎ. గోర్యక్ కలిసినప్పటి చిత్రం.

బరువైన రేడియో యాక్టివ్ పదార్థాల వల్ల మన భూమి ఏర్పడిందని తెలుసుకున్నాము. ఇటువంటి పరిణామాలు, ఇతర గ్రహాలలో ఏర్పడ్డప్పుడు, పదుల వేల కాంతి సంవత్సరాల దూరానవున్న గ్రహాలలోనూ జీవోత్పత్తి జరుగవచ్చు. భూతలం మీద జీవం ఎట్లా ఉత్పత్తి అయినదీ, ఎట్లా పరిణామం పొందిందన్న అంశంమీద అతిగ్రాండరు ఒపరిన్ మాట్లాడారు. జీవికి పరిసరాలకు తగ్గట్టు ఒదిగిపోయే స్వభావం అత్యధికంగా ఉన్నదని ఎకడమీషియన్ ఒపరిన్ ప్రస్పుటం చేశారు. సూక్ష్మక్రిముల ప్రపంచాన్ని తీసుకోండి. నాచు, కొన్నిరకాల జల వృక్షరాసులను తీసుకోండి. అవి భూమిమీద, సముద్రాలలో, వాయువులో బ్రతుకగలుగుతున్నాయి. మనం తాళలేని చల్లదనాన్నీ, వేడిమినీ అవి తట్టుకొనగలుగుతున్నాయి. మానవులకువినాశకారులైన కాంతి ప్రసరణలు కూడా వాటికి హానికరం కావటం లేదు. కొన్ని సూక్ష్మ క్రిములు ప్రాణవాయువు లేకున్నా బ్రతకగలుగుతున్నాయి. కొన్ని రేడియోయాక్టివ్ నీటి ఊటలలో బ్రతుకుతున్నాయి. యురేనియం గనులలో వుండే సూక్ష్మ క్రిములు కూడా కొన్ని ఉన్నాయి.

జీవరసాయనశాస్త్ర పరిశోధనాలయంలో సోవియట్ విజ్ఞానశాస్త్ర పరిషత్తు ఆధ్వర్యంలో ఇటీవల ఒపరిన్ ఒక ప్రయోగాన్ని కొనసాగించారు. ఒక పంచదార టిటుంపు ఒక ధర్మోస్టాట్‌లో పెట్టబడ్డది. అందులో-10 సెంటిగ్రేడ్ డిగ్రీల ఉష్ణోగ్రత ఉండేటట్టు చూడబడ్డది. ఆ టింపులో ఉంచబడిన సూక్ష్మజీవులు రెండువారాలలో బాగా పెరిగాయి. ఈ సూక్ష్మజీవుల వల్ల ఉష్ణోగ్రత 20 సెంటిగ్రేడ్ డిగ్రీలయింది. ఆ సూక్ష్మజీవులే వాటికి కావలసిన అనుకూల వాతావరణాన్ని సృష్టించుకొనగలిగాయి. 10, 14 రోజులు-టిటుంపుతో పాటు ఉంచబడిన సూక్ష్మజీవులు, అతి అననుకూల పరిస్థితులలోనూ చక్కగా వర్ధిల్లగలిగాయి.

భూతలంమీది ప్రాణులకు సర్వవ్యాపకశక్తి ఉన్నది. వాటి వైవిధ్యం కూడా విస్తృతమైనది. ప్రకృతి సృష్టి కంతటికీ గర్వ కారణమవుతున్నది మానవనిర్మాణం. అందులోనూ ఆలోచించగల మానవశక్తి. కానీ ఈ ఆలోచించగల ప్రాణులు ఈ అపార ప్రకృతిలో మరికొన్ని ఉండవచ్చునుకూడా. ఆ ప్రాణులు, మానవులనే పోలివుండాలని ఎక్కడా లేదు.

మన భూతలమీది జీవరాసుల రచన, స్వభావాలను పురస్కరించుకొని అవి 20 విధాలయినవని చెప్పుకొనబడుతున్నది. అమినో ఆమ్లాలను పోలిన లక్షణాలు వీటిలో ఉంటున్నాయి. ప్రాణుల రచనలో కనుపించేవి అమినో ఆమ్లాలు ఒక్కటే కాదు. మాంస కృత్తులుకూడా ఉన్నాయి. పదార్థం యొక్క గమనంవల్లనే ప్రాణిఉత్పత్తి అయింది. మన గ్రహంమీద ఉన్నటువంటి జీవరాసులు ఇతర గ్రహాలలో ఉన్నాయా, లేదా? అన్న ప్రశ్న ఈనాడు మన దృష్టిని ఆకర్షిస్తున్నది.

ఒపరిన్ 2-3వేల మిలియన్ల సంవత్సరాల క్రిందట మన భూమి మీద జీవోత్పత్తి జరిగినదని స్పష్టపరిచారు. ప్రపంచ సముద్రాలలోని హైడ్రోకార్బన్‌ల సమ్మేళనంలోనుంచి జీవులు ఉత్పన్నమైనాయి, భూతల వాతావరణంలో మొట్టమొదలు ప్రాణవాయువు విడిగా ఉండేదికాదు. అప్పటి జీవరాసులకు ఈ ప్రాణవాయువు ఆవశ్యకమై ఉండకపోవచ్చు భూతలజీవులలో కలుగుతున్న జీవద్రవ్యపరిణామంలో కొన్నిసందర్భాలలో ప్రాణవాయువు ఇప్పటికీ ప్రధానావశ్యకం కావటం లేదు.

పైగా ఈ జీవద్రవ్యపరిణామం అన్నది ప్రప్రథమంగా, పరిశుద్ధ ప్రాణవాయువులేనిచోట జరిగిఉండవచ్చునని ఒపరిన్ అన్నారు, వాయురూపంలో ప్రప్రథమంగా జీవోత్పత్తి జరిగి ఉంటుంది.

విందులు, వినోదాల ఏర్పాటులో వ్యయకర్తనం అవలంబించాలి

కలెక్టర్లకు, వివిధ శాఖాధిపతులకు ఆదేశం

హైద్రాబాద్, జూన్ 4

ఉత్సవాలు తత్సంబంధమైనవి జరిపే సందర్భంలో అయ్యే వ్యయాన్ని మరికొంత తగ్గించుకోవాలని ప్రభుత్వం వివిధ శాఖాధిపతులకు, కలెక్టర్లకు, ఇతర అధికారులకు సర్క్యులర్ జారీ చేసింది.

జిల్లాలలోనూ, హెడ్ క్వార్టర్స్‌కు దూరంలో ఉండే ఇతర ప్రాంతాలలో ఉత్సవాలు జరిగినప్పుడు, ఆ జిల్లాకు చెందవలసిన ఏ. అధికారికి కూడా ఆహ్వానాలు పంపవలసిన అవసరంలేదనీ ఈ సర్క్యులర్ పేర్కొంటున్నది. అయితే మంత్రులకు, ప్రధాన కార్యదర్శికి, శాఖాధిపతులకు ఈ ఆదేశం వర్తించదు.

ఆహ్వాన కార్డులు ముద్రించే బదులు టైపువేసినటువంటివి లేదా సైక్లోస్టైయిల్ ఆహ్వానాలను ఆహ్వానితులకు పంపవచ్చునీ, అట్టి సైక్లోస్టైయిల్ లేదా టైప్ చేసిన ఆహ్వానాలను మడచవచ్చనీ కవరు అవసరం లేకుండానే వాటిపై విలాసాలు వ్రాసి పంపించవచ్చని పేర్కొన్నది.

ప్రభుత్వం తరఫున రాత్రి విందులు, టీ పార్టీలు, మధ్యాహ్నం విందులు వంటి ఉత్సవాలు ఏర్పాటుచేసే సందర్భంలో ఆహ్వానితుల సంఖ్యను పరిమితంచేయాలి. ఆహ్వానాలను చాలా ముందుగనే పంపించి ఉత్సవానికి ముందే వారి వద్దనుండి సమాధానాలు పొందాలని ఈ సర్క్యులర్ తెలుపుతున్నది.

ప్రజలు ఏర్పాటుచేసే ఉత్సవాలు, తగ్గించుకోవాలని ఈ సర్క్యులర్ పేర్కొంటున్నది. నిరాడంబరంగా జరగాలనీ, అతిథుల సంఖ్యను, వంటకాలను ఆయా ఉత్సవాల నైజాన్నిబట్టి పరిమితం చేసుకోవాలి.

రాత్రి విందులుకూగానీ లేదా మధ్యాహ్న భోజనాలకుగానీ అతిథులు 50 మందికి మించి ఉండరాదనీ, సాధారణంగా 30, లేదా 35 మంది ఉంటే చాలనీ ఈ సర్క్యులర్ పేర్కొన్నది.

అత్యవసర పరిస్థితి దృష్ట్యా వివిధ శాఖలు ఇస్తున్న ఆహ్వానాల సంఖ్యను విపరీతంగా తగ్గించుకోవాలని ఈ సర్క్యులర్ పేర్కొంటున్నది.

సచివాలయపు శాఖలు, శాఖాధిపతులు ప్రభుత్వం జారీచేసిన ఈ ఆదేశాలను తు. చ. తప్పక ఆచరించాలని పేర్కొంటున్నది.

నీగ్రోలపట్ల విచక్షణా నిర్మూలన

ప్రత్యేక పౌరహక్కుల కార్యక్రమానికి కెన్నడీ ఆలోచన

వాషింగ్టన్, జూన్ 4

నీగ్రోలకు వ్యతిరేకంగా విచక్షణ చూపకుండా నిరోధించేందుకు పౌరహక్కుల కార్యక్రమం ఒకటి క్రొత్తగా రూపొందించబడుతున్నదని దీనిని వచ్చే వారం యునైటెడ్ స్టేట్సు కాంగ్రెసుకు అందచేస్తారని తెలుస్తున్నది.

ప్రెసిడెంట్ కెన్నడీ ఈ కార్యక్రమాన్ని ఆమోదించడంలోకి సంసిద్ధంగానే ఉన్నారట. కాని వచ్చే సోమవారంవరకు ఈ ప్రతిపాదనల కాంగ్రెసుకు అందచేసే అవకాశంలేదనిఅభిజ్ఞవర్గాల భావన.

ఏమైనప్పటికీ మనం తెలుసుకొనవలసిన జీవరహస్యాలు అనేకం ఉన్నాయి. ప్రకృతిస్వభావాన్ని శాస్త్రజ్ఞులు ఇప్పుడిప్పుడే కొద్ది కొద్దిగా గ్రహించగలుగుతున్నారు.

కేన్సర్ చికిత్సకొక నూతన పరికరము

న్యూఢిల్లీ, జూన్ 4

ఎలక్ట్రానులని (ఋణవిద్యుత్కణాలని) కేన్సర్ వ్యాధిచికిత్సకిఉపకరించేలా చేయడానికి వీలయిన ఒక పరికరాన్ని కొద్దికాలంక్రితం కనిపెట్టారు. దీనిని బెటాట్రాన్ అంటారు. ఇది ఎలక్ట్రానులని మే. గ్నెటిక్ ఇండక్షన్ ద్వారా మూడు కోట్ల 50 లక్షల ఎలక్ట్రాను వోల్టులక్రింద మార్చి పెద్ద ఫాయాలో రేడియేషన్ కల్గచేయడం వల్ల కేన్సర్ చికిత్సకి కొన్ని యితర వ్యాధుల చికిత్సకీ చాలా లాభదాయకంగా ఉంటుంది.

ఒకకోటి 50 లక్షల ఎలక్ట్రాను వోల్టుల శక్తిగల యంత్రాలని ప్రపంచములో చాలాచోట్ల వాడుతున్నా, మూడుకోట్ల 50 లక్షలవోల్టులవరకూ ఉత్పత్తి చేయగల యంత్రాలు ప్రపంచంలో చాలా కొద్దిచోట్ల ఉన్నాయి. ఒకటి ఇటలీలోని మిలాన్ లోనూ, రెండవది న్యూయార్కులోనూ ఉన్నాయి. ఈమధ్యనేపశ్చిమబెర్లిన్‌లో మరొకటి తయారు చేశారు. కేన్సర్‌కి రేడియేషన్ ఒక్కటే యింతవరకూ చెప్పతగిన చికిత్సగా కనపడుతోంది. మానవదేహం రేడియేషన్‌కి లొక్కువసేపు గురి అయితే ప్రమాదం ఉంది. దానికి బదులుగా రుగ్మత పొందిన ప్రాంతంపై బటాట్రాన్ యంత్రము ఉత్పత్తి చేసిన బలమైనకిరణాలని కొద్దిసేపు ప్రసారం చేస్తే మానవ దేహానికి ప్రమాదం కల్గకుండా వ్యాధినిర్మూలనకి తోడ్పడుతుంది. అంతేకాక యీ కిరణాలు చాలా బలమయినవికావడం వల్ల చాలా లోతులగా ఉన్న కేన్సరుని కూడా కుదర్చడానికి వీలౌతుంది.

శీఘ్రగతిలో పనిచేసే కిరణాలని తయారు చేయడం మాత్రమేకాక యీ బెటాట్రాన్ యంత్రంవల్ల అనేక యితర లాభాలు కూడా ఉన్నాయి. మామూలుగా రేడియేషన్ అవసరాలకి ఉపయోగించే పరికరాలు, కోబాల్టు ఉపయోగించడంచేత, అది ఆఖరయేవరకూ రేడియేషన్ జరుగుతూనే ఉంటుంది. అందుచేత పొరపాటున లేదా ప్రమాదవశాత్తు రేడియేషన్ దుష్ఫలితలకి రోగులుగాని, వైద్యులుగాని గురి అయ్యే అవకాశం ఉంది. కాని బెటాట్రాన్ సహాయంతో ఎలక్ట్రానుల నుంచి రేడియేషన్ ఎప్పుడు కావలిస్తే అప్పుడే ఉత్పత్తిచేసుకోవచ్చు. దీనివల్ల రోగులు, వైద్యులు రేడియేషన్ దుష్ఫలితానికి గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలు కొద్దిసేపు మాత్రమే తీసుకుంటే సరిపోతుంది. అదీకాక యీ పరికరాన్ని తయారుచేయడం కూడా అధునిక వైద్య అవసరాలకి అనువుగా తయారు చేశారు.

ఇదిచాలఖరీదైన పరికరం. దీనిని సేకరించడంకోసం పశ్చిమజర్మన్ ప్రజలొక చక్కని పద్ధతి అనుసరించారు. దీనికయిన ఖర్చు అంతా ప్రజల పొదుపుర్యార్థం పశ్చిమబెర్లిన్‌లాంటికి కంపెనీ ఒకటి విరాళముగా యిచ్చింది.

సెనెటులోని తాత్కాలిక డెమాక్రాటిక్ లీడర్ హ్యూబర్టు హంఫరీ నిన్న వైట్‌హౌస్ సమావేశంలో పాల్గొని బయటికి వచ్చిన తర్వాత పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కాంగ్రెస్ డెమాక్రాటిక్ నాయకులు ప్రెసిడెంట్ కెన్నడీ ఈ పౌరహక్కుల కార్యక్రమానికి అంగీకరించారని తెలిపారు. ఈవారంలో కెన్నడీ యు.ఎస్. పశ్చిమ రాష్ట్రాల పర్యటిస్తారు.

నీగ్రోలపట్ల విచక్షణా నిర్మూలన

ప్రత్యేక పౌరహక్కుల కార్యక్రమానికి కెన్నడీ ఆలోచన

వాషింగ్టన్, జూన్ 4

నీగ్రోలకు వ్యతిరేకంగా విచక్షణ చూపకుండా నిరోధించేందుకు పౌరహక్కుల కార్యక్రమం ఒకటి క్రొత్తగా రూపొందించబడుతున్నదని దీనిని వచ్చే వారం యునైటెడ్ స్టేట్సు కాంగ్రెసుకు అందచేస్తారని తెలుస్తున్నది.

ప్రెసిడెంట్ కెన్నడీ ఈ కార్యక్రమాన్ని ఆమోదించడంలోకి సంసిద్ధంగానే ఉన్నారట. కాని వచ్చే సోమవారంవరకు ఈ ప్రతిపాదనల కాంగ్రెసుకు అందచేసే అవకాశంలేదనిఅభిజ్ఞవర్గాల భావన.

మామిడి పండ్లకు అధిక ధరలు

విజయవాడలో మురికివీధులు యథాతథం

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, జూన్ 4

ప్రసిద్ధిచెందిన రసాలుపండే మూతి పిడుకు దగ్గరలో వున్నప్పటికీ ఈ ఏడాది విజయవాడవాసులు మామిడి పండ్లకు ఎక్కువగా నోచుకోలేదు. దానికి కారణం ధరలు విపరీతముగా పెరిగిపోవడమే. రసాలు పాతికాపది, పదకొండురూపాయల వరకూ కూడా వెళ్ళగా మరొక రకం "బంగినపల్లి" చిన్నరకం పాతిక అరుసుంచి ఎనిమిది వరకూ పలుకుతున్నది.

ఈ తతంగేనా "తీపి"వుండటం లేదు. పైగా నిల్వకూడా వుండటం లేదు.

ఇక్కడకన్న ఎక్కువధర పలుకుతున్న హైద్రాబాదు మొదలయిన ప్రాంతాలకు వ్యాగెన్లమీద, లారీల మీద పండ్లు ఎగుమతి అవుతున్నాయి.

నారింజ, బత్తాయిపండ్లు కూడా విజయవాడలో అపరూపమైనాయి. పచ్చగావుండే నారింజగాని బత్తాయిగాని కనిపించడములేదు. గ్లాసెడు నారింజరసం (మహావుంటే 8ఔన్సులు) యాభై నయాపైసలు అంటున్నారు.

తీరమళ్ళపండ్లు అని చెప్పే అరటిపండ్లు ఒక్కొక్కటి ఐదునయాపైసలు అంటున్నారు. పైగా వాడిపోయి కనిపిస్తున్నాయి.

దీపాలులేని ప్రాంతాలు

విద్యుచ్ఛక్తి కొరత సాకుతో అనేక ప్రాంతాలలో దీపాలు లేకుండా చేశారు. ముఖ్యంగా జేబు దొంగలకు ఆలవాలమైన ప్రాంతాలలో ఈదీపాలు లేకపోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు.

అనారోగ్యపు నీధులు

వేసవి కాలంలో రోడ్ల మీద నీళ్ళు చల్లడంమానివేశారు. ఎక్కడ చూసినా కొండరాసుల వలె చెత్త చెదారంతో రోడ్లన్నీ నిండివున్నాయి.

దారి కడ్డముగా ఈ చెత్త పేరుకుని పోవడం వల్ల బండ్ల రాకపోకలు అట్లా వుంచి కొన్ని చోట్ల మనుష్యులే నడవడానికి వీలులేదు.

సాంబమూర్తి రోడ్డుభాళీ

కొత్తగా ఛార్జి తీసుకున్న పట్టణ డి. ఎస్. పి. శ్రీ జగన్మోహన్ రావు శ్రద్ధ ఫలితముగా సాంబమూర్తిరోడ్డులోని "గుడిసెలన్నీ తీసివేశారు. రైవాన్ కాలవగట్టుమీద గుడిసెలు కూడాతీసివేశారు. ఇక పోతే ఆ ప్రాంతంలో చెట్లుపెంచి పార్కులాగా అభివృద్ధిచేస్తే ఎంతైనా బాగుంటుంది.

శ్రీ ముమ్మినేని వెంకట్రామయ్య

పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ముమ్మినేని వెంకటరామయ్య, విజయవాడ సెకండ్ క్లాస్ ప్రిసైడింగ్ బెంచి మేజిస్ట్రేటుగా నేడు ఛార్జి తీసుకున్నారు. గత శుక్రవారం రాత్రి కనకదుర్గా గార్డెన్ హోటల్ లో ఆయన గౌరవార్థం, వైస్ ప్రెసిడెంట్ శ్రీ కనకయ్య, మేయరు, శ్రీ విశ్వనాథుని వెంకటేశ్వర్లు గార్ల గౌరవార్థం శ్రీ సముద్రాల మల్లిఖార్జునరావు కనకదుర్గ గార్డెన్ హోటల్లో విందుచేశారు. మాజీ కౌన్సిలర్ శ్రీ శిరిపురపు కోటేశ్వరరావు ఈ విందు అనంతరం జరిగిన అభినందన సభకు అధ్యక్షత వహించారు.

అగ్ని ప్రమాదాలు

విజయవాడలోని అజిత నగర్‌లో వరుసగా రెండు రోజులు జరిగిన అగ్ని ప్రమాదాలలో సుమారు 270పాకలు తగులబడిపోయి ఉంటాయి.

గుణదలలో కూడా అగ్ని ప్రమాదం జరిగి పదిహేను ఇళ్ళుతగులబడ్డాయి.

విజయవాడలో జీపు అండ్ లాండ్ రోవర్ స్పేరుపార్టుల వ్యాపార సంస్థ రాజు మోటార్ స్టోర్సు యజమాని శ్రీ దాసు బాబు 8 సామంతరావు తాము నిర్మించిన "గౌతమ శ్రీనిలయం" లోకి గృహ ప్రవేశం అయిన సందర్భంగా నిన్న రాత్రి పురప్రముఖులకు, మిత్రులకు విందు చేశారు.

ఐక్యఅరబ్ రిపబ్లిక్

ఉపాధ్యక్షుని భారత పర్యటన

కైరో, జూన్ 4

ఐక్య అరబ్ రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు అబ్దెల్ లతీఫ్ బాగ్దాదీకి భారత పర్యటనకు రావలసిందిగా అందచేసిన ఆహ్వానాన్ని ఆయన అంగీకరించారు. బహుశా ఆయన వచ్చే సెప్టెంబరు, నవంబరు మాసాల్లో హేమంతఋతువులో ఇండియాకు వెళ్లగలరనుకుంటున్నారు.

ప్రిన్సిపల్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్

హైదరాబాదు సందర్శన

ప్రిన్సిపల్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ శ్రీ ఎల్. ఆర్. నయ్యర్ ఈ నెల 11, 12 తేదీలలో హైదరాబాదు సందర్శిస్తారు. 10వ తారీకు సోమవారం సాయంకాలం వీరు హైదరాబాదు వస్తారు. మంగళవారం, బుధవారం యిక్కడ వుంటారు. హైదరాబాదు నుంచి బుధవారం సాయంకాలం న్యూఢిల్లీకి వెళ్లుతారు.

మూర్తి ప్రాసెస్ నూతన భవన ప్రారంభోత్సవం

లఘుపరిశ్రమల మంత్రి డా॥ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య అభినందనలు

సికిందరాబాద్, జూన్ 4

సికిందరాబాద్ లోని మూర్తిప్రాసెస్ నూతన భవనమునకు స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు శ్రీ వై. ఎస్. రావు అధ్యక్షతన రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రి డా॥ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య ఈ ఉదయం ప్రారంభోత్సవం జరిపారు.

మూర్తి ప్రాసెస్ ప్రొప్రయిటర్ శ్రీ రామమూర్తి స్వర్ణకార కుటుంబమునకు చెంది కొంతకాలం స్వర్ణకార పరిశ్రమలో పనిచేసి ఆ తరువాత తమ స్వయంకృషివల్ల బ్లాకుల తయారీలో నిపుణత సంపాదించి మొదట చిన్న స్థాయిలో స్థాపించిన ఆ పరిశ్రమను నేడు ఉన్నతస్థాయిలో ప్రారంభించినందుకు అభినందనలు తెలుపబడ్డాయి. బంగారం కంట్రోలువల్ల స్వర్ణకార కుటుంబములకు కల్గిన తీరనినష్టాన్ని వారి నిరుద్యోగసమస్యాపరిష్కారానికి స్వర్ణకారసంఘంచేస్తున్న కృషినిగురించి శ్రీ వై. ఎస్. రావు వివరించారు.

లఘుపరిశ్రమల మంత్రి డాక్టర్ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ అవాంతరపరిస్థితి ననుసరించి ఏర్పడిన బంగారం కంట్రోలు వల్ల రాష్ట్రంలోని స్వర్ణకార కుటుంబములకు వృత్తి లేక నిరాధారపరిస్థితి ఏర్పడినదనీ యీ విషయం కేంద్రప్రభుత్వం ప్రదించినన్నూ తక్షణచర్య జేపి తీసుకోనందున రాష్ట్రప్రభుత్వం ద్వారానే లఘుపరిశ్రమలకై కేటాయించిన రు. 10 లక్షల నుండి రు. 2.5 లక్షలు స్వర్ణకార నిరుద్యోగ నివారణకై కేటాయించామనీ స్వర్ణకారసంఘం ప్రతిపాదించిన పథకములప్రకారం అధనంత్వరలో అందచేయబడుతుందనీ చెప్పారు; మన రాష్ట్రంలో అనేక మంది స్వర్ణకారులు నిరుద్యోగులై వున్నందున ప్రతివారికి ప్రభుత్వం సహాయం చేయాలంటే వీలుపడదు కనుక కొన్ని ప్రాంతములు కలసి ఒక సహకారసంస్థగా ఏర్పడి వారి స్వయంకృషివల్లను ప్రభుత్వం యిచ్చే సహాయంవల్లను జీవనోపాధులుకల్పించుకొనుటకు మంచిదని తెలిపారు. శ్రీరామమూర్తితో తనకు వ్యక్తిగతంగా పరిచయం వున్నదనియు, కష్టించి కృషిచేసి సంస్థ పురోభివృద్ధికై పాటుపడినారనితెల్పారు. వీరి కృషిలో చేదోడుగా వుండి అనేకవిధాల సహకరించిన ప్రియమిత్రులు శ్రీ దయాశంకర్‌ను నూతన వస్త్రములనిచ్చి అభినందించారు.

(ప్ర. వి.)

బిహార్ కాంగ్రెసుతో జార్ఖండ్ పార్టి విలీనీకరణ

ఒప్పందం కుదిరిందనీ, 6న కాంగ్రెసు కార్యవర్గం ఆమోదించాలనీ వర్తమానం

పాట్నా, జూన్ 4

బిహారులో కాంగ్రెసుతో జార్ఖండ్ పార్టి విలీనీకరణను గురించిన చర్చలు గత నాలుగు దినాలుగా రాంచిలో జరిగి నేడు ఒప్పందము కుదిరినట్లు ముఖ్యమంత్రి శ్రీ బినోదానందఝా సన్నిహితవర్గాల ద్వారా తెలిసింది. ఇంకా విలీనీకరణ షరతుల వివరాలు తెలియరాలేదు.

ఇప్పుడీవిలీనీకరణ ప్రతిపాదనను 6వ తేదీన సమావేశం కానున్న కాంగ్రెసు కార్యవర్గం ఆమోదించాలి. ఇందుకై శ్రీ ఝా రేపే ఢిల్లీకి విమానములో వెళ్ళుతారు.

ఉభయపక్షాల విలీనీకరణ సాగితే బిహార్ మంత్రివర్గము పునర్నిర్మింపబడగలదు.

హైద్రాబాద్ పాలిటెక్నిక్

రామంతపూర్ (అంబర్‌పేట వెనుక) చాదర్ ఘాట్-ఉప్పల్ రోడ్ హైద్రాబాద్ - (ఆం. ప్ర)

హైద్రాబాద్ పాలిటెక్నిక్‌లోని సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్‌ల డిప్లొమాకోర్సులకు ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టసులు వసూలుగా రు. 50 న. పై. మరియు 50 న. పై. చెల్లించి కార్యాలయమునుండి పొందవచ్చును.

ప్రవేశమునకు విద్యాయోగ్యతలు:

లెక్కలు ఐచ్ఛికంతో హైస్కూల్ ఎస్. సి. లేక మెట్రిక్యులేషన్ లేక హైస్కూల్ ఎస్. సి. (టెక్నికల్) లేక సమానమైన పరీక్ష ప్యాసయి వుండవలెను. లెక్కలు (అప్లయిడ్ మరియు ఎలిమెంటరీ) సైన్సు, సోషల్ స్టడీస్‌లో దిగువ సుదాహరించిన కనీసశాతం మార్కులు కలిగియుండవలెను.

(1) నిమ్నజాతులు, కొండతరగతులకు చెందిన అభ